Registered No. 1118] [విడిపత్రిక అణా.]

ఆంధ్రపత్రిక

Founder K. NAGESWARA RAO — ANDHRA PATRIKA — Editor S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 27-6-41 శుక్రవారము MADRAS, FRIDAY JUNE 27, 1941 ★ No. 87

సామర్లకోట
గంటమాడ్కు పప్పు నూనె
12, 6, 3, 1½ పౌలెలుగల డబ్బాలలో ప్రతిచోట దొరకును.
స్టాకిస్టులు కావలెను.
కె బసవరాజు బ్రదర్సు, సామర్లకోట.

CHEMICALS
MINERALS & FERTILISERS
R. S. KOTHARY & CO.
POST. BOX. 630. CALCUTTA. PHONE. B.B.562.



పరిశుభ్రమైన కొబ్బరినూనెను కొనుడు

'తాత' మార్కుగల కొబ్బరినూనెనే కొనుడు. ఈగ, దోమ, దుమ్ము మొదలగునవి చేరకుండ గాలియు జొరబడకుండ సీలుచేయబడిన డబ్బాలలో అమ్మబడునున్నది. అల్ప వ్యయముతో పెద్ద డబ్బానే కొనుడు.

తాతావారి
కొబ్బరినూనె
కేవలము పరిశుభ్రమైనది: చేతితో తాకబడనిది
తాతావారిచే చేయబడినది.
A TATA PRODUCT
సంపూర్ణముగా దేశీయము.
½ పౌ॥ 1½ పౌ॥ 8 పౌ॥ 36 పౌ॥ డబ్బాలలో అమ్మబడును.
టాంకో సేల్స్ డిపార్టుమెంటు., 19-A, వానియర్ వీధి, మదరాసు.

కేవలం ఒక్కనెలకు మాత్రమే ఈ ప్రత్యేక సౌకర్యం

రు. 10,000 బహుమతి

జలంధర్ సిటీలో బంగారంతులము 1-కి రు. 2/-

ఎవరైనా సరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు. 10,000 లు బహుమతి

ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. శ్రీయుతులైన 'హజారీలాల్ చావ్లాగారు పత్రాలకోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:-"మీరు పంపిన 'అమెరికన్ కొత్త బంగారం' పార్శిలు అందినది. ధన్యవాదాలు. అమెరికన్ కొత్త బంగారానికి అసలు బంగారానికి లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలు బంగారంలాగే గీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు. అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 8 తు॥ బంగారం రు 5/4/- 6 తు॥ రు 9/8/- 10 తు॥ రు 14 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకోండి.

ముఖ్యగమనింపు:—8 తులాలుంగాని 6 తులాలుంగాని కొన్నచో పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 8 తు॥ కొనువారికి ఒకజత క్రొత్తరకము అమెరికన్ బంగారము గాజులు, 6 తులాలు కొనువారికి ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారికి అందమైన క్రొత్తరకము పతకము ఉచితము. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండురూపాయల చొ॥ అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు అసలైన బంగారం కేవలము మా వద్దనే దొరుకుతుంది.

ఆభరణాలు:—మంచి డిజయిను గల గాజుల జత. రు 1-12-0; చెవులకు ఫేమనులిల్ తమ్మట్ల జత రు 2-12-0; మణి పొదిగిన వుంగరం రు 2-8-0; బొంబయి ఫేమను సాదావుంగరం రు. 1-12-0; జాలీదారు గాజుల జత రు 4-0-0; క్రొత్తడిజైను, కంఠహారం రు. 10-0-0; లాకెట్టు రు. 5-0-0; చేతులకు ఘడీ గాజుల జత రు. 8-0-0 లు. వీటి పార్శెలు పోస్టుఖర్చు కేవలం రు. 0-8-0 లు మాత్రమే. సోలు యేజంట్లు:—

AMERICAN TRADING CO., (A. P. D.) JULLUNDUR CITY.

దగ్గు
కోరింత దగ్గు
బ్రాంకైటిస్
ఉబ్బసము మరియు
సకలమైన శ్వాసకోశవ్యాధుల
మీదను

అమోఘముగా
పనిచేయును
ఎలెంబిక్
గ్లైకోడిన్
టెర్పి వసాకా
పేటెంటుగల దగ్గుకు కషాయము

EDUCATIONAL

HOMOEOPATHY
NEW SESSION STARTS
Excellent postal tuition leading to diploma and employment. For prospectus Indian Institute of Homoeopaths, Post Box 654, Royapettah, Madras.

జీవిత భీమాకొరకు ప్రూడెన్షియల్

ది ప్రూడెన్షియల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్. (ఇంగ్లాండులో స్థాపితము.)
ప్రిన్సిపల్ ఏజంట్లు: మెసర్సు గిల్లాన్ డర్సు, అరబత్ నాట్ అండ్ కంపెనీ, 17, నార్తుబీచ్ రోడ్డు, మద్రాసు.

స్టార్‌లో జూన్ 27-వ తేదీ శుక్రవారమునుండి 5-వ వారము
"బంధన్" కన్న గొప్పగా ప్రదర్శింపబడుచున్నది
బహు దినములు ప్రదర్శింపబడు చిత్రములో నొకటి యని ప్రేక్షకులచే నంగీకరింపబడిన చిత్రరాజము.
బొంబాయి టాకీస్ వారి
నర్తకి
అద్భుత నృత్యములతోను, శ్రావ్యమైన పాటలతోను అలంకరింపబడిన గొప్ప చిత్రము.
స్నేహప్రభ, కిశోర్ సాహు యిందు పాల్గొనిరి.
బొంబాయిలో ఒకే ప్రదర్శనశాలయందు 24 వారములు బ్రహ్మాండముగా ప్రదర్శింపబడినది.
ప్రతివారును మళ్లీ మళ్లీ చూడవలెను.

HEWLETT'S
అజీర్ణము
MIXTURE
హ్యులెట్స్ మిక్చర్ పేగులు, కడుపు జబ్బులకు 60 సం॥ వాడుకలోనున్న అమోఘునివారిది అన్ని మందుల షాపులలోను కెమిస్టులవద్దను 4 ఔ॥ 10 ఔన్సుల సీసాలుగా అమ్మబడును.

దాదా అండ్ కో, పి. టి. మద్రాసు.

MENSO
మెన్‌సో ఎంతకాలము నుంచి బహిష్టుకాకుండినను సరే, చక్కపరచును. రూ 2/- లు, లిబర్టీ—సుఖదాయకమైన పంతొన నిగ్రహము. రూ. 2/-
Dr. C. Bhattacharjee H. M. D.
40 యేండ్ల అనుభవము
122, Harish Mukherjee, Road, Calcutta. Phone—South—2467.

మాతృగుణితైలం
సవాంమేహము, మేహబొబిలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు, మొలవాటిని ఖండించును. 20 ఔం॥ డబ్బి 1/4 వి. పి. 0-7-0
పి. శి. ఎ. అండ్ కో, ఆయుర్వేదసమాజం, పెద్దేవి, నెల్లూరుజిల్లా. No. 5.

హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, మచిలీపట్టణము.

అయిదవ సాధారణ సభ్యుల సమావేశముయొక్క నోటీసు

1941 సంవత్సరము జూలై 20వ తేదీ ఆదివారము సాయంకాలము 3 గంటలకు కంపెనీ ఆవరణలో హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ సభ్యుల అయిదవ వార్షిక సమావేశము యీక్రింది కార్యక్రమము నిర్వర్తించుటకు జరుగునని తెలియజేయడమైనది.

1. 31-12-1940 వ తేదీతో అంత్యమయ్యే సంవత్సరపు ఆయవ్యయ పట్టిని (రెవిన్యూ అకౌంటు) ఆస్తి అప్పుల పట్టిని (బ్యాలెన్సుషీటు) ఆమోదించుట.
2. ఈ సంవత్సరమునకు సంబంధించిన డైరెక్టర్లనివేదికను ఆమోదించుట.
3. రిటైరయ్యే పట్టాదారు డైరెక్టర్ల స్థానములకు ఎన్నికలు జరుపుట. రిటైరు కాబోవు పట్టాదార్ల డైరెక్టర్లు:—
(1) మ॥ రా॥ రా॥ శ్రీ పొట్నూరి స్వామిదాసుగారు,
(2) మ॥ రా॥ రా॥ శ్రీ పిరపసేని గోపాలకృష్ణయ్య చౌదరిగారు
4. 31-12-1941 వ తేదీతో అంత్యమయ్యే సంవత్సరముకు ఆడిటర్లను యెన్నుకొని, వారికి చెల్లు ప్రతిఫలమును నిర్ణయించుట.
టి. వి. జాసు బి. ఏ., జి. డి. ఎ. ఆర్. ఏ. గారు రిటైరింపు ఆడిటరు. వారు తిరిగి యెన్నుకొనబడుటకు అర్హులు.
బోర్డువారి అనుమతిని,
తల్లాప్రగడ రామారావు, జనరల్ మేనేజరు.
మచిలీపట్టణము, 15—6—1941

చలనచిత్ర కళా ప్రాభవమంతయు పుట్టివడుచున్నది

"నీ పొరుగువానిని నీవలెనే ప్రేమించుము" అని యేసుక్రీస్తు చెప్పిన సూత్రము నుద్బోధించునది. అది మీ పుత్రేక్షములను ప్రకోపింప చేయును.

ప్రభాతవారి అద్భుత చిత్రము
వడోనీ
డైరెక్టరు:—వి. శాంతారాం.
1941 సం॥ జూలై 5-వ తేదీ శనివారం నుంచి ప్రారంభము
మద్రాసు ప్రభాత్‌నందు

కావలెను
అద్భుతమైన మా ఇమిటేషన్ బంగారమును, ఆభరణములను అమ్ముటకు ఏజంట్లు కావలెను. నెలకు రూ. 100, 200 లేక యింకా యెక్కువ సంపాదింపవచ్చును. కాంపిల్సుకు, వివరములకు ఇంగ్లీషులో వ్రాయుడు. Darby Gold Supply Co., (E) Post Box 41, Amritsar.

నోటీసు
మద్రాసు స్మాల్ కాజు కోర్టు
Suit No. 8812 of 1939
E. P. No. 8960 of 1940
వాది:—ది కమ్మర్షియల్ క్రెడిట్ కార్పొరేషన్ లిమిటెడ్.
ట్రాన్సుఫరీ డిక్రీహోల్డరు:—యస్. యం. అబ్దుల్ హక్ సాహెబ్.
ఎదిరి
ప్రతివాదులు:—వక్కా రాఘవయ్యవగైరా. పేరల సోమయ్యగార్కి, వర్తకులు, ఒంగోలు (గుంటూరుజిల్లా).
పైన తెలిపిన ట్రాన్సుఫరీ వాదియగు యస్. యం. అబ్దుల్ హక్ సాహెబ్ గారిని రికార్డులో చేర్చుటకును, డిక్రీ వసూలు కాలేదని ధృవపత్రముతో (నాన్ కాటిఫికేషన్ సర్టిఫికేటు) ఒంగోలుజిల్లా మున్సుబు కోర్టుకు డిక్రీ ట్రాన్సుఫర్ చేయుటకును దాఖలుచేసిన అప్లికేషను ది 1941 సం॥ జూలై 18-వ తేదీ మద్రాసు, స్మాల్ కాజ్ కోర్టు రిజిస్ట్రారుగారియెదుట విచారణకు వాయిదా వేయబడినదని యిందుమూలముగా తెలియపర్చడమైనది. ఆ తేదీన మీరు హాజరు కానిచో సదరు అప్లికేషను మీ పరోక్షమున పరిష్కరింపబడును.
ఈ 1941 సం॥ జూన్ 26-వ తేదీ.
పార్టు బీ వ్సు అండ్ కో,
ట్రాన్సుఫరీ వాదితరపు అడ్వకేట్లు.

సూర్యప్రభ
జూలై సంచిక సోమవారం (30-6-41) వెలువడుతుంది
వైద్యవిషయాలు, మాసఫలాలు, సినీమా సంగతులు, చక్కని కథలు, ఉత్తమ రచనలు, అందమైన బొమ్మలు చూడండి—చదవండి! విడి ప్రతి 2 అణాలు. సంవత్సర చందా రు. 1-8-0. ఏజంట్లు లేనిచోట్ల వెంటనే ఏజన్సీకి వ్రాయండి.
సూర్యప్రభ,
53, గోవిందప్ప నాయనివీధి, జి. టి. మద్రాసు.

కావలెను
సినిమాలో నటించుట కుత్సాహముగల తెలుగు యువకు లిద్దరు కావలెను. గుఱ్ఱపు స్వారీ, ఈత, ముష్టియుద్ధం, కుస్తీ మొదలగు పనులలో అనుభవంగలిగి ఎటువంటి కాయకష్టములకైనా, ఓర్వగలవారును, ఒడ్డుపొడుగు విశాలమైన ఛాతీగలిగి సుందరరూపులైనవారును అయివుండవలెను. సంగీతం తెలిసినవారైతే మరీమంచిది. అభ్యర్థులు తమ విషయం తెలియజేస్తూ తమ ఫోటోలతో వెంటనే భాస్కర్ పిక్చర్స్, 29 వైద్యరామయ్యర్ వీధి, త్యాగరాయనగర్, మద్రాసుకు దరఖాస్తులు పంపవలెను. ఫోటోలు తిరిగి పంపబడవు.

అఖండమైన 5-వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
27-6-41 శుక్రవారం
మొదలు
శ్రీ రాజరాజేశ్వరీ వారి
క్రొత్త మొదటి తెలుగు టాకీ
తల్లిప్రేమ
మిస్ పి. కన్నాంబ, సి. యస్. ఆర్. ఆంజనేయులు, ఎ. హేమలత, వగైరా.
బ్రిటిషు మూవీటోను వారి తెలుగు వార్తాఫిల్ము చూపబడును.

అమ్మకానికి పుస్తకములు
సప్తపురాణము పాలకుర్కికి సోమనాథ కవి రచించిన ద్విపదకావ్యము. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు రచించిన చక్కని, విపులమయిన పీఠికతో సహితము.
వెల 2-8-0.

జీవనప్రభాతము గ్రంథకర్త: కె. యస్. వెంకటరమణి వెల రూ 1-0-0 ఇది కూడ ఒక సాంఘిక నవల. సుప్రసిద్ధకథకులైన వెంకటరమణిగారు ఇంగ్లీషులో వ్రాసిన Murugan the Tiller అను ఉత్తమ నవలకు ఇది చక్కని ఆంధ్రీకరణము. కర్షక జీవితము, కర్షక ప్రబోధము ఇందులో అతి సుందరముగా చిత్రింపబడియున్నవి. రమణీయమైన రచన.

కాంగ్రెసుచరిత్ర గ్రంథకర్త: డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య వెల రూ 2-8-0 అఖిలభారత కాంగ్రెసు పుట్టినదాని నిన్న మొన్నటిదనుక ఏబదియేండ్లకాలము గావించిన సంరంభమంతయు విపులముగా ఈ గ్రంథమునందు విశదీకరింపబడియున్నది. కాంగ్రెసు నాయకుల ఉద్యోగులుకూడ సమకూడి తముగా ఇందు చేర్పబడియున్నవి. కాంగ్రెసు అధ్యక్షుల బొమ్మలుకూడ ఉన్నవి. కాంగ్రెసువాది యనుకొను ప్రతివ్యక్తియు చదివి తీరవలసిన గ్రంథము ఖద్దరు గుడ్డ లైండు వేయి పుటలు.

ఆంధ్రగ్రంథమాల
7, గండు శెట్టివీధి, మద్రాసు.



'పునర్మిలన్' లో కిశోర్ సాహు

నైతిక తారతమ్యాలు

దేశీయ చిత్రాలనూ విదేశీయ చిత్రాలనూ వేరువేరు దృష్టులతో సెన్సారుచెయ్యటం సక్రమమా?

ఈ విషయమై జూన్ 15 అమృతబజారు పత్రికలో ఎన్. కే. జి. అనే ఆయన చాలా తెలివైన వ్యాసంరాశారు. ఆయన వాదం ఏమంటే: మన చిత్రాలలో ఉద్రేకంతోకూడు న్న ప్రణయమూ, చుంబనాలూ, ఆలింగనాలూ, అవినీతిప్రచారం చేస్తాయనే నెపం మీద నిషేధించే మన సెన్సారు వారు మన దేశంలో చూపే అమెరికను చిత్రాలలో ఇటువంటి దృశ్యాలున్నప్పుడెందుకు నిషేధించరని దేశీయచిత్రాల ద్వారా ఉద్రేకపూరితమైన ప్రణయం దర్శించటానికి అవకాశం పొందలేకుండా ఉన్నవారు పాశ్చాత్యచిత్రాలు చూస్తే పని గడిచిపోవటంలేదా అని. ఒక సెన్సారుబోర్డువారికి రెండు విధాలైన నైతికదృష్టి ఎట్లా ఉండని.

ఈ వ్యాసకర్త వాదనలో లోపం ఏమీ లేదు. కాని యీవాదం వెనక కొంత అనాలోచన ఉన్నట్టు స్పష్టమవుతూ ఉంది.

మొదటిసంగతి ఈవ్యాసకర్తకునూనవలవ్వం లోఉన్న విమర్శనాశక్తిలో ఈయనకు విశ్వాసంలేదు. ఒక పాశ్చాత్యచిత్రమే అయినప్పటికీ దాన్ని మొదటి నుంచి చివరవరకూ ప్రేమ దృశ్యాలలో నింపితే చూసేవారుండరనీ, ఆ సూత్రం మీద నాలుగు చిత్రాలు వరసగా తీసిన కంపెనీ దివాలా ఎత్తుతుందనీ ఈయనకు అనుమానం తగలలేదు.

రెండో సంగతి: దేశీయ చిత్రాలను సెన్సారు చేసేవారు కలకత్తా, బొంబాయి, మద్రాసు ప్రేక్షకుల అభిరుచులనూ, సంస్కారాన్నీ మనస్సులో ఉంచుకుని సెన్సారు చెయ్యటంలేదనీ, దేశీయ చిత్రాలు చూసే ప్రజలు ఎక్కువభాగం పాశ్చాత్య చిత్రాలు వెళ్లివినోటి, పట్టణవాసానికి భిన్నమైన వాతావరణంలో ఉన్నారనీ గమనించలేదు.

మూడో సంగతి: చిత్రాలు తీసేపెట్టుబడి విధానం మీదనే ఈ వ్యాసకర్తకు బలమైన అనుమానం ఉంది. చిత్రాలు తీసేవారికి కావలసిందేమిటి? లాభాలు, అవి ఎట్లా వస్తాయి? ప్రణయదృశ్యాలు పెడితే! ఈ లెక్కప్రకారం ప్రతి ప్రాముఖ్యతగల ప్రణయదృశ్యాలు సాధ్యమైనంతగా చిత్రంలో ఇరికించటానికి చూస్తూ ఉంటాడనీ, కనక వాళ్లనితనవంటి లోకోద్ధారకులెవరో వారిస్తూ ఉండాలనీ ఈ వ్యాసకర్త ఉద్దేశం.

ఒకప్పుడు హాలీవుడ్ లో ఇటువంటి మహనీయుడే విల్ హేస్ అనే ఆయన బయలుదేరి చిత్రాలమీద విరుచుకుపడ్డాడు. ఆయన నీయుక్తి ఈ వ్యాసకర్త కొప్పగా మెచ్చుకుంటున్నాడు కూడాను! విల్ హేస్‌ని పట్టి పిచ్చియుండాకొడుకుకంటే కట్టారని ఈవ్యాసకర్తకు తెలియదు.

విల్ హేసు వంటి వాణ్ణి పిచ్చివాడి కింద కట్టటానికి కారణం లేకపోలేదు.

మాటవరసకు ఏ నిర్బంధమూ లేకపోతే ఉన్న ప్రాముఖ్యతగలంతా తమ చిత్రాలు వట్టి బూతు పురాణాలు చేస్తూ రసుకుందాం. కొంతకాలంవారు డబ్బు సంపాదిస్తూ గనే ది నిర్వివాదాంశం. కాని ఇట్లా ఎంతో కాలం జరగదు. ఎందుచేత నంటే మనుష్యులలో వ్యక్తిభావాలే కాక ఉమ్మడిభావాలుంటాయి. వ్యక్తిభావాలు ఒక వంకనుంచి ఉద్రేకముస్తుంటే, ఉమ్మడిభావాలు ప్రజ్వలించకతప్పదు. అటువంటి చిత్రాలను నిషేధించాలనే ఆలోచన దానంతటదే అడుగులుకుంటుంది. హాలీవుడ్ లో అటువంటి భావం వచ్చింది కనక విల్ హేస్ ముందు కొచ్చాడు. విల్ హేస్ అటువంటి చిత్రాలమీద తిరగబడటంపాశ్చాత్యదంకాదు. అది చాలా సహజమైనదే. అది మన అమెరికా నీతికి అంగరక్షకుడుగా తన్న బాధ్యతని అనుసరించుకోవటం పాశ్చాత్యదైనది. ఇదంతా విల్ హేస్‌కు కలిగిన భావం. ఇప్పటికి అమెరికాలో అందరికీ కలిగేదే, కాని ఇప్పటిలోపల కొంత ఏమయిపోతుందో అని విల్ హేస్ భయపడ్డాడు.

ఒకవ్యక్తి కోరుకోవటమన్నట్టు దేశంలో పోరుచేసుకుంటుంటే, అది ఉద్రేకమూ అని కలిగేలోపల చిత్రాలంతా విజయం సంపాదిస్తా అడగవచ్చును. విల్ హేస్ అడ్డుపడకపోతే మిగిలినవాళ్లు అడ్డుపడేవాళ్లుకారేమో. కాని ఆసమయంలో నీతిగల చిత్రం ఏదైనా వస్తే దానిమీద ప్రజలు తమఅభిమానం విరివిగా ప్రకటించిఉండేవారు. నిజానికి విల్ హేస్ వచ్చి అమెరికా చిత్రాలను రక్షించాడని అప్పుడే అనేకమంది ప్రశంసించారు.

ఇక ఆఖరు విషయం ఏమిటంటే ఇటువంటి సమస్యను ఇట్లా ఎదుర్కోవటమే తప్పు. నీతిఅయేది, బూతయేది, అధికసంఖ్యాకులు చూడగోరినట్టుగా చిత్రాలు తియ్యటంలో నమ్మకమైన కళాసూత్రం ఉంది విమర్శజ్ఞానం కలవాడు కళలను ఆనందించటంలోనూ అది లేనివాడు ఆనందించటంలోనూ తేడా ఏమంటే, విమర్శకుడు కళలేనిది ఆనందించలేడు-తన ఆత్మోద్రేకాన్ని (subjective feeling ను) అంతవరకు నిగ్రహించగలడు; సామాన్య ప్రేక్షకుడంత పని చెయ్యలేడుగాని తనకు ఆనందం కలిగినందుకు ఆనందించాలో అక్కర్లేదో కాలక్రమాన తెలుసుకోగలడు. తనకునచ్చని ఆనందం పడేపని పొందటంవల్ల జుగుప్సపొందగలడు.

ఈజుగుప్స కలిగించే అవినీతికాదు. కళాసాహిత్యం. ఎన్. కే. జి. వంటి నైతికవాదులు అవినీతిగా భావించేది సినిమా ప్రాముఖ్యతల్లో కొన్ని ఏళ్లకరబడి చిత్రాలలో ప్రదర్శించగలిగితే, తమ చిత్రాలు ప్రేక్షకులు చూసేటట్టు చెయ్యగలిగితే, ఆప్రాముఖ్యతలకు సినిమాకళ ఏమిటో తెలిసిందనటానికి సందేహంలేదు. ఏదేశపు ప్రాముఖ్యతలైనా ఇంతకంటే మంచి ఆదర్శంలేదు.

ఈ రహస్యంకూడా ఎన్. కే. జి. గారి వ్యాసమే బయటపెడుతూంది. విల్ హేస్ ఇంత ఆందోళనచేసిన్నీ ప్రణయ దృశ్యాలు చిత్రాల్లోంచి తీసివెయ్యలేక పోయినాడు. కాకపోతే జరిగిందేమంటే విల్ హేస్ నాటికి ప్రణయం కళారహితంగా చూపబడుతూ ఉండేది. ఈచుంబనాలే, ఈ ఆలింగనాలే అప్పుడు ఏవంటు కలిగించేవి, ఇప్పటి అమెరికా చిత్రాలలో ఇవి కళాదృష్టిలో యింత ఉచితంగా ఉంటున్నవంటే, తరుచు ఇటువంటి చిత్రాలు చూసే వారికి, ఒక ముద్దు ఒక క్షణం అతిదీర్ఘమైనా, ఒక ఆలింగనం అనవసరంగా ప్రదర్శించినా వెంటనే తెలిసిపోతుంది. ఎన్. కే. జి. గారు తరుచు పాశ్చాత్యచిత్రాలు చూడరుకాబోలు వారికీసంగతి అసగాహన కాలేదు.

ఆకారణంచేత సేనేమో పాశ్చాత్య చిత్రాలు చూసేవారంతా ప్రణయదృశ్యాలు చూడబోతున్నట్టు అభిప్రాయం ప్రకటించారు. ఇది నిజమైతే ప్రణయదృశ్యాలు అసలే లేని పాశ్చాత్యచిత్రాలకు డబ్బు రాగూడదు. ఒకప్పుడు మర్లీ టెంపుల్ చిత్రాలకు, ఈనాడు మిక్కీరూనీచిత్రాలకూ, చార్లీ చాప్లిన్, లారల్ హార్డీ పగైరాలచిత్రాలకూ డబ్బే రాగూడదు. ఆవిధంగానే ముద్దులూ, కౌగిలింతలూగల అమెరికను చిత్రాలు ఏ పల్లెటూరు తిప్పినా దోచుకోవాలి! ఎన్. కే. జి. గారు డబ్బు పెట్టుబడిపెట్టి ఆ పని చేసిచూస్తే అదేమిటో తెలుస్తుంది.

పాశ్చాత్యచిత్రాలలో కళ ఎక్కువగా ఉన్నదనేభావం ప్రకటించేవారిని పరిహసించేవారున్నారని నే నెరుగుదును. ఆ చిత్రాలలో కళలేదనటానికి అర్హత ఉండేవారు దేశ ఎక్కడైనా ఉన్నారేమో తెలియదు. మనచిత్రాలు తీసేవారూ, వాటిని చూసి ఆనందించేవారూ అమెరికాచిత్రాలను తప్పపట్టే అర్హత ఇంకా పొందలేదనుకోవటంలోమాత్రం పొరపాటు ఏమాత్రమూ లేదు.

ఇంకోసంగతికూడా సేను ఘంటాపథంగా చెప్పగలను. మనవాళ్లు మనచిత్రాల్లో ప్రణయాన్ని ఉద్రేకంతో కూడిన దృశ్యాలు పెట్టకపోతుంటే సెన్సారువారి భయంవల్లనైతే కావచ్చును. కాని మాటవరసకు ఈ సెన్సారు లేదనుకున్నప్పటికీ మనప్రాముఖ్యతల్లు ఆలింగనాలూ, చుంబనాలూ పెట్టి ఒక్కసారిగా హాలీవుడ్ చిత్రాలంత విజయం సంపాదిస్తా



రెండుసంస్థలు అవసరమా?

ఆంధ్ర నాటకకళను, ఆ కళకు సంబంధించిన యితర లలితకళలను అభివృద్ధిలోకి తేవడం, నాటకకళకు సంబంధించిన పత్రికను ప్రచురించడం అనే ప్రధానోద్దేశాలతో కాకినాడలో పెద్దలు కొందరు చేరి త్రిలింగ నాటకకళా పీఠం అనే పేరుతో కొత్తగా ఒక సంస్థను స్థాపించారు. వై ఆశయాలు నెరవేరటానికిగాను నాటక ప్రదర్శనపోటీలను జరపటం, ఆదర్శ నాటకాలను ప్రదర్శించటం, నాటకకళనుగూర్చి చర్చలు, విమర్శలు చేయడం, నాటక గ్రంథాలయాన్ని స్థాపించడం ఈ మొదలైనవి సాధనాలుగా ప్రకటించారు.

పైనవివరించినఆశయాలు గాని, అవి నెరవేరటానికి సూచింపబడిన సాధనాలు గాని ఎవ్వరూ ఆక్షేపించటానికి వీలులేనివి. ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగసాగిందంటే ఆంధ్రదేశంలో నాటకకళకు పునరుజ్జీవనం కలుగుతుందనటానికి కూడా సందేహంలేదు.

ఆంధ్రనాటకకళాభ్యుదయం కోసం దాదాపు పదిసంవత్సరాలుగ పాటుబడుతున్న సంస్థ ఒకటి ఈవరకు వుండనేవున్నది ఆంధ్రనాటకకళాపరిషత్తు అను పేరుతో ఆశయాల్లోగాని, విధానాల్లోగాని కొత్తగా నెలకొల్పబడిన త్రిలింగ నాటకకళాపీఠానికి పదేండ్లక్రిందటి పనిచేస్తున్న కళాపరిషత్తుకు చెప్పదగిన భేదమేమీ కన్పించడంలేదు. అలాంటప్పుడు కొత్తగా ఈ కళాపీఠాన్ని స్థాపించవలసిన అవసరం ఎందుచేత కలిగిందో నిర్వాహకులు తమ విజ్ఞప్తిలో విశదంచేయలేదు.

పైగా, పేరునుబట్టిగాని, విజ్ఞప్తిలో వివరించిన విధానాన్నిబట్టిగాని ఈ కళాపీఠం అఖిలాంధ్రదేశానికి సంబంధించిన సంస్థగా తెలుసుకోవలసివుంది. కాని, కార్యనిర్వాహకులందరూ దాదాపు ఒకేపట్టణానికి చెందినవారుగ కన్పిస్తున్నారు.

నాటకకళాపరిషత్తు జరిగిన కాకినాడలోనే, పరిషత్తు జరిగిన కొలదిమాసాల్లోనే ఈ కళాపీఠం ఏర్పడటంకూడా అనేకమైన ఆలోచనలకూ, అనుమానాలకు తావిస్తున్నది.

కాకినాడ పరిషత్సభానిర్వహణంలో లోపాలుకొన్ని జరిగి యుండవొచ్చు. అంతమాత్రంచాత పరిషత్తు ఒకటివుంటూవుండగా మరొకసంస్థను స్థాపించవలసిన అవసరం ఎట్లా కలిగిందో బోధపడటంలేదు. పరిషత్తులో లోపాలులేవని మేమనటంలేదు. కాని ప్రస్తుతం కళాపీఠాన్ని నెలకొల్పిన పెద్దలు పరిషత్తులోనే చేరి దానిని సంస్కరించటానికి ఎంతవరకు ప్రయత్నించేశారో తెలుసుకోవాలని ఉత్సహిస్తున్నాం: కాకినాడకళల అవతరం కూడా పరిషత్తు వ్యవహారాలేమాత్రం సంతృప్తికరంగా లేకపోవటం, నిర్వాహకులలో అభిప్రాయభేదా లేర్పడి,

మనుకోవటం చాలా పొరపాటు. అసలు కటించటమే కష్టం. ప్రణయం నటించటం మరీ కష్టం. ఇక ఆలింగనాలూ చుంబనాలు ప్రస్తుతం స్మరించటానికే వీలులేదు. అని చెయ్యగల నటులులేరు, డైరక్టు చేసేవారు లేరు, ఫోటోగ్రాఫు చేసేవారూ లేరు. పైగలూ కానన్ బాలా ఆలింగనంచేసుకుని ముద్దుపెట్టుకోవటం ఊహించుకోవటానికి ప్రయత్నిస్తే తెలిసిపోతుంది. ముద్దుపెట్టుకోవటంలో తిరుగు దేమిటో?

ముద్దులు లేనంతమాత్రంచేత మనచిత్రాలు నడవకనూ పోవటంలేదు. మనచిత్రాల నడకకు పాశ్చాత్యచిత్రాల నడక అడ్డనూ రావటంలేదు. పాశ్చాత్య చిత్రాలుచూసి దేశీయ చిత్రాలనుచూడని వారెవరన్నా ఉంటే వారు ప్రణయదృశ్యాల వ్యామోహంలో పడినవారే అనటం కేవలమూ సాహసం.

ఎన్. కే. జి. వంటివారు వందమంది ఒక్కసారి బయలుదేరి అల్లరిచేసినా మన చిత్రాల్లో కళ అభివృద్ధి పొందకపోదు, ప్రణయదృశ్యాలు లేకవిగా నటించేవారూ, చిత్రాలలో చిత్రించేవారూ రాకపోరు, వాటిని మన ప్రేక్షకులూ మన సెన్సారు వారూ ఆమోదించకనూ పోరు. ఈలోపల ఈ ఎన్. కే. జి. గారి వంటివారు వల్లించే నీతిపన్నాలన్నీ వృథా. వీటివల్ల సినిమా కళ వీసమంతా ముందుకుగాని వెనక్కుగాని పోదు. ఈనాటివరకూ మన చిత్రాలు పాశ్చాత్య చిత్రాలిస్తున్న Inspiration మీదనే అభివృద్ధి అవుతున్నవి. (కాదని ఏ నితిన్ బోసయినాఅంటే నమ్ముతాం!) ఎన్. కే. జి. గారు దేశంలోకివచ్చిన ప్రతి పాశ్చాత్య చిత్రాన్నీ నైతికంగా ఉండేటట్టు శస్త్రచికిత్సచేసి ఆచిత్రాలను కూడా పోగొట్టుకుంటే ఇక మన చిత్రాలు బాగుపడినట్టే.

(రావు)

ఈ వారపు టాకీలు

స్టార్:—

బాంబేటాకీసువారి "పునర్ మిలన్" అను హిందీటాకీ నేటినుండి 5-వ వారం ప్రదర్శింపబడుచున్నది.

* * *

సెలెక్టు:—

"నేటి యిండియా" అను హిందీటాకీ నేటినుండి ప్రదర్శింపబడుచున్నది.

* * *

సాగర్:—

"శాంత తులసీదాస్" అను హిందీటాకీ నేటినుండి ప్రదర్శింపబడుచున్నది.

* * *

క్రౌన్:—

ఎం. వి. రాజమ్మ, టి. కె. మణ్యుగం, టి. ఎస్. రాజలక్ష్మి నటించిన "సుమాస్తా కూతురు" అను తమిళటాకీ రేపటినుండి 8-వ వారం ప్రదర్శింపబడుచున్నది.

నేషనల్ స్టూడియోస్

కొంతకాలం నుంచీ చిత్రాలలో నటించటం మానివేసిన సురేంద్ర తిరిగి త్వరలో నేషనల్ స్టూడియోస్ వారి "కరీబ్"లో రోజ్‌తోసహా మనకు దర్శనంఇస్తాడు. సురేంద్ర ముఖ్యంగా తన మెత్తని పాటతో దేశాన్ని ఆకర్షించాడు. సవారీ చేస్తూండగా ప్రమాదం జరిగి సురేంద్రకు తొడవిరిగి పోవటంవల్ల ఇంతకాలమూ అతను చిత్రాలలో కనిపించ ఉండలేదు.

ఈ సంవత్సరకాలంలోనూ సురేంద్రలో ఎటువంటి మార్పూ జరగలేదు. అతను "బారత్" చిత్రంలో ఎట్లా కనిపించాడో ఇప్పుడు కూడా అట్లాగే కనిపిస్తాడు.

బొంబాయిలో కొట్లాటలు ఆగగానే కొత్త చిత్రాలు విడుదల చేస్తామని కాచుకొని ఉండిన ప్రొడ్యూసర్లు చిట్టచివరకు విసిగి తమ చిత్రాలను విడుదలచేశారు. నేషనల్ స్టూడియోసు వారి "ఆస్రా," వాడియా వారి "మంతార్" నవయుగవారి "అమృత్" అల్లేగారి "చరణోకిదాసీ" హరిశ్చంద్రా వారి "లాహౌరీ జీవన్" చిత్రాలు విడుదల చేయబడినై.

ఈ ప్రొడ్యూసర్లు చూపిన సాహసానికి అన్ని బొంబాయి పత్రికలూ ప్రశంసించినై. మరొక విశేషం ఏమిటంటే ఈ చిత్రాలకు జనం వస్తున్నారు. కొత్త చిత్రాలు చూడాలనే మోజులో ప్రజలకు కొట్లాటల భయంకూడా పోయింది. చిత్రాలు విడుదల చెయ్యటంలో ఏ సాహసం చూపారో ప్రేక్షకులు అటువంటి సాహసమే చూపుచున్నారు.

నేషనల్ వారి ఆస్రాపాథేధియేటర్లో విడుదల అయింది. చిత్రం చాలా విజయవంతంగాఉంది. ప్రేక్షకులు అందులోఉన్న ప్రహసనానికి పరవశులై పోతున్నారు. గంభీరమయిన పాత్రలు నిర్వహించటంలో సర్దార్ అక్తార్ ఎంతప్రఖ్యాతి గడించిందో హాస్యపాత్రలు ధరించటానికి కూడా అంతప్రఖ్యాతి గడించబోతుంది ఈ చిత్రంలో. కొత్తగా తెరమీదికి వచ్చిన అమర్ కూడా బాగా నటించాడు, హాసన్ బానో వాస్కర్ గార్ల పేర్ల హాస్యానికి ప్రఖ్యాతంకాబోతున్నయి ఈచిత్రంతో.

వివరములకు:
భాస్కర్ పిక్చర్స్,
గాంధీనగర్, : : బెంగుళూరు సిటీ.
భాస్కర్ పిక్చర్సువారి 1941 సం॥ రత్నత్రయమునకు వేచియుండుడు.
(తెలుగు)
1. పోతన 2. ఆకాశ్ విజేత్ 3. అనాదిప్రశ్న

బుకింగు వివరాలకు:—వాణీ పిక్చర్స్, మైలాపూరు, మద్రాసు.
దత్తమండలాలకు డిస్ట్రిబ్యూటర్లు: అనంతా పిక్చర్సు సర్క్యూట్, కర్నూలు.

భారతీయుల కీర్తిని చాటు రంజిత్ వారి భక్తిరస పూరితమగు చిత్రము!
సాగర్ లో ది 27—6—41 వ తేదీ శుక్రవారం నుండి మొదలు
"సంత్ తులసీదాస్"
భగవంతుడగు శ్రీరాముని సంస్కృత బంధములనుండి విముక్తునిచేసి ప్రజానీకమునకు తమ మాతృభాష యగు హిందీలోనే ఆతని సర్వించిన భారతదేశ ప్రథమజాతీయ కవి యోగియొక్క జీవితమును ప్రదర్శించు బ్రహ్మాండమగు గానమయ చిత్రము
అసమాన నటీనటులు:—వి. పగ్నీస్, లీలాచిట్నీస్ (బి. ఎ.) కే. డేట్, వానంతి, రాం మరాతే.
త్వరలో వస్తున్నది — — — లేదీకై చూడుడు!
1941 సం॥రపు రంజిత్ వారి గొప్ప చిత్రము.
ఇప్పుడు హైదరాబాదు (డెక్కన్) యందు 18-వ వారం ప్రదర్శింపబడుచున్నది.
"పరదేశి"
తారాగణం:—మోతీలాల్, కుర్షీడ్, స్నేహప్రభ, ఇ. బిల్లిమోరియా.

ఆంధ్ర దినపత్రిక చందా
6 నెలలకు ... రు. 12-0-0
12 నెలలకు ... రు. 24-0-0
ఆంధ్ర వారపత్రిక
సం॥ చందా రూ. 4-0-0
సంవత్సరమునకు తక్కువచందాకు పంపబడదు.
ఆంధ్రపత్రికా కార్యాలయము, నెం. 7, తంబుశెట్టివీధి, మద్రాసు.

భక్తిమాలలోని భానుమతి

పోతుకూరులో సత్యాగ్రహము

—(13)—

ఒకరివెంబడి ఒకరుగ 7 మంది అరెస్టు అగుట

ఆంధ్ర జిల్లాలలో సత్యాగ్రహము

[మావిలేఖరులద్దనుండి]

ఏలూరు, జూలై 25:—

మా రొకమాసముక్రిందనే బళ్లారి జైలు నుండి విడుదలయైన శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావుగారు మరల నేటి ఉదయం పోతుకూరు గ్రామంలో సత్యాగ్రహం చేశారు. ఈసత్యాగ్రహం పీఠించడానికి ఏలూరు నుండి ఇతర అరెస్టుకాని సత్యాగ్రహులు కొంతమంది, కాంగ్రెసువారులు పలువురు జెల్లారు.

శ్రీ సత్యనారాయణ వరప్రసాదరావుగారు యుద్ధప్రతికూల వాక్యాలు చ్చరించగానే భీమడోలు పోలీసు సబ్‌ఇన్స్పెక్టరుగారు వారి నరెస్టుచేశారు.

తరువాత పాలకొల్లువాస్తవ్యులైన శ్రీ భాస్కర్ల ఈశ్వరుడుగారు యుద్ధ ప్రతికూలవాక్యాలన్నారు గాని వీ రిదివరలో ఏలూరులో గతవారం రోజులనుండీ సత్యాగ్రహప్రచారం చేస్తున్నందున, ఆసందర్భంలో యిచ్చిన ఉపన్యాసాలపైని ఏలూరు పోలీసువారు వారంటుతీసికొనివచ్చి వారి నక్కడే అరెస్టుచేశారు.

తరువాత ఒకరి తరువాత ఒకరు శ్రీయుతులు కొత్తపల్లి విశ్వనారరాజు, కొప్పుల సత్యనారాయణ, బొమ్మగంటి సుబ్రహ్మణ్యం, నక్కా వెదపెంకయ్య, కొడాలి సుబ్బారావు గార్లుయుద్ధ ప్రతికూల వాక్యాలుచ్చరించగా వారి నందరిని, భీమడోలు సబిన్‌స్పెక్టరుగారే అరెస్టు చేసి భీమడోలు తీసికొని పోయిరి.

శ్రీ ఈశ్వరుడుగారిని మాత్రము ఏలూరు తీసికొని వచ్చిరి. రేపే వారి విచారణ జరుగనని తెలియుచున్నది.

ద్వారకాతిరుమల, జూలై 26:—

ఈ పురమున నిన్నటి సాయంకాలము యుద్ధ వ్యతిరేక నినాదములు గావించిన సత్యాగ్రహి యగు శ్రీహన్ కొంపల్లి చక్రవర్తుల శేషాచార్యులుగారు అరెస్టు చేయబడనందున గ్రామ మంతయు తిరిగి సత్యాగ్రహమొనర్చిరి.

శ్రీ రాజంరెడ్డి రామిరెడ్డిగారి విడుదల.

నంద్యాల, జూలై 25:—

మాయబజారు, మైరావణ మున్నగు తెలుగు ఫిల్ములందు నటించిన ప్రఖ్యాతి గాంచినట్టియు, కర్నూలు జిల్లాబోర్డు సభ్యులును గల శ్రీయుత రాజంరెడ్డి రామిరెడ్డిగారు (బండి ఆత్మకూరు) సత్యాగ్రహమొనర్చి శిక్షను బళ్లారి జైలునందు అనుభవించి శనివారం రాత్రి విడుదలై నాటి రాత్రికే యీ పురమునకు వచ్చిరి. జైలునుండి విడుదలయినప్పటికే శ్రీ రెడ్డిగారు తీవ్రజ్వరముచే బాధపడుచుండిరి. బండి ఆత్మకూరు గ్రామమున ప్రస్తుతము చికిత్స బడయుచున్నారు.

శ్రీ పోడూరి పేర్రాజుగారి విడుదల

పాలకొల్లు, జూలై 25:—

6 మాసములక్రితం సత్యాగ్రహం చేసి అలిపురం జైలులో శిక్షాకాలము పూర్తిచేసిన శ్రీ పోడూరి పేర్రాజుగారు విడుదల అయి నిన్నటిరోజున యిక్కడకు వచ్చిరి. వారు కులాసాగాను ఆరోగ్యంగాను వున్నారు.

అమ్మలమడుగు, జూలై 25:—

జనవరి 15 వ తేదిన సత్యాగ్రహ మొనర్చిన 6 నెలల శిక్షను అనుభవించిన శ్రీ భూ॥ సుబ్బరాయశెట్టిగారు (తా॥ కాం॥ అధ్యక్షులు) మొన్నటిదినము అలిపూరు జైలునుండి విడుదలయై నిన్నరాత్రి యిచ్చట చేరినారు.

బళ్లారి, జూలై 25:—

సత్యాగ్రహి శ్రీ ఆకెళ్ల వెంకటసుబ్బారావుగారు 24 వ తేదిన బళ్లారి జెయిలునుండి విడుదలయై ఆనాడే కాకినాడకు వెళ్లిరి.

పోలీసు రైటరైన ఛార్జి

లైసెన్సు లేకుండా బస్సుతోలిరను ఆరోపణ

మదనపల్లి, జూలై 25:—

పలేరు రిక్షాలకు చేరిన బాకరాపేట స్టేషనులో రైటరుగ ఉండే చంగలరాయ అను నతడు లైసెన్సు లేకుండా, మదనపల్లి నుండి బాకరాపేటకు పోవు బస్సును నడిపి, ఆపాయము కలిగించినాడనియు, అందుచే యిద్దరు గాయపడినారనియు, పలేరు పోలీసులు మద్రాసు బస్సు కంపెనీవారు నమోదరించిన వివిధ నేరముల క్రింద ఛార్జిషీటు యున్నారు. ప్రకృతము పైటరును సస్పెండు చేయుచున్నారు. బస్సు డ్రైవరుపైన కూడా కేసుపెట్టియున్నారు. (స్వ. వి.)

ఆంధ్రదేశంలో విపరీతమైనవర్షాలు

గుంటూరులో గొప్పవర్షం

(మా విలేఖరులద్దనుండి)

గుంటూరు, జూలై 26:—

రెండురోజులనుండి గుంటూరులో విశేషమైన వానకురియుచున్నది. ఈ దినముకూడ వాన వచ్చుచునేవున్నది. ఈ పట్టణములో నున్న బావులకు, చెఱువులకు సమృద్ధిగా నీళ్లు వచ్చుచున్నవి.

భీమవరం

భీమవరం, జూలై 26:— నిన్న ఉదయం మొదలు ఆకాశం కారుమేఘములచే మూతబడిపోయెను. ఆకాశం నుండి అంతోయింతో వర్షము విడువకుండా పడుచునేయుండెను. ఈ కురియుచున్నవర్షము కొలదికొలదిగానే అయినను లెక్కకు మిక్కుటమైనదే అని వ్యవసాయక అనుభవజ్ఞుల అంచనా అయియున్నది ఈమధ్యనుగూలంగా పూడ్పులు మాత్రం వడివడిగా సాగుచున్నవి.

నరసాపురం

జూలై 26:— నిన్నను యీరోజున కూడా రాత్రింబవళ్లు ఆకాశము మబ్బుక్రమ్మి ఒక్కటేరీతిని జల్లువాన కురియుచున్నది. తెరపి అన్నమాట కనబడనేలేదు.

తాడేపల్లిగూడెం

జూలై 26:— గత మూడుదినాల నుండి ఆకాశం మబ్బులతో నిండి ముసురు పట్టినట్లుంది. నేడు ముసురు హెచ్చినది.

చింతకాయలు దొంగిలించినందులకు హత్య

కాకినాడ కేసులో తీర్పు

కాకినాడ, జూలై 24:—

యల్లవరం ఏజన్సీ ఉప్పలపాడుగ్రామవాస్తవ్యుడు రావులకొండ రామిరెడ్డి అను నతడు తన చింతచెట్లపండును కాయలను తీసికొనిపోయి అమ్ముకొనుచున్నారనే కారణమున మరిపీడుగ్రామకాపురస్థుడైన కోట నాయుడు అనునతనిని మెడపై కత్తివేటువేసి చంపినట్లును ప్రత్తిపాడుగ్రామస్థుడైన ఇరిగెల కొండాజు అనునత్రినిని చంపడానికి యత్నించినట్లును బొటనవ్రేలును నరకినట్లును చార్జిచేయబడెను. ఇం. పీ. కోడ్డు 320 సెక్షనుక్రింద ద్వీపాంతరవాసశిక్షను (ట్రాన్స్‌పోర్టేషన్ ఫర్ లైఫ్) ఇం పీ కో. 307 సెక్షనుక్రింద 5 సం॥ కఠినశిక్షయు తూర్పుగోదావరి జిల్లా ఏజన్సీ సెషన్సుజడ్జి వల్లియు. ఆర్. ఎస్. సత్యనాథన్ ఐ. సీ. ఎస్. గారు విధించెను. శిక్షలు రెండును ఏకకాలమందే జరుగును. ఈకేసులో 19 గురు సాక్షులు విచారింపబడిరి.

ప్రాసిక్యూషనుతరపున రావుసాహెబు కావలి సీతారామయ్యగారు ముద్దాయితరపున గవర్నమెంటుచే నియమితులైన రావుబహద్దరు దామోదర కృష్ణమూర్తిగారు పని చేసిరి. (స్వ. వి.)

తూర్పుగోదావరిజిల్లా వైద్య సంఘం

సామర్లకోట, జూలై 22:—

తూర్పుగోదావరి జిల్లా వైద్యమహాసభ సామర్లకోట సి. బి. ఎం. హయ్యరు ఎలిమెంటరీస్కూలు భవనమందు ది 21-6-41 తేదీన అతివైభవముగా జరిగినది. జిల్లాలోని వివిధ ప్రాంతములనుండి సుమారు 50 మంది వైద్యులు సభకు విచ్చేసిరి. రావుబహద్దరు కెప్టెన్ ఎం అనకితను ఎం. బి. బి. ఎస్. కాకినాడ జిల్లామెడికలు ఆఫీసరుగారు సభకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. కాకినాడ రెసిడెంటు మెడికలు ఆఫీసరు శ్రీ బి. శంకరరావుగారు, శ్రీయుత డా॥ ఏ. శేషగిరిరావు ఎం. బి. బి ఎస్. గారు మాటలాడిరి. సాయంకాలము అల్పాహారవిందు జరిగెను (స్వ. వి.)

ఆంధ్రభాషాభివర్ధనీ సమాజం—అంబత్తూరు

ఈ 22 తేదీ ఆదివారంనాడు సమాజమునందు ఒకసభ జరిపి గ్రామపంత్రి ప్రవీణ వ్యాపతి మాధవరావుగారు మైసూరువారివలె నిలుపింప బడినందుల కభినందించుచు నీక్రింది తీర్మానము ఆమోదించిరి.

"రాజమంత్రప్రవీణ శ్రీ వ్యాపతి మాధవరావుగారు మైసూరు దివానుగా నియమింపబడిన వార్తనిని మనము అసమితానందగుదరితులు మైతిమి. వారికి ఆయురారోగ్యైశ్వర్యములను యీపదవియొక్క కార్యభారనిర్వహణమునకు బలయు సమర్థతను ఒసంగగామని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము." (బ. వి.)

మంగళగిరి పంచాయితీబోర్డు

—(*)—

మినిట్సు పుస్తకము పోలీసువారు స్వాధీనమొనర్చుకొనుట

లోకలుబోర్డుల ఇన్సుపెక్టరుకు బోర్డుసభ్యుల రిపోర్టు

(స్వకీయ విలేఖరి)

మంగళగిరి, జూలై 26:—

ఈ రోజుఉదయం 8.30 గంటలకు మంగళగిరి పంచాయితీబోర్డు సమావేశము అధ్యక్షులగు శ్రీ కోనూరు కోటయ్యగారి అధ్యక్షతను యిండ్ల పన్నులు, వృత్తిపన్నుల అపీళ్లు విచారించుటకు జరిగెను, బోర్డుసభ్యులు అధ్యక్షులతో సహా పదునాలుగుమంది సభకు వచ్చిరి.

ప్రథమమున యిండ్లపన్నులు, వృత్తిపన్నులు, అప్పీళ్లు తీసుకొనుటకు నియమింపబడ్డ సబ్‌కమిటీ సభ్యులగు శ్రీ తొండెపు సుబ్బారావు వగైరాలనుండి అపీళ్లు ఆఫీసుకు చేరలేదనియు అందువల్ల మీటింగు ఆపుదల చేసినానని చెప్పి మినిట్సుబుక్కులో అధ్యక్షులవారు వ్రాసిరి.

పోలీసువారు మినిట్సుబుక్కు తీసికొనుట

ఈ విషయమై అధ్యక్షునకు సభ్యులకు తీవ్రమగుతగాదా జరిగెను. మినిట్సుపుస్తకమును లాగుకొన కొందరు ప్రయత్నించిరి. ఈ కారణమువల్ల అచ్చటనున్న పోలీసువారు మినిట్సుపుస్తకమును తమ స్వాధీనము చేసికొనిరి.

లోకలుబోర్డుల ఇన్సుపెక్టరుకు అప్పీలు

గుంటూరులో మకాము చేసియున్న లోకలుబోర్డుల ఇన్సుపెక్టరుగారగు గ్రజ్‌గారిని సందర్శించుటకై 8 మంది పంచాయతీబోర్డుసభ్యులు గుంటూరుకు వెళ్లిరి. వీరు ఇన్సుపెక్టరుగారికి అన్నివిషయాలు విశదపరచిరని తెలియుచున్నది.

మంగళాపురం హత్యకేసు

నిందితులు సెషన్సుకమిటు చేయబడుట

పాలకొండ, జూలై 24:—

పాలకొండ తాలూకా మంగళాపురమునందు సుమారు 4 మాసముల క్రిందట జరిగిన శ్రీజల్లు అప్పలస్వామి నాయుడుగారి హత్యాసందర్భమున వేయబడిన కేసులో పోలీసువారిచే అరెస్టుచేయబడిన నలుగురు అందు సంబంధమగు 18 గురు సాక్షులు, స్థానిక యస్. యస్. మాజస్ట్రేటుగారు విచారణచేసి తెట్టంగి గ్రామవాస్తవ్యులు తుపాకి లైసెన్సుదారు శ్రీ పాట్నూరు చిన అప్పలనాయుడుగారిని నిన్నటిదినము విడచి శ్రీకరణము సోమినాయుడు, యీ. జన్నునాయుడు, జల్లు చిన్నంనాయుడుగార్లపై గల నేరమును మోపి విచారణకొరకు విశాఖపట్టణం సెషన్సుకోర్టుకు పంపిరి. (స్వ. వి)

చీరాల పరుచూరు బస్సుసర్వీసు

రాకపోకలు 4 నెలలు నిలిచిపోవుట

చీరాల, జూలై 23:—

1-7-41 నుండి 4 నెలలవరకు కారంచేడు పరచూరు మధ్య (రోడ్డు సరిగాలేదను కారణమున) ప్రయాణీకుల బస్సుల రాకపోకలను నిషేధించుచూ గుంటూరుజిల్లా రోడ్ ట్రాఫిక్ బోర్డువారు ఉత్తరువులు గావించిరి. ఇందుకు ప్రజలు ఆందోళన చెందుచూ అసంతృప్తులై యున్నారు. పై ఆర్డరు రద్దుకు అధికారులకు అర్జీలు విజ్ఞప్తులు, మహజరులు పంపినట్లు తెలియుచున్నది.

కీ॥ శే॥ మణబారు నరసింగరావుగారు

ధర్మవరము, జూలై 20:—

సుప్రసిద్ధనాగరికులగు శ్రీమణబారు నరసింగరావుగారు నేటిదినము మధ్యాహ్నము నిర్యాణము చెందిరి. చనిపోవునపుడికి వీరివయస్సు దాదాపు 70 సంవత్సరములు. పారమార్థిక విషయములను యుక్తి యుక్తముగాను పోదాహరణముగాను బోధించి శ్రోతల తన్మయులు జేయుటలో వీరి కెక్కువ ఖ్యాతిగాంచి యుండిరి.

వీరియందు గుణములు వీరుండుటకై కోటలోని పెన్నకేశవస్వామి గుడిలోగల వరణమున 'ఆనందాశ్రమము' అనుపేర కట్టి కల్పించి యుండిరి. వారి కాలమునుండి యొకక్రమిక స్వస్థలగవస్తు వీరి పేరు పరమపదించిరి. (స్వ. వి.)

పరమేశ్వరమంగళం హత్యకేసు

నిందితులకు మరణదండన

చిత్తూరు సెషన్సు జడ్జితీర్పు

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, జూలై 26:—

పుత్తూరుకు 3 మైళ్లదూరములో నుండు పరమేశ్వరమంగల మను గ్రామములో 30 సంవత్సరములు వయస్సుగల గొల్లగిట్టవాడనునాడు తన అన్నభార్య మంగమ్మను ప్రేమించియుండెను. దానితో నాయారిలోని యొక కమ్మకులస్థుడు స్నేహము చేసుకొని దాని యింటికివచ్చి పోవుచుండెను. 15-2-1941 తేదినాడు తాను పోవుచరికాకమ్మయువకుడు దాని యింటినుంచి బయటవచ్చుటను జూచెను.

పైకారణముచే సదరు గొల్లగిట్టవాడు సదరు కమ్మవానిని దిట్టుచు తన అన్నభార్యను కట్టితో కొట్టెను.

దెబ్బలతినిన సదరు మంగమ్మ అరువగా నాయారి గ్రామమునకుబున్ను, మరికొందరున్నవచ్చి యీ గొల్లవానిని దారముతో కట్టుటకు ప్రయత్నించుచుండగా గొల్లగిట్టవాడు కోపముతో తనవద్దనుండిన కత్తితో గ్రామమునకుబును, మునిస్వామి నాయుడు, లక్ష్మయ్య నాయుడు, బుడగన్న అనువారిని పొడిచెను. గ్రామమునకుబుతప్పి మిగిలిన 3 గురున్ను తక్షణమే చనిపోయిరి గ్రామమునకుబు 2-3-41 లో మరణించెను.

వీరుగాక మరి 5 గురు కూడా పీనిచే పొడుపబడిరి.

ముద్దాయి పైవిధముగా 9 మందిని పొడిచి యీరూరువిడిచి యారాత్రి పారిపోయెను. కొన్నాళ్లకు ప్రక్కగ్రామములో ముద్దాయి పోలీసువారిచే పట్టుపడెను.

ముద్దాయి గతే రెండు దినములుగా జిల్లా సెషన్సు జడ్జిగారియెదుట విచారింపబడి కోపముతో నట్లు హత్యలుచేసితిని నేరమునొప్పుకొనెను. అసెసర్లు నేరస్థుడనియే నిర్ణయించిరి. సెషన్సుజడ్జి న్యూసామ్ ఐ. సి. ఎస్. గారు అసెసర్లతో నేకీభవించుచు 3 రిని చంపినందుకు మరణదండనను 302 ఐ పి. సి. క్రింద విధించుచు నిన్నటిరోజు తీర్పుచెప్పిరి. ఇతర నేరములకుకూడ శిక్షలుచెప్పిరి. జడ్జిగారు ముద్దాయి చదువులేని వాడగుటచే కోపావేశముతో నిట్టి హత్యలనుచేసినాడని నిర్ణయించి ముద్దాయియెడల హైకోర్టువారు దయజూపవచ్చునన్నిని అభిప్రాయమిచ్చిరి.

గవర్నమెంటు పరముగ పబ్లిక్ ప్రాసిక్యూటర్, రావుసాహెబు సి. వెంకటరమణ అయ్యరుగారును, ముద్దాయితరపున గవర్నమెంటువారిచే నియమింపబడిన శ్రీ ఆర్. దేవరాజులు నాయుడుగారున్ను వాదించిరి.

బందరులో సంగీతపాఠశాల

బందరు, జూలై 22:—

బృందావనపురములో సంగీతము నేర్పుటకు సంగీతమునందు అభిరుచికలవారి సౌకర్యార్థము చమ్మనగిరిపేటలో బ్రహ్మశ్రీ శ్రీ సత్యనారాయణశాస్త్రిగారు తమ స్వగృహము ఆవరణలో సంగీత పాఠశాల ది 20-6-41 తేదీనుండి ప్రారంభించిరి. ఈ పాఠశాలలో గాత్రము, ఫిడేలు, వీణె, హార్మోనియములపై సంగీతము నేర్పబడును. (స్వ. వి.)

కీ. శే. అంజూరి సూర్యనారాయణగారు

నరసాపురం, జూలై 25:—

ఆంధ్రరాష్ట్ర రజక జన సేవాసంఘపు ప్రెసిడెంటున్ను నరసాపురం పంచాయితీ కోర్టు మెంబరును కాంగ్రెసు అభిమానియు స్వజాతి సేవకొరకు మిక్కిలి పాటుపడిన సద్గుణసంపన్నుడును అగు శ్రీ అంజూరి సూర్యనారాయణగారు నరసాపురములో యీ ఉదయమున పక్షవాతమువలన అకాలమృత్యువు వాతబడిరని తెల్పుటకువిచారమగుచున్నది. వీరి వయస్సు 33 సం॥ లు మాత్రమే వీరి యాత్మకు శాంతి కలుగుగాక! (స్వ. వి.)

కీర్తిశేషులైన రావుసాహెబు బ్రహ్మయ్యపంతులు

గుంటూరు, జూలై 26:—

నిన్నటిదినమున శ్రీయుత రా॥ సా॥ వడ్లమూడి బ్రహ్మయ్యపంతు, రిటైర్డు డిప్యూటి కలెక్టరుగారు తమగృహమున దివంగతులైరి వీరు ఒకమాసమునుండి జాండిసు జబ్బుచే బాధపడుచుండిరి, వీరికి చనిపోవునపుడు 69 సంవత్సరములవయస్సు ఉద్యోగమునుండి విశ్రాంతి పొందికస్పటికండి శ్రీయుత వడ్లమూడి బ్రహ్మయ్యపంతులుగారు వేదాంతపరమునందును రామకృష్ణమిషనువారి సనియంగను శ్రద్ధతీసుకొనుచుండిరి. వీరికి నలుగురు పుత్రులు, ముగ్గురుకొమార్తెలును గలరు. (స్వ. వి.)

బల్లారిజిల్లాబోర్డు అధ్యక్షత

డా॥ నాగనగౌడుగారు మఱల ఎన్నుకొనబడు

(స్వకీయవిలేఖరి)

బళ్లారి, జూలై 26:—

నిన్నజరిగిన జిల్లాబోర్డు అవసర సమావేశములో, ఇప్పుడు తిరుచినాపల్లి జైలులో శిక్షననుభవించిన పూర్వము జిల్లాబోర్డు అధ్యక్షులైన, డా॥ ఆర్. నాగనగౌడుగారు మఱల, అధ్యక్షులుగా, పోటీలేకుండా, ఎన్నుకొనబడిరి.

ఉపాధ్యక్షులగు పి. లోకిరెడ్డిగారు సమావేశమున కధ్యక్షత వహించిరి.

హెచ్. సీతారామరెడ్డిగారు, గౌడుగారి పేరును ప్రతిపాదింపగా, మరి బసవనగౌడుగారు బలపరచిరి. ఎన్నిక ఏకగ్రీవముగా జరిగెను.

ఇరువురు ఇటలీ ఖైదీలు

కాట్పాడివద్ద తప్పించుకొని పారిపోవుట

తిరుత్తనిలో పట్టువడుట

(స్వకీయ విలేఖరి)

తిరుత్తని, జూలై 25:—

నిన్నటిదిన ముదయము 6-30 గంటలకు తిరుత్తని ట్రావెలర్సుబంగళా కనతిదూరమున గల నగరిరోడ్డుమీద యిరువురు మనుష్యులు సైనికదుస్తులతో తిరుత్తనికి వచ్చుచుండగా నీయూరియందలి నేవనల్ యిన్ఫ్యాంట్రీ కంపెనీ ఏజంటు శ్రీ ఎ. డి. స్వామిగారు గుర్తించి మాట్లాడుటతో కొంత సేపటికి వారిరువురు యిటాలియను ఖైదీలని తెలిసెను. మంచిమాటలతో పోలీసుస్టేషనుకు పిలుచుకవచ్చి అచ్చట హాజరుగాయుండిన ప్రొహిబిషన్ పోలీసు సబ్‌యిన్సుపెక్టరువారికి అప్పజెప్పిరి. వెంటనే పోలీసు సర్కిలు యిన్సుపెక్టరు మున్నగువారు సమావేశమై పట్టుపడినవారిని గూర్చి ఆచూకీతీయగా ఇటాలియను ఖైదీలేయని తేలినది. వారికి కావలసిన ఆహారపానీయాదులాదిగాగల వన్నియు పోలీసులు సప్లయిచేసిరి. వీరిరువురు గ్రీసుయుద్ధమున పట్టువడి బ్రిటిషువారికప్పజెప్పబడినట్లును బొంబాయినుండి బెంగుళూరికి తీసికొని పోబడుచుండిన స్పెషలు ట్రెయినునుండి మొన్నటి రాత్రి నగరి తిరుత్తని మధ్య తప్పించుకొని వచ్చినట్లు చెప్పబడుచున్నది. ఈ సైనికులలో ఒకనికి కొలదిగా దేహమున దెబ్బలు గూడ తగిలియున్నవి. వీరిలో ఒకనికి మాత్రము యింగ్లీషు కొంచెముగా తెలియును. మరొకనికి ఆంగ్లభాష తెలియదు. స్పెషలు ట్రెయినునుండి యీ ఖైదీలు పారిపోయిన విషయము కాట్పాడి జైలు జంక్షనువద్ద అధికారులు తెలిసికొన్నట్లు తెలియుచున్నది.

తిరుత్తనియందు యీ ఖైదీలు పట్టువడిన విషయము తెలిసిన మిలటరి అధికారుల సూచనపై తిరుత్తని పోలీసు సర్కిలు యిన్సుపెక్టరు జనాబ్ సయ్యద్ ఖలీముల్లా సాహెబ్ బహదూరువారు వారి స్వంత మోటారుద్వారా నిన్నటిదిన మే అర్‌కోణమునకు ఖైదీలను కొంపోయి అధికారుల స్వాధీన మొనర్చి వచ్చిరి.

బందరు దేవాంగయువజన సంఘవార్షికోత్సవము

బందరు, జూలై 24:—

బందరు ఇనుకుదురుపేటలోని దేవాంగయువజనసంఘ చతుర్థవార్షికోత్సవము నిన్న సాయంకాలము ఇనుకుదురులో శ్రీ భట్టకుమారస్వామిగారి అధ్యక్షతను జరిగెను.

అధ్యక్షుడు ఉపన్యసించుచూ సకల ప్రపంచభాగ్యోన్నతి యువజనులపైనాధారపడియున్నదనియు, విద్యార్థులు వయోజన విద్యపాఠశాలల సేర్పరని అవిద్యను నశింపచేయవలెననియు చెప్పిరి.

సంఘముయొక్క గతసంవత్సరపు రిపోర్టును కార్యదర్శి నివేదించిన తర్వాత శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి, యం. ఏ గారు ప్రభుత్వమువారి ఉత్తరువును ఖండించుచు ఉపన్యసించిరి.

తరువాత శ్రీ తెన్నేటి సూర్యప్రకాశరావుగారు నాటకములు, నాట్యకళలను గురించి ఉపన్యసించిరి. "సభారత్" అను తెలుగునాటకమునుండి కొన్ని రంగములు యువజనసంఘ మెంబర్లచే ప్రదర్శింపబడిన తర్వాత, అధ్యక్షుని రిమార్కులతో సభ ముగిసెను. (స్వ. వి.)

మీరు డబ్బు ఎట్లా దొరుకుతుందా అని వెదుకుతున్నారా?

ఇంట్లో కూచొని నెలకు రు 400 లు సంపాదించుకోండి

అసలయిన అమెరికను క్రొత్తబంగారపు ఏజన్సీ తీసుకొని రు. 400 ల నెలజీతం సంపాదించుకొనండి. దీంతో గీటురాయిమీద అసలు బంగారపు రంగే పడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీనినీ, సాగగొట్టవచ్చు, కరిగించవచ్చు. దీని రంగు ఎప్పటికీ పాడుగాదు. నేటి కొత్తకొత్త ఫ్యాషనుల ప్రకారం దీనితో చేసిన అన్నిరకాల సామ్ములూ మా వద్ద స్టాకులో వున్నాయి. మీమీ పట్నాల్లోని ఏజన్సీల నిమిత్తం త్వర త్వరగా జాబు వ్రాయండి. తయారై విక్రయానికి సిద్ధగావున్న అభరణాల బృహత్ సూచీ, అసలైన అమెరికను కొత్త బంగారం నాలుగు తులాలూ, ఒక ఫ్యాన్సీ బంగారు గాజుల జతా, ఒక బొంబాయి ఫ్యాషను ఉంగరమూ, మొదలగు వాటిని పాంపిలులుగా పంపిస్తాము. అనుభవమూ, జాగరూకతా గల ఏజంట్లకు సమస్త ప్రకారాల సౌకర్యాలూ ఇవ్వబడుతాయి.

American Corporation (A. P. M.) Amritsar. K. C.

జీవితమునందు మంచి ప్రారంభము

Allenburys

FOODS FOR INFANTS

29. 1. 39

మీపసిబిడ్డలకు ఉపయోగపడునట్లు అలెన్‌బరీస్ ఆహారములు అతి జాగ్రత్తగాను, శాస్త్రీయముగాను తయారుచేయబడినవి. గనుక మీ పసిబిడ్డకు అలెన్‌బరీస్ నొసగి, అతని జీవితమునందు మంచి ఆహారము నొసగ ప్రారంభించుడు.

కూపన్

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు కాబడినది.)
క్లైవ్ బిల్డింగ్సు, కలకత్తా.

శ్రీమతి.....

అలెన్ అండ్ హాన్‌బరీస్‌వారి శిశుపోషణ పుస్తకము ఉచితముగ సంతోషముగ తీసికొనుము.

సరిపోల్చుడు

పామాలివు

విలువను మరియు గుణమును



3 అణాల పామాలివు పెద్దబిళ్లను తీసుకొనుడు. అదే ధరకు అమ్ముడయే సామాన్యాలు సబ్బువైనను కొని ఆ రెంటిని వాడుడు. పామాలివు యొక్క సరుగు మీ చర్మమును ఎట్లు మృదుపర్చి మరి బలపర్చునో, పామాలివు యొక్క స్వాభావికమైన మంచితనము బాగుగా అరిగిపోవువరకు ఎట్లుండునో, అది ఎంతి నెమ్మదిగా అరుగునో—అది యెంతి చౌకగా గుణనిచ్చునో. అప్పుడు పామాలివు సబ్బులతో సరిపోల్చుడు.

సర్దార్ అక్తర్ తార

యీవిధముగా చెప్పినది.

"పామాలివు పెట్టి పట్టడమే కాక పట్టిన పట్టులో పాలుపట్టడం అయినట్లు."



గంటల పంచాంగం

శ్రీ వృష సం॥ ఆషాఢ శు॥ చవితి
1941 సం॥ జూన్ 28 శనివారము
శ॥ చ రా 12-31 ఆ శ్రే రా 9-53 వర్జ్యము
ప 10-38 మొ 12-15 కు.
శు॥ పంచమి జూన్ 29 ఆదివారం
ఆ॥ పం రా 11-26 మ రా 9-38 వర్జ్యం
ప 9-46 మొ 11-21 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ జూన్ 27-వ తేది
శుక్రవారము

భారత భవిష్యత్తు

ఈ మధ్య భారతసహాయమంత్రి డెవనైరు ప్రభువు ఇంగ్లాండులో ప్రసంగసందర్భమున భారతప్రభుత్వ విషయమున బ్రిటను ఉద్దేశమును వివరించుచు భారత దేశ క్షేమమును గమనించి యే ప్రభుత్వము జరుపబడునని యు, భారతీయులే ప్రభుత్వము నందు పాల్గొనెదరనియు జెప్పిరి. ఈమాటలను మనస్సునం దుంచుకొనియే గావచ్చును, నిన్న సోరెన్సెనుగారు కామన్సుసభలో ప్రశ్నోత్తరముల సమయమున భారతభవిష్యత్తును గురించి పునరాలోచన యేమైన గల్గెనా యని ప్రశ్నించిరి. భారత రాజ్యాంగాభివృద్ధి విషయమున క్రొత్త సూచన లేమైన జేసిరేమో, ప్రత్యేక సమాలోచన లేమైన జరుగనున్నవేమో తెలుసుకొనగోరిరి. భారత సహాయమంత్రి ప్రభుత్వానుమతి లేక యే భారత అధినివేశస్వాతంత్ర్యము యొక్క అర్థము నిషిద్ధముగ వివరించి యుండవచ్చును. అయినను యుద్ధానంతరము భారత రాజ్యాంగపునర్నిర్మాణము నావిధముగ జరుపవలెనో యని తలంచుటకు అవకాశ మేర్పడెను. అందుచేతనే సోరెన్సెను గారు అటుల ప్రశ్నించిరి. భారత మంత్రి అమెరీగారును యథాప్రకారమే క్రొత్త సూచన లేమియును లేవని ప్రత్యుత్తరమునందు దెల్పిరి.

భారతదేశమునందు అధినివేశ స్వాతంత్ర్యమును స్థాపించుట యే బ్రిటిషు ఆదర్శమని మాత్రము విధి విరామములు లేకుండ చెప్పినంత మాత్రమున జాలు నని అమెరీగారి యుద్దేశము గావచ్చును భారత సహాయమంత్రియైనను తత్పర మార్థము నావిధముగ వివరించినంత మాత్రమున భారతీయులు బిబ్బి తబ్బిబ్బు లయ్యెద రనియు నెంచి యుండవచ్చును. కాని ఆయాదర్శము సఫలమగుటకుగాని, భారత రాజ్యాంగమునం దేర్పడిన ప్రతిష్టంభము అంతరించుటకు గాని ఏమాత్రమును ప్రయత్నము జేయకుండుట వలన నిజముగా భారతభవిష్యత్తునుగూర్చి బ్రిటనుకు సదాలోచన గలదాయని సందేహింపవలసి వచ్చుచున్నది. భారతశాసనసభలను యీసారి మైనను రద్దుజేసి యెన్నికలు జరుకుండ అక్టోబరునుండియు మరియొక సంవత్సరము అవి ఆచరణలోనుండు నటుల నుత్తరువు జేయు సూచనలు గన్పించుటచేత యీ సందేహము మరింత బలపడుచున్నది. ఈ దేశమున మతకలహములు విస్తరించి యున్న కారణముచేత యీ యెన్నికలు జరుపుట లేదని మా సిమ్లా విలేఖరి తెలుపుచున్నాడు. భారత భవిష్యత్తున కీమతసమస్య సర్వథా ప్రతిబంధకముగ నున్నటుల నెంచు ప్రభుత్వదృష్టి విచిత్రముగ నున్నది. భారతప్రభుత్వ బాధ్యతను భారతీయుల కొప్పజెప్పు సంకల్పమును వెంటనే ఆచరణలో బెట్టినయెడల యీసమస్యయు దోస్తో పరిష్కారము గాగలదు.

ఇపుడు బ్రిటిషు ప్రభుత్వము అవలంబించుచున్న విధానము యీదేశమున నేమతము వారికి గాని, రాజకీయపక్షమువారికి గాని యేమాత్రమును సంతృప్తికరముగ లేదు. భారతదేశరక్షణసలహా సంఘమునందు ముస్లింలీగు సభ్యుని నియమించు విషయమున జిన్నాగారు సర్ జఫ్రుల్లా ఖాను గారికి ప్రత్యుత్తర మిచ్చుచును ప్రభుత్వాధికారమునందు బాధ్యత లేనపుడు భారతదేశమునకు ముఖ్యమగు విషయములలో కేవలము సలహా నిచ్చుటకు ముస్లింలీగు అంగీకరింపజాల దని తెలియజేసిరి. భారతీయులెవరైనను చెప్పగల సమాధాన మిదియే. వెంటనే యేమాత్రమును ఆలస్యముజేయక భారతప్రభుత్వము విషయమున నాదర్శ మేదని చెప్పుచున్నారో ఆ అధినివేశ స్వాతంత్ర్యమే ఆచరణలోనికి వచ్చునటుల జేయుట బిటిషు ప్రభుత్వపు కనీస ధర్మమని యిప్పటికైనను గ్రహించకుండుట, లేదా గ్రహించియు నిర్లక్ష్యము జేయుట యే మాత్రమును శ్రేయస్కరము గాదు. భారత మంత్రియు వైస్రాయి యు దాము విధించిన ప్రకారము కార్యనిర్వాహకవర్గ విస్తరణమును, యుద్ధ సమాలోచక సంఘనిర్మాణమును భారతరాజకీయపక్షము లంగీకరించి తమప్రతినిధుల నేనాటికైనను నిర్ణయించుననివేచియుండ తలంచిరేమో! ఆవిషయముల కాలహరణము జేయ సాధ్యపడదని తలంచిన వైస్రాయి యింతకాల మూరకుండుటయు ఆశ్చర్యముగనే యున్నది. కాని యీవిధముగ నీ ప్రతిష్టంభము అనంతముగ జరుగనిచ్చుటలో బ్రిటిషుప్రభుత్వము హ్రస్వదృష్టిని గనబరచినదని చెప్పకతప్పదు.

ఫిన్లెండు

పెద్దరాజ్యముల పేరాశచే నేర్పడిన ఈ మహాసంగ్రామమువలన, అమాయికములగు చిన్న రాజ్యములు నలిగిపోవుచున్నవి. ఐరోపాఖండమున నింతవరకును దురాక్రమణలకు గురియైన హాలండు గ్రీసు మొదలగు దేశము లెవ్వియు నీ పెద్దరాజ్యములతో పోటీచేయునవిగావు. వానికి అడ్డుదగులునవి గావు. బలవంతుల మధ్య నుండుటయే అవి యొనర్చిన నేరము. వానివలెనే, ఇపుడు ఫిన్లెండు దేశముగూడ, మరియొకసారి, యుద్ధరంగముగ మారుచున్నది.

హిట్లరు రష్యాపై దాడిని ప్రకటించినపుడు, ఉత్తరమున ఫిన్నిషు సైన్యములుగూడ తమతో గలసి రష్యాపైదాడిని సాగించుచున్న వని తెలిపెను. కాని ఫిన్లెండు అధికారులు మాత్రము, తాము తటస్థముగనే యుండ నిశ్చయించుకొంటిమనియు, తమ సరిహద్దుల నితరులు ఎదిర్చినచో మాత్రము ఆత్మరక్షణకు యుద్ధమున దిగవలసి యుండు నని ప్రకటించిరి. జర్మనుసైన్యము లపుడు తమదేశముమీదుగాగూడ రష్యాపై దాడి సాగించుచున్న వని ఫిన్లెండు అధికారులు అంగీకరించిరి. అట్టిచో, రష్యా విమానములును సైన్యమును ఫిన్లెండు నందలి శత్రుపంక్తులను, వారు రుపయోగించుకొను ప్రదేశములను యెదురుకుండ నుండజాలవు. ఫిన్నిషు అధికారుల కీవిషయము దెలిసియే యుండవలెను. గత సంవత్సరము మార్చి 16 తేదీన, ఫిన్లెండు రష్యాతో గావించుకొనిన సంధి యొడంబడికకు ఇది విరుద్ధము. ఆ యొడంబడికయం దుభయపక్షములును పరస్పర నిరాక్రమణ ప్రమాణములొనర్చుకొనిరి. అంతియ గాక, ఫిన్లెండుమీదుగ, రష్యాపై దాడి సాగించుటకు ఇతరుల కెవ్వరికిని సౌకర్యము లొసగ మని గూడ ఫిన్నిషు అధికారులు వాగ్దాన మొనర్చిరి. ఇపుడు ఫిన్లెండు అధికారులు జర్మను సైనికులకు తమదేశముగుండ రష్యాపైదాడికి సౌకర్యము లొసగుటవలన, రష్యాపై దురాక్రమణకు తాము గూడ తోడ్పడుచుంటి మను విషయమును అంగీకరింపక తప్పదు. అందుచే, రష్యా దాడులనుండి ఆత్మరక్షణ మొనర్చుకొనుటకు యుద్ధమున దిగుచుంటిమని ఫిన్లెండు అధికారులు నిన్న గావించిన ప్రకటనయం దెట్టిబలమును గనుపింపదు.

ఐనను ఇట్టి రిస్థితులకు ఫిన్లెండు నైనను నిందించుటకు వీలులేదు. సోవియటురష్యా మొదటినుండియు ఫిన్లెండుపై ఆక్రమణద్వష్టులనే బరపుచుండెను. 1939 సంవత్సరాంతమున ఇతర ఐరోపాదేశములు సంగ్రామమున దగుల్కొనియున్న సమయమును కనిపెట్టి ఫిన్లెండునందు కొంత భాగమును తమ కిచ్చివేయవలె నని సోవియటు అధికారులు పరతులు బెట్టిరి. ఫిన్లెండు వాని కంగీకరింపలేదు. దానిని సాకుగ గొని, సోవియటులు, అదినవరకు గావించుకొనిన నిరాక్రమణ యొడంబడికను ఆకస్మికముగ రద్దు చేసుకొని, ఫిన్లెండుపై యుద్ధము ప్రకటించెను. 1939 సం॥ నవంబరు 30 తేదీనుండి నాల్గునెలల తీవ్రమగు పోరాటము జరిగిన పిదప, ఫిన్లెండు అలసి సంధికంగీకరింపవలసివచ్చెను. రష్యనులపుడు తమ పరతుల నిదివరకుకంటె చాల కఠినమొనర్చిరి. అయినను వానిని ఫిన్లెండు అంగీకరింపక తప్పనది గాదు. ఆ సంధి యనంతరమైనను సోవియటుల వైఖరి సంతృప్తికరముగ లేదు. గత నవంబరు మాసమున సోవియటు విదేశాంగమంత్రియగు మాలటావు జర్మనీకివచ్చినపుడు, ఫిన్లెండునుండి మరల "ఉపద్రవము గలుగునని అనుమానము" న్నదని యు, అందుచే ఫిన్లెండును తామాక్రమించుచో- జర్మనీ అంగీకరింపవలెననియు కోరినటుల మొన్న హిట్లరు ప్రకటించెను. దీనిని జర్మనులు ఫిన్నిషుప్రజలను తమవైపునకు ద్రిప్పుకొనుటకు బాగుగ నుపయోగించుకొనిరి. సోవియటులు, ఇంకను ఫిన్లెండుపై ఆక్రమణోద్దేశముతోడనే వుండుటవలన, ఆత్మరక్షణకొరకు ఫిన్నులుజర్మనీతో మంచిగ నుండవలసివచ్చెను. దారుణమగు వెనుకటి సంగ్రామమునుండి ఫిన్లెండు బయటపడి ఒక్కవత్సరము కంటె యెక్కువకాలేదు. ఆ కష్టనష్టములనుండి ఇంకను కోలుకొనక పూర్వమే, ఫిన్లెండు, రష్యా-జర్మను సంఘర్షణమున, అనవసరముగమరల సంగ్రామ హింసకు గురి గావలసి వచ్చెను.

భారతదేశముయొక్క భవిష్యత్తు

క్రొత్తసూచన లేమియు గావింపబడలేదు

పార్లమెంటులో ఇండియామంత్రిప్రకటన

నౌకానిర్మాణాభివృద్ధి గావింపవలెనను సూచన

లండన్, జూను 26:—

భారతదేశముయొక్క భవిష్యత్తు గూర్చి కామన్సుసభలో నేడు ప్రశ్నలువేయబడెను.

సోరెన్సను ప్రశ్న

యుద్ధానంతరము భారతదేశ ప్రభుత్వము నంతటిని భారతదేశములోనే కేంద్రీకరించుటకు సూచనతోబాటు, మరేవైన రాజకీయలేక రాజ్యాంగ సంబంధమగు సూచనలు గావింపబడెనా? వానివిషయమై త్వరలో ప్రత్యేకసంప్రదింపులేవైన జరుగునవకాశముకలదా? అని సోరెన్సన్ గారడిగిరి.

క్రొత్తసూచనలు లేవు

భారతదేశములో బ్రిటిషుపాలిసీయొక్క గమ్యస్థాన మగు అధినివేశప్రతిపత్తి స్వరూపమునుగూర్చి యిటీవల ఇండియాసహాయమంత్రి చెప్పినదానివిషయమై సోరెన్సన్ గారు ప్రస్తావించుచుండనోపు! ప్రశ్నయందలి మొదటిభాగములో నిమిడియున్న సూచనలవంటి సూచన లేవియు క్రొత్తగాచేయబడియుండలేదు. ఈ కారణముచేత ప్రశ్నయందలి రెండవ భాగము ఉత్పన్నముకాదు. అని భారత మంత్రి ఎమెరీగారు చెప్పిరి.

నౌకానిర్మాణ పరిశ్రమ

భారత నౌకావ్యాపారమునుగూర్చియు, నౌకానిర్మాణశాలలనుగూర్చియు ప్రభుత్వము వారు తమ కార్యవిధానమును పునర్విచారించుకొని, నౌకానిర్మాణ కార్యక్రమమును అభివృద్ధిపరుపవలె నని తరువాత సోరెన్సన్ గారు సూచించిరి.

భారతదేశములో నౌకలనిర్మాణము ఎంత త్వరలో సాధ్యమగునను విషయమై విచారణజరుగుచుండె నని ఎమెరీగారు తెలిపెను. బ్రిటిషుప్రభుత్వముయొక్కయు సహాయముతో కొన్ని తాత్కాలికచర్యలు గైకొనబడియుండె నని ఎమెరీగారు చెప్పిరి.

చీనా యుద్ధము మందమగుట

జపాను కర్తవ్యము నిర్ణయించుకొన జాలకున్నవి

చీనాసేనల ప్రతిఘటనము

చుంకింగు, జూను 26:—

రష్యాకును జర్మనీకిని యుద్ధము ప్రారంభమగుటచేత జపానువారు తమ కర్తవ్యమును నిర్ణయించుకొనజాలక పోవుటచే చీనాలో నన్ని యుద్ధరంగములయందును పోరాటము మందముగానున్నది అని చీనా వైనికాధికారి నేడు ప్రకటించెను. ఇటీవల జపానుసేనలు చుంటిమో కొండలలోనికి చొచ్చుకొని పోవుటకు తీవ్రయత్నము గావించినను, దక్షిణ పాంపేలో ఎల్లోనది ఉత్తరతీరమున చీనాసేన లింకను ప్రతిఘటించుచునేయున్నవి అనిఆయనచెప్పెను.

జపానును ప్రతిఘటించుటకు

డచ్ ఈస్టిండీసు మలయా ఆస్ట్రేలియాల ఐకమత్యము

సిడ్నీ, జూను 27:—

జపాను నెదుర్కొనుటకు పరిస్థితి ఏర్పడుచో డచ్ ఈస్టిండీసు ఆస్ట్రేలియా మలయాలు ఏకమగునని ఆస్ట్రేలియాకు పోయిన డచ్ ప్రతినిధియగు పూర్టెనుగారు తెలిపిరి. వీరు డచ్ ఈస్టిండీసు సర్వసేనాని.

ఈజిప్టు మంత్రివర్గ విస్తరణము

ఇద్దరు క్రొత్తమంత్రులు నియమింపబడుట

కెయిరో, జూను 26:—

మంత్రివర్గములో యిద్దరు క్రొత్తమంత్రులు నియమింపబడినట్లు నేడు అధికారిత్వా ప్రకటింపబడినది. రాష్వాన్ మహాఫేజ్ పాషాగారు వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి ఇబ్రహీం డెసూకి అబాజాగారు సంఘ వ్యవహారముల మంత్రిగా నియమింపబడిరి. ఇదివరకు వాణిజ్య పరిశ్రమశాఖల మంత్రిగానుండిన సలీబ్ సమీపాషాగారు విదేశాంగ మంత్రియగును. ఇదివరకే ప్రధానియే విదేశాంగశాఖను చూచుచుండెను. మంత్రులపని భారముగా నుండుటచే పనిత్గించుటకు క్రొత్తమంత్రులు నియమింపబడిరని చెప్పబడుచున్నది.

కర్నల్ వెడ్జ్‌వుడ్‌గారికి హృద్రోగము

న్యూజర్సీ, జూను 26:—

అమెరికా సం॥ రా॥ లలో పర్యటనము గావించుచున్న బ్రిటిష్ పార్లమెంటు పభ్యుడు కర్నల్ జోషియా వెడ్జ్‌వుడ్గారు హృద్రోగముచే ఆసుపత్రికి చేర్చబడిరి. యూదులసభలో నుపన్యసించుటకు వేదికపై కెక్కుచుండగా వీరికి హృద్రోగము కనబడెను.

హంగేరీకి-రష్యాకు యుద్ధం

రోము, జూన్ 27:—

హంగేరీకి రష్యాకు మధ్య యుద్ధపరిస్థితులు నెలకొనియున్నట్లు హంగేరీ భావించుచున్నది. హంగేరీలో అరక్షిత నగరములపై రష్యను విమానములు బాంబులు వేసెనని ఆరోపించుచున్నది.

మాస్కోలో ఉత్తరువులు

రష్యా ముఖ్యపట్టణమగు మాస్కోలో రాత్రిపూట చాలా నిషేధము లమలుజరుపబడుచున్నవి. సినిమాలు నాటకములు కొంత కాలము కాగానే ఆపివేయవలెను.

ఢక్కాలో తిరిగి కొద్ది అల్లరులు

అల్పమైన హిందూ ముస్లిం ఘర్షణ

ఢాక్కా, జూను 26:—

ఒకనెలరోజుల అనంతరం హిందూ ముస్లిం సంఘర్షణ తిరిగి నేటిరాత్రి 8 గంటలపుడు రాయిసాహెబు బజారువంతెనవద్ద జరిగెను. సోడాబుడ్డు, రాళ్లు ఎక్కువగా రువ్వబడెను. అనేకులకు ఒకపోలీసు సబ్ ఇన్ స్పెక్టరుతోసహా గాయములు కలిగెను. ఇప్పటికి మొత్తంమీద 5 మంది ఆసుపత్రిలో చేర్చబడిరి. అందొకనికి కత్తిపోట్లు యుండెను అ. ప్రె.

ఇవాళకూడా అల్లరి జరుగుట

ఇద్దరు చనిపోయిరి

ఢాక్కా, జూన్ 27:—

నిన్నరాత్రి రాయిసాహెబు బజారువద్ద జరిగిన మతకలహంలో ఒకడు చంపబడుటయు 11 మందికి గాయములు కలుగుటయు సంభవించెను.

ఈ వాళ ఉదయం మరల పట్టణములో అనేక స్థలాల్లోజరిగిన కొట్లాటలందు ఒకడు చంపబడెను. 5 గురికి కత్తిపోట్లు కలిగెను.

మొదటి ఘర్షణ నిన్నరాత్రి రథజాతర సందర్భమున రాయిసాహెబు బజారువద్ద మదన్ బసాకు రోడులో నొకజేబుదొంగ అరెస్టుచేయబడుటతో సంభవించెను. ఆతడు వాళ్ళు రాయిసాహెబుబజారు నవాబ్‌పూరు పాల్టను లనుండి కూడా అక్కడకక్కడ అల్లరులు జరిగినట్లువార్తలందచ్చెను. నవదీప్ ఒసక్ సందులో నొకయింటిలో దుండగీండ్రు దూరి ముస్లిమ్‌కి గాయపరచిరి. ఒకవ్యక్తి గాయములచే తరువాత చనిపోయెను. ఈసందర్భమున యిప్పటికి మొత్తంమీద 50 మంది అరెస్టుచేయబడిరి. (అ. ప్రె.)

ఢక్కా అల్లరుల విచారణ

ఢక్కా, జూను 25:—

ఢక్కా అల్లరులు గూర్చి మెక్నెయిరు కమిటీ యీవాళ కూడా విచారణను సాగించెను. సురబాలదేవి, డా॥ రాధాశ్యామ సహబిక్ (మునిసిపలు కమిషనరు) గార్ల సాక్ష్యములు గైకొనబడెను. ఇంకా యిద్దరి సాక్ష్యములు తీసుకొన్న తరువాత విచారణ రేపటివరకు వాయిదావేయబడెను.

(అ. ప్రె.)

శ్రీ సేఠ్ జమనలాలు బజాజిగారు

నాగపూరు, జూను 26:—

శ్రీ సేఠ్ జమనలాలు బజాజిగారు యీవాళ సాయంత్రం బొంబాయి వెళ్లిరి. అక్కడ ఒకటి రెండు రోజులు ఆగి తరువాత నానికొకు ఒకవారం రోజుల విశ్రాంతికై వెళ్లిరి. అ. ప్రె.

శ్రీమతి సరోజినీనాయుడుగారు వార్ధా చేరుట

వార్ధా, జూన్ 26:—

శ్రీమతి సరోజినీనాయుడు, శ్రీమతి హన్సామెహతాగారు గాంధిగారిని చూచుటకై యీవాళ ప్రొద్దున యిక్కడికి వచ్చిరి. వారు ఈవాళ సాయంకాలము వర్ధా నుండి బయలుదేరెదరు. (అ. ప్రె.)

మధ్యరాష్ట్రాల యుద్ధసంఘంవారి విరాళములు

నాగపూరు, జూన్ 26:—

మధ్యరాష్ట్రాల యుద్ధసంఘంవారు బ్రిటనులో శత్రువిమానాల దాడులవలన నష్టపడినవారి సహాయంనిమిత్తం రాజప్రతినిధి చేత యేర్పరచబడినధిక్షి 905 రూపాయలను, గుడ్డివారినిమిత్తం యేర్పరుపబడిన సెయింటుడనస్టనునిధికి 240 రూపాయలను పంపించారు. (అ. ప్రె.)

ఫ్రెంచినావను బ్రిటిషువారు పట్టుకొనుట

న్యూయార్కు, జూన్ 27:—

దక్షిణ అట్లాంటిక్ సముద్రములో 6500 టన్నుల ఫ్రెంచి సరుకులనావను బ్రిటిషువారదిరించి తమవశము చేసికొనిరి. ఒక బ్రిటిషు క్రూయిజరు ఈ ఘనకార్యము చేసినది. ఫ్రెంచినావ బ్రిటిషువారికి చిక్కకుండ ఆత్మవిధ్వంసనము చేసికొనుటకు యత్నించెను. కాని ఆ యత్నము ఫలించలేదు.

సిరియాలో బ్రిటిషు విజయం నిశ్చయము

ఇస్తాంబుల్, జూన్ 27:—

సిరియాకు డీగాలీగారు స్వాతంత్ర్యము వాగ్దానము చేయుటవల్ల సిరియనులందరు వారి పట్టను బ్రిటిషువారిపట్టను అభిమానముతో నున్నారనియు సిరియాలో బ్రిటిషువిజయం నిశ్చయమనియు అచ్చటినుండి టర్కీకివచ్చిన 200 మంది ఇటాలియనులు చెప్పిరి.

బ్రిటిషు విమానదాడులు

అంకారా, జూన్ 27:—

జర్మనీలో యార్, కలోను, డస్సెల్‌డార్ఫ్ బ్రెమెన్ కియల్ బ్రెస్లౌ, హేమ్బర్గులమీద బ్రిటిషువిమానములు నిన్నరాత్రి బాంబులు వేసెను. 16 రాత్రులుండి ఈరాత్రులు మీద బాంబులు వేయుచున్నవి. నిన్న ఉత్తర ఫ్రాన్సుపై పగటిపూట దాడి జరగెను.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

నిన్న నీ పట్నంలో భూమి కంపించిందని దానిఫలితంగానే కొందరికి కొన్ని అనుభవాలుకలిగిన వని చెప్పేంతవరకు తెలియలేదు ఎదుకంటే మాఆఫీసులో ఒకాయనకు 5-30 గంటలవేళ తలతిరిగింది. ఊగుతున్నట్లుగా ఉంది. ఏదో పైత్యభ్రమవచ్చిందేమో అనుకున్నాడు, ఇంకోఆయనతలపోటు వచ్చిందేమో అనుకున్నాడు. మరొకరు బల్లమీద తలకాయబట్టి పడుకున్నారు. కానీపటికి బాగానేఉంది! ఇదంతా భూకంపంవెబ్బ అని రాత్రికి ఊళ్లో ఒకరిఅనుభవా లింకొకరితో చెప్పుకొనేటప్పటికి తెలిసింది

* * *

ఇండ్లలో వస్తువులు కొన్నిదొర్లి పడిపోయినట్లు తెలుస్తుంది. ఇంపీరియలుబ్యాంకులో బాగా ఊపినట్లు అనుభవించారు. కొందరుభయపడి ఆఫీసులలో నుంచి బైటికివచ్చేసారు. ఈభూకంపానుభవం యీ పట్నంలో 1899 లో యెప్పుడో కలిగినట్లు తెలుస్తుంది. ఇప్పటికిది యెక్కడపుట్టిందో గట్టిగా తెలియటంలేదు. ఈరాష్ట్రంలో దక్షిణదేశములోను ఉత్తరమండలాలలోను యితరరాష్ట్రాలలోను గూడా యిదేసమయానికి యీ అనుభవంకలిగినట్లు తెలుస్తుంది. శాస్త్రజ్ఞులీవిషయం పరామర్శ చేస్తే బాగుంటుంది.

* * *

హిందూ ధర్మశాస్త్రరీత్యా స్త్రీలకుగల హక్కులు చాలా సంకుచితంగా ఉన్నయ్యనీ వాటిని విస్తరింపజేసి వారికొక హోదా కల్పించి పురుషులతోబాటు వారికిన్ని సంఘంలో ఒకస్థానం యేర్పడేటట్లు చేయాలనే సంస్కర్తల ఆశయం కొంతవరకు చట్టాలవల్లను, న్యాయాధిపతుల నిర్ణయాలవల్లను నెరవేరుతున్నది. అయినప్పటికీ యింకా యెన్నో విషయాలు నిర్ణయంగాకుండా ఉన్నయి. వివాహాల విషయంలోను, ఆస్తి సంక్రమణవిషయంలో యెన్నో మార్పులు సంబంధబాంధవ్యాలను బట్టికలుగవలసి ఉన్నయి. ఈమధ్య ఫెడరలుకోర్టు తీర్పుతోస్వగోత్రసాపత్నుభూములయందు హక్కులు సంక్రమించటానికి వీలులేకుండా పోయింది. సర్. బి. యన్ రావు అధ్యక్షతను నియమింపబడ్డ కమిటీ హిందూస్త్రీలకుగల ఆస్తివారసత్వపు హక్కుల విషయమై పరిశీలించి నివేదించవలసి ఉన్నప్పటికీ ఆఉపసంఘం అందుకు సంబంధించిన విషయాలన్నింటినీచాలావరకు సేకరించినప్పటికీ సర్వతో ముఖంగా సమగ్రంగా హిందూస్త్రీల ఆస్తి హక్కులకు సంబంధించిన ఆంశాలన్నింటినీ చర్చించి ఒక నిర్ణయానికివస్తే బాగుంటుందని నివేదించారు. భారత ప్రభుత్వంవారు రందుకంగీకరించినట్లు విచారణాంశాలను విస్తరింపజేసినట్లు యీకమిటీ పునః పరిశీలించేటట్లు తెలుస్తుంది. మహిళాసంఘాల ఆశయాలు గూడా తదనుకూలంగానే ఉన్నయి. ఈ విచారణాంశాలన్నీ ముందుగా ప్రకటించి, దేశంలో అభిప్రాయం ఒకవిధంగా యేర్పడేటట్లు చేస్తే బాగుంటుంది. పాటిమీద అఖిలభారత మహిళాసంఘం, మండల శాఖలు గూడా తమ అభిప్రాయాలను తెలుపటాని కప్పుడు వీలవుతుంది.

* * *

ఫెడరలుకోర్టు తీర్పువల్ల వ్యవసాయభూములలో వితంతువులకు హక్కుగలిగే అధికారం పోవటంవల్ల వెంటనే రాష్ట్రప్రభుత్వాలు శాసనాలనుజేసి ఆలోపం తీర్చవలసిన అవసరం ఉందని మహిళాసంఘాలు తీర్మానించినయి. న్యాయశాస్త్రజ్ఞుల అభిప్రాయమున్ను అదిధంగానే వుంది. ఆశాసనాన్ని వెంటనేచేసి రాష్ట్రప్రభుత్వం ఆ లోపాన్ని తొలగిస్తా రనిమాత్రం ఆశిస్తున్నాము.

* * *

భారతదేశంలో నౌకానిర్మాణపరిశ్రమ విషయమున బ్రిటిషుప్రభుత్వంవారు తమవైఖరిని మార్చుకొని అచటగూడ విశేషంగానౌకలు నిర్మింపబడేఉపాయము ఆలోచింపవలసినదని సోరెన్‌సెన్ గారు గావించిన సూచనకు పార్లమెంటులో భారతమంత్రి అమెరీగారొసగినసమాధానం ఆశ్చర్యము కలిగిస్తుంది. భారతదేశంలో నౌకల నిర్మాణం యెంతత్వరలో ప్రారంభమయ్యేదీ తెలుపవలసినదని చాలమంది తమను ప్రశ్నిస్తున్నారట. తమయొక్కయు, భారతప్రభుత్వముయొక్కయు సహాయంతోను ప్రోత్సాహంతోనూ, భారతదేశంలో నౌకానిర్మాణానికి కొన్ని ఏర్పాటులు ప్రారంభమైనాయని అమెరీగారు తెలియజేశారు.

* * *

ఈదేశంలో ప్రజలకు తెలిసినంతవరకు, మొన్న విశాఖపట్నంలో వాల్చంద్ హీరాచంద్ గారి అధ్వర్యంక్రింద నెలకొల్పబడినవి తప్ప, మరెచ్చటా నౌకానిర్మాణశాలలు లేవు. అందుచేత, అమెరీగారు తమ సమాధానంలో ఈపరిశ్రమనే ఉద్దేశించియుండాలి. అదే నిజమైతే, ప్రభుత్వంవారీ పరిశ్రమ కొనసుచున్న "సహాయం" "ప్రోత్సాహం" యెట్టిదో, మొన్న హీరాచంద్ గారి ఉపన్యాసం విన్నతరువాత ప్రజలందరకు తెలిసియేయుండాలి.

* * *

హీరాచంద్ గారి కంపెనీవారు ఆరు సంవత్సరాలనుంచి భారత ప్రభుత్వముచుట్టూ తిరుగుచున్నా, నౌకానిర్మాణశాలను నెలకొల్పుకోడానికి కలకత్తా మొదలను ప్రదేశాలలో స్థలం కవులుకుదొరకడంకూడ యెంత దుర్ఘటమయిందో, కలకత్తాపోర్టుట్రస్టు అధికారులను ఆంగ్లవర్తకుల అనుమతి పొందడం, భారతప్రభుత్వ వాణిజ్యపభ్యునికి గూడ యెంత అసాధ్యమైపోయిందో అందరకూ దెలిసినదే. చివరకు విశాఖపట్నంలోనైనా, కవులు కిచ్చిన భూమికి మామూలుశిస్తుసే వసూలు చేస్తున్నారుగాని, ఏమాత్రం తగ్గించలేదనీ, భారతప్రభుత్వం ప్రత్యేకంగా గన్పరచిన ఆదరణగాని అభిమానంగానీ ఏమీలేదనీ హీరాచంద్ గారు బహిరంగంగానే చెప్పిరి. భారతప్రభుత్వాధికారు లెవరూ దానిని ఇంతవరకూ కాదనలేదు.

* * *

ప్రభుత్వంనుంచి ఏవిధమైన సహాయం లేకపోయినా ప్రజలు తమంతగ దాము ధైర్యంతో ఈ పరిశ్రమను నెలకొల్పుకొనిన తరువాత గూడ, అధికారుల వైఖరి ఏమీ మారలేదు. సరిగదా, దేవుడు వరమిచ్చినా పూజారి వరమియ్యడనే సామెత చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని హీరాచంద్ గారు నిన్ననే మొరపెట్టుకున్నారు. ఈదేశంలో నౌకల నిర్మించుకోవలెనంటేకొన్ని ఇంజనులు కొన్ని తరగతుల ఉక్కు అమెరికావంటి ఇతర దేశాలనుండి దిగుమతి కావాలి. ఆ దేశంలో కావలసినంత ఉక్కు ప్రస్తుతం లభిస్తున్నది. ఈ బ్రిటిషు సామ్రాజ్యం తరపున అమెరికాలో కొనగోళ్లు జరుపుచున్న 'కమిషను' వారు గూడ అచట నీ సరకుల కొనుక్కొనుటకు అనుమతిని గూడ ఇచ్చిరి. ఇక కావలసినదల్లా, క్రొత్త నిబంధనల ప్రకారము ఈ దేశంలో దిగుమతి చేసుకొనుటకు భారతప్రభుత్వంవారి అనుమతి మాత్రమే. అది లేకపోతే, దిగుమతి చేసుకోడానికి వీలులేదు ఇంతసొమ్ము వెచ్చించి ప్రారంభించిన పరిశ్రమగూడా నిలిచిపోవలసిందే.

* * *

ఇట్టిస్థితిలో భారతప్రభుత్వంవారు, "నౌకలు యెపుడు పూర్తియై విడువల అయ్యేదీ తెలుపుపూర్తిప్రణాళిక మాయెదుట లేదు" అను కారణముచే, దిగుమతులకు అనుమతిని నిరాకరించిరని వాల్చంద్ గారి పుడు నెల్లడిస్తున్నారు. వారు కోరినస్కీమును స్లామలను తిరస్కరించేస పంపేసరికి వానిఅధికారులు పరిశీలించి ఉత్తరువులు జారీచేసేసరికి పుణ్యకాలంకాస్తా దాటుతుంది. అమెరికాలో ప్రస్తుతమున్న సరకును ఎవరో కొనుక్కుపోతారు. అపుడు సరకులేక ఇచట నౌకానిర్మాణం ఆగిపోవలసి వస్తుంది. భారతప్రభుత్వంవారీదేశంలో నౌకానిర్మాణపరిశ్రమ కొనసుచున్న "సహాయం" "ప్రోత్సాహం" ఇది.

2 జర్మను జలాంతర్గాములు ముంచబడెను

మిన్స్కు యుద్ధరంగములో తీవ్రపోరాటము

ఇటాలియనుసేన రష్యను యుద్ధరంగమునకు పంపబడును

10 లక్షల జర్మనుసేనలు యుద్ధరంగములో పోరాడుచున్నవి

రష్యాలో ముఖ్యనగరమైన మాస్కోమీదకు యూక్రేనుపరగణా ముఖ్యపట్టణమైన కీవుమీదకు జర్మనుసేనలు పోదలంచుచున్నవి.

మిన్స్కురంగమునవద్ద తీవ్రపోరాటము

మాస్కో, జూన్ 26:—

రష్యనుప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—గురువారంనాడు మిన్స్కు యుద్ధరంగమునందు అపారముగానున్న జర్మను ఫిరంగిమోటారు దళములతో రష్యనుసేనలు అతి ఘోరముగా పోరాడెను.

మిన్స్కునగరము వైటురష్యాకు ముఖ్యపట్టణము.

బుఖారెస్టు నగరమువై రష్యను విమానదాడి

రుమేనియాలో కిరసనాయిలుగనులు ఎక్కువగా కలిగిన లోయెస్టీ అను పట్టణముమీదను, రుమేనియా ముఖ్యపట్టణమైన బుఖారెస్టు నగరముమీదను రష్యను విమానములు బాంబులను వేసెను. లోయెస్టీలోని ఫ్యాక్టరీలు అనేకము తగులబడెను. రుమేనియా సోజ్జరులయందు జర్మనులకు నమ్మకములేదు. అందువల్ల ప్రతి రుమేనియా పటాలములోను 40 మంది జర్మనుసోజ్జరుల చొప్పున ఉంచబడిరి. అని రష్యనులచే యుద్ధఖైదీలుగా పట్టుకొబడిన రుమేనియను సోజ్జర్లుచెప్పిరి. రుమేనియనుసేనల వెనుకవైపున జర్మనుఫిరంగి దళములు కలవు. రుమేనియనులకు యుద్ధముంటే ఇష్టంలేదు. అందువల్ల వారిని జర్మనులు నిర్బంధించుచున్నారు. రష్యా సరిహద్దులలో విస్తృత పోరాటమేమియు గురువారంనాడు జరుగలేదు.

2 జర్మను జలాంతర్గాములు ముంచబడుట

బాల్టిక్కు సముద్రములో 2 జర్మను జలాంతర్గాములు రష్యనుల నౌకాదళము తాలూకు విమానములు ముంచబడెను. రష్యను బాంబువిమానాలను ఎదిరించి జర్మను పోరాట విమానములు పోరాడజాలక పోయెను. ఎవరెవరికి ఎన్నివిమానములు నష్టమైనవో సరిగా లెక్కలు నిర్ధారణగా తేలలేదు.

బర్లిను, జూను 26:—

జర్మనుప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—గురువారం ఉదయం బుఖారెస్టు నగరముపై రష్యను యుద్ధవిమానములు రెండుమారులు దాడివెడలెను. మొదటి విమానదాడి హెచ్చరిక అరగంటసేపు జరిగెను. మరొకగంటకు రెండవహెచ్చరిక జరిగెను. ఇది 2½ గంటసేపు జరిగెను. రష్యను విమానాలతో రుమేనియను విమానములు పోరాడెను.

10 లక్షల జర్మనుసేన పోరాడుచున్నది

లండను, జూన్ 26:—

జర్మను అధికారు లిట్లు ప్రకటించిరి:—ప్రస్తుత యుద్ధపరిస్థితిని సంగ్రహంగా యిట్లు చెప్పవచ్చును. (1) మొట్టమొదటి ప్రారంభసమరములో రష్యనుసేన ఓడింపబడినది. (2) యుద్ధరంగ మంతటనుగూడ రష్యను విమానదళముకంటె జర్మను విమానదళ మెక్కువ బలవత్తమైనదనే విషయము స్థిరపడినది. (3) రష్యా—ఫిన్లండు రంగములో యుద్ధము ప్రారంభమై జయప్రదంగానే సాగుచున్నది. జర్మనులనష్టము చాలాతక్కువ.

ఒక జర్మను అధికారి యిట్లు చెప్పెను:—జర్మను సైనికబలము ఆయుధబలము యావత్తు రష్యాపై ఇప్పుడు ప్రయోగింపబడినది. 10 లక్షల జర్మనుసేన యుద్ధరంగములో నిలిచి పోరాడుచున్నది. మరొక 10 లక్షలసేన నిల్వలో నున్నది. గత సంవత్సరము ఫ్రాన్సులో పోరాడినప్పుడు ఉపయోగింపబడిన విమానములకంటె ఎక్కువ విమానములు ప్రయోగింపబడినవి అత్యంత శీఘ్రకాలములో యీ రష్యను దండయాత్రను ముగించవలెనని జర్మనుల సంకల్పము.

ఇటలీసేన పంపబడును

రోము, జూన్ 26:—

ఇటాలియను అధికారులిట్లు ప్రకటించిరి:—రష్యనుసేనల నెదిరించి పోరాడుటకై ఒక మోటారుసైనిక డివిజను ఇటలీనుండి పంపబడును. నేడు ఇటాలియనుసేనలను మసులోనీ పరిశీలించెను.

బర్లిను, జూన్ 20:—

జర్మనుప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

రష్యనుసేన మొండిపట్టుదలతో ఎదిరించి జర్మనుసైన్యమును ఎదుర్కొడ్డుచున్నది.

మెట్టమీదజరుగుచున్న పోరాటమునందు రష్యను సేనలు పట్టుదలగానే పోరాడుచున్నవి. జర్మను శీఘ్రగాములగు సైనికులు అక్కడక్కడ ముందుకు చొచ్చుకొనిపోవుచున్నారు వెస్వెంట కాల్బలము కూడా పోవుచున్నది. జర్మనువిమానబలము రష్యను విమానబలముకంటె అధికమైనదని నిర్ధారణగా ఋజువు అయినది.

లోవ్ పట్టణము జర్మను వశ మగుట

లండను, జూన్ 26:—

పోలెండుకు ప్రాచీన ముఖ్యనగరముగా నుండిన లోవ్ అనబడు లెంబర్గుపట్టణమును జర్మనులు ఆక్రమించిరి. ఈ పట్టణము హంగరీ ముఖ్యపట్టణమగు బుడాపెస్టు నగరమందు వ్యాపించియున్నది. కాని యీ వార్త యింకను స్థిరపడలేదు.

గత రెండుదినములలోను రష్యాలోని లెనిన్‌గ్రాడు నగరములోని యంత్రాగారములమీద జర్మను విమానములచే అతితీవ్రమైన విమానదాడులు జరుపబడెనని జర్మను అధికారులు ప్రకటించుచున్నారు.

బుడాపెస్టు నగరముపై రష్యను విమానదాడి

హంగరీదేశపు ముఖ్యపట్టణమగు బుడాపెస్టు నగరముపై రష్యను విమానములు దాడి వెడలెను. 10 నిమిషములు విమానదాడి హెచ్చరిక జరిగెను. సుమారుగా హెచ్చు నష్టమే కలిగెను. హంగరీదేశముపై విమానదాడి జరుగుట కిదియే మొదటిపర్యాయము. హంగరీలో రెండు ప్రాంతములలో రష్యను బాంబులు వేయబడెను.

పూర్వము జెకోస్లోవేకియా పట్టణమగు కోసిస్ అను పట్టణము ఇప్పుడు హంగరీదేశములో చేరియున్నది. ఈ కోసిస్ మీద కూడా రష్యనువిమానదాడి జరిగెను.

లట్వియాలోని రీగానగరం జర్మనువశ మగుట

విచీ, జూన్ 26:—

రష్యాస్వాధీనమైయున్న లట్వియాదేశం యొక్క ముఖ్యపట్టణమైన రీగానగరమును గురువారం ఉదయము జర్మనులు వశపరచుకొనిరి. అని స్వీడెనులోని స్టాకుహోం నగరమునుండి వార్తవచ్చెను.

రష్యను విమానాశ్రయమును జర్మను లాక్రమించుట

లండను, జూను 26:—

రష్యను విమానాశ్రయము నొకదానిని జర్మనుసేనలు ఆక్రమించిరి. ఆవిమానాశ్రయములోని 28రష్యనువిమానములపై జర్మను ఫిరంగులు కాల్చబడెను. ఆ విమానములు ధ్వంసమైనవి. విమానాశ్రయములోని బారకీచుల శాలలు తగులు పెట్టబడెను. అచటి యుద్ధసామగ్రి జర్మనులచే వశపరచుకొబడెను.

ఫిన్లెండువద్ద ఆబో ద్వీపముపై రష్యను విమానదాడి

బర్లిను, జూను 26:—

జర్మను అధికారు లిట్లు ప్రకటించిరి:—ఫిన్లెండువద్ద నున్న ఆబో ద్వీపములోనిటు రూక్ కేవుపై రష్యను విమానదాడి గురువారంనాడు జరిగెను.

మిన్స్కు యుద్ధరంగంలో తీవ్రపోరాటం

మాస్కో, జూన్ 26:—

రష్యను ప్రభుత్వాధికారు లిట్లు ప్రకటించిరి:—

మిన్స్కురంగములో జర్మను సేనలతో రష్యనుసేనలు గురువారంనాడు ఘోరంగా పోరాడెను. అచట యింకను పోరాటం సాగుచున్నది. లూకు వైపున జర్మను ఫిరంగి మోటారుదళములతో రష్యను ఫిరంగి మోటారు దళములు పోరాడుచున్నవి. ఈ పోరాటములో రష్యనులకే అనుకూలముగా నున్నది

1939 సం॥లో యుద్ధము ప్రారంభము కాకపూర్వము రష్యాకు ఉండిన అసలు సరిహద్దులను జర్మను మోటారు సైనికదళములు దాటినవి. వైటు రష్యాయొక్క ముఖ్యపట్టణమగు మింస్కునగరమును జర్మను సేనలు సమీపింపదలంచుచున్నవి. రష్యా తీసికొనియుండిన పోలండుదేశభాగమును జర్మనుసేనలు దాటినవి- అని రష్యనుప్రభుత్వాధికారులు ప్రకటించిరి. దక్షిణమునవున్న బారనోవిక్ లోయనుండా జర్మనులు రష్యాలోకి రావలెనని యత్నించుచున్నారు.

ఉత్తరమున విల్నా ప్రాంతమునుండి మిన్స్కు మీదుగా రష్యా ముఖ్యనగర మగు మాస్కోలోనికి చొరబడవలెనని జర్మను సేనలు యత్నించుచున్నవి.

ఎమోలెంస్కు పట్టణము మీదుగా మాస్కోనగరానికి పోవలెనని యత్నించుచున్నవి.

దక్షిణమున రష్యాలో ఎక్కువ సారవంతమయిన యూక్రేనుపరగణాలోని ముఖ్యపట్టణమగు కీవు నగరమును పట్టుకోవలెనని జర్మనులు యత్నించుచున్నారు. అందువల్ల రష్యను ఆక్రమణలోని పోలండులో దక్షిణ ప్రాంతములో ఉన్న లక్‌నగరము వద్ద తీవ్రమైన పోరాటము జరుగుచున్నది.

లోక్‌నగరమునకు ఈశాన్యముగా 85 మైళ్ళ దూరములో లక్‌నగరము కలదు.

దక్షిణమున రుమేనియను సేనలు జర్మను సేనలు రుమేనియాలో చేరిన బెస్సరాబియా (రష్యనులచే ఆక్రమింపబడిన భాగము) లో ప్రూటునదిని దాటుటకు యత్నింపగా మంజను అను రష్యను సేనాని తన పటాలమును ధైర్యముగా నడిపించి జర్మనులను తిరిగి ప్రూటునది వెనుకకు తరిమివేసెను. జర్మనులు ఆ నదిమీద తాత్కాలికముగా నిర్మించిన 3 వంతెనలను రష్యను సేనాని నాశనంచేసెను. జర్మనుల తాలూకు 6 ఫిరంగులను కూడా నాశనం చేసెను. అందువల్ల అచట జర్మనులు రష్యనుల అధికారంలో ఉన్న ప్రాంతంలో ప్రవేశింప జాలరైరి.

రష్యనులే జర్మను అధికార ప్రాంతంలో ప్రవేశించిరి

ఒక ప్రాంతంలో రష్యను భటులు కొందరు బగ్‌నదిని దాటి జర్మను ఆక్రాంత పోలండులో ప్రవేశించిరి. 60 మంది జర్మనులను ఖైదీలుగా పట్టుకొనిరి. ఒక జర్మను మరఫిరంగిని 8 తుపాకులను కూడా పట్టుకొని వచ్చిరి. వెళ్లిన రష్యనుభటు లందరును క్షేమంగా తిరిగివచ్చిరి.

వైటురష్యాలో జర్మను ఆకాశయోధులు దిగుట

వైటు రష్యాలో జర్మను ఆకాశయోధులు రష్యను సైనికుల దుస్సులతో దిగిరి. ఒక్కొక్కజట్టులో నలుగురు లేదా ఆరుగురు చొప్పున అనేక ప్రదేశాలలో దిగిరి. వీరిని అచటి రష్యనులు వెంటనే పట్టుకొని సైనికాధికారులకు ఒప్పగించిరి.

ఒక్కొక్క జర్మను ఆకాశయోధునివద్ద ఒక్కొక్కరేడియో ప్రసార యంత్రము కలదు.

యూక్రేను పరగణాలోకూడా ఆకాశనౌకులతో జర్మను సైనికులను దింపుటకై జర్మను విమానదళ మొకటి వచ్చెను. ఆ విమానదళము రాగానే రష్యనులు ఆ జర్మను విమానములను నాశనము చేసిరి.

కూలే ప్రాంతంలో ఒకరష్యను సేనను జర్మనులు చుట్టుముట్టిరి. కాని ఆ రష్యను సేన జర్మను సేనలను ఛేదించుకొని ఆయుధ సామగ్రితో సహా బయటకు రాగల్గెను.

రష్యనుపక్షం చేరిన జర్మను సోజ్జరు

ఆల్ఫ్రిడు లిస్కావు అను జర్మనుసోజ్జరు రష్యనులపక్షముచేరి పోరాడెదనని రష్యను సేనలలోనికి వచ్చిచేరెను. హిట్లరుయొక్క ప్రభుత్వమును పడగొట్టవలసినదని జర్మను సోజ్జరులను ప్రబోధించుచు అతడు విజ్ఞాపన చేసెను.

బుఖారెస్టునుండి రుమేనియా ప్రభుత్వం లేచిపోవుట

బుఖారెస్టు నగరముమీద రష్యను విమానాలు తీవ్రముగా బాంబులనువేసెను. అందువల్ల అచటినుండి రుమేనియా ప్రభుత్వము మకాయును ఎత్తివేసెనని తెలియుచున్నది. దానికి సమీపంలోఉన్న కిరసనాయిలు గనులకు ప్రసిద్ధి చెందిన లోయెస్టీ మీదను నల్లసముద్ర తీరములోనున్న రుమేనియను రేవుపట్టణమైన కాన్‌స్టాంజామీదను రష్యను విమానాలు బాంబులనువేసెను లోయెస్టీలోని కిరసనాయిలు యంత్రాగారములు తగులబడెను.

ఉత్తర రష్యాలో నిత్యశ్వేతరాత్రి

మాస్కో, జూను 26:—

రష్యాలోని ఇజ్వెస్టియా అనపత్రిక యిట్లు వ్రాసెను:—

(6 వ పేజి చూడుడు)

12 ఇంచీల ఫిరంగీలు



బ్రిటను కోస్తాలలో అన్నివైల్వేకేంద్రములందు 12 ఇంచీల ఫిరంగీలు నెలకొల్పబడియున్నవి. ఫిరంగీల నుపయోగించువారు రాత్రింబవళ్లు ఫిరంగీలవద్దనే యుందురు.

ఫిన్లెండు - రష్యా యుద్ధము

అధ్యక్షులగు రైటీగారి ప్రకటన

తాను ఫిన్లెండుపక్షమని స్వీడెను తెలుపుట

ఈ రెండుదేశముల వైఖరిని బ్రిటిషుప్రభుత్వము గమనించుచున్నది

జర్మనీతో ఫిన్లెండు చేరినదని రష్యాఆరోపణ

ఫిన్లెండు ప్రకటన

ఫిన్లెండు రష్యాతో యుద్ధముచేయునని ఆదేశపు అధ్యక్షులగు రైటీగారు ప్రకటించిరి.

రష్యా ప్రకటన

ఫిన్లెండు జర్మనీచేతిలో కీలుబొమ్మవలె మెలగుచున్నదనియు ఫిన్లెండులో జర్మను సైనికు లుండుటవల్లనే ఆ దేశముపై దాడులు సలుపవచ్చెననియు, రష్యా ప్రభుత్వము రేడియోద్వారా ప్రకటించినది.

రష్యా-ఫిన్లెండు సరిహద్దువద్ద ఇంకను యుద్ధము ప్రారంభముకాలేదు.

అమెరికావైఖరి : రష్యాసంతృప్తి

రష్యాపట్ల అమెరికా సంయుక్తరాష్ట్రము లవలంబించదలచిన వైఖరి రష్యనాయకులకు సంతసము కలిగించెను. అతడు పత్రికావిలేఖరులకు తనసంతసము ప్రకటించెను.

అమెరికావై జపాను అనుమానము

అమెరికా సంయుక్తరాష్ట్రములు వ్లాడివోస్టాక్ అను రష్యనుపట్టణముద్వారా రష్యాకు సప్లయిలు పంపజూచుచున్నది. ఈ విధముగా అలాస్కా వ్లాడివోస్టాక్ మార్గమా దేశముయొక్క సంపూర్ణాధీనమునకు వచ్చునో అచ్చటినుండి ఉత్తరజపానుపై దండయాత్ర సలుపుట కవకాశముండునను భయమును జపానుపత్రికలు వెల్లడించినవి. హిట్లరు మాట గూడ నమ్మ వీలులేదని అవి హెచ్చరించుచున్నవి.

జపాను మంత్రివర్గంలో చీలికలు ?

రష్యా-జర్మనీ యుద్ధముపట్ల అవలంబించవలసిన వైఖరిని గురించి జపాను మంత్రివర్గములో అభిప్రాయభేదము లేర్పడినట్లును మట్సువోకాగారు రాజీనామా నిచ్చినట్లును వార్తలు బయలుదేరెను. రాజీనామామాట అబద్ధము.

ఫిన్లెండు అధ్యక్షుని ప్రబోధము

న్యూయార్కు, జూన్ 26:—

ఫిన్లెండు అధ్యక్షులగు రైటీగారు ఫిన్నిషు ప్రజలను ప్రబోధించుచు ఈరీతిగా ఉపన్యసించిరి:—

తూర్పునుండి రష్యా మనపైకి విజృంభించునను భయ మున్నంత కాలము మనకు శాశ్వతమగు శాంతి ఏర్పడుట అసంభవము. ఎప్పుడును మనకు భయము పుట్టించుచుండు రష్యా విజృంభణావకాశము తొలగించి మనదేశములో క్రింది తరములవారికైన శాంతి సౌఖ్యము సమకూర్చు నుద్దేశ్యముతో స్వరక్షణార్థము రష్యాతో యుద్ధమునకు గడంగ వలసివచ్చుచున్నది. ఫిన్నిషు సైన్యముయొక్క శక్తి సామర్థ్యములలోను మన సర్వసేనానియగు మానర్‌హైంగారిలోను మనకు సంపూర్ణమైన విశ్వాసముకలదు. నిన్నటి నుండియా రష్యనుసేనలు మన సరిహద్దులో అన్నిచోట్లను దాడివెడలినవి. మనదేశము యొక్కస్వాతంత్ర్యముకొరకును మాతండ్రుల యొక్క సిద్ధాంతములకొరకును, పోరుసలిపెదము. రష్యా అన్యాయముగా ఫిన్లండుపై ఇప్పుడు దాడులు ప్రారంభించినది. వెనుకటివలె ఇప్పుడు ఫిన్లండు నిస్సహాయముగా లేదు. బాల్టిక్ సముద్రమునుండి నల్లసముద్రమువరకుగల దేశములన్నియు మాతోకలసి రష్యాతో సమరము సలుపుచున్నవి. మనకు జర్మనీయొక్క సహాయము గలదు." ఈ ప్రకటన అసలైన యుద్ధప్రకటన గాదని కొందరు ప్రముఖులు తలచుచున్నారు.

స్వీడెనువైఖరి వివరణము

స్వీడెను విదేశాంగకార్యాలయోన్నతోద్యోగి స్వీడెనుప్రభుత్వముయొక్క వైఖరిని యిట్లు వివరించెను:—

"నార్వేనుండి ఒక జర్మనుసైనికడివిజను స్వీడెనుద్వారా ఫిన్లెండుకు పోనిచ్చుటకు స్వీడెను ప్రభుత్వము ఒప్పుకొన్నది. ఫిన్లెండు ప్రభుత్వము ఇట్టి కోరిక కోరినది. తనపై రష్యా విజృంభించునపుడు తనకు జర్మను సైనికసహాయ మవసరము గనుక స్వీడెను ఈ విధముగా తనకు సహాయము చేయవలెనని ఫిన్లెండు తెలియజేసెను. స్వీడెను పార్టీ మెంటరీ కమిటీ యొక్క రెండు సభలలోని పార్టీనాయకులును ఈ కోరిక కంగీకరించవలెనని సలహా యిచ్చుటజట్టి స్వీడెను ప్రభుత్వము అట్లు చేసినది.

స్వీడెనులో నౌకాశ్రయములు విమానాశ్రయములు ఏర్పరచుకొనుట కవకాశ మొసగవలెనని జర్మనీ కోరలేదు.

స్వీడెను, బ్రిటెను-జర్మనీ యుద్ధములో సాల్గొనదు

బ్రిటెనుకు జర్మనీకి జరుగుచున్న యుద్ధముతో స్వీడెనుకు ఎట్టి ప్రమేయ ముండదు. ఫిన్లెండుకు రష్యాకు యుద్ధము తటస్థించుచో స్వీడెను ఫిన్లెండుపక్షమున నుండును. ఫిన్లెండుపై రష్యా దాడివడలుటవల్ల స్వీడెను ద్వారా జర్మనుసేనలు ఫిన్లెండుకు పోనిచ్చుట కొప్పుకొంటిమి

అనిగాక సాధ్యమైనంతవరకు తాను యుద్ధములో దిగకూడదని స్వీడెనుకుగల సంకల్పము నెరవేరుటకు, జర్మనుసేనను స్వీడెను ద్వారాపోనిచ్చుట, ఒకసాధనము".

ఫిన్లండుకు స్వీడెను తన సైన్యముగాని, యుద్ధసామగ్రిగాని పంపి సహాయము చేయునా అని అడుగగా జర్మనిబోటి శక్తివంతి దేశముయొక్క సంపూర్ణ సహాయము ఫిన్లండుకు ఉండగా స్వీడెను ఇట్టి సహాయము చేయుట అవసరముగాదని ఇతడు చెప్పెను.

బ్రిటిషుప్రభుత్వ పరిశీలన

స్వీడెను ఫిన్లెండులు ప్రకటించిన వైఖరులను బ్రిటిషుప్రభుత్వము జాగ్రత్తగా పరిశీలించుచున్నది.

(6 వ పేజి చూడుడు)

పాల్మయిరాపై దాడి

(౩౩)

డమాస్కును సలాదీన్‌గోరీ పాడైనది

బాబిటాంపై జర్మను విమానదాడి

విచీ ఫ్రెంచివారు నాజీక్రౌర్యమును అనుసరించుట

జెరూసలం, జూన్ 27:—

డమాస్కునుండి హోమ్సువెళ్లే రస్తాకు కొద్దిగా పడమట, డమాస్కునకు 15 మైళ్ల దూరముననున్న పైడ్మయాపై మిత్రమండలి సేనలు దాడి జరుపుచున్నవి. హోమ్సు చాలా ముఖ్యమైన ఆయువుపట్టు. మిత్రమండలి సేనలు దానిని లక్ష్యంగా ఉంచుకొని నడుచుచున్నవి. కోస్తాప్రాంతమున ఫిరంగి యుద్ధం జరుగుచున్నది. మెట్టసేనల స్థానములలో గమనింపదగినమార్పు కలుగలేదు. మెర్జాయూంలో పొందిన విజయములను బలపరచుకొన్నారు. జుడేడీకి ఉత్తరమున మూడుమైళ్లలో ఎల్ అయిచియే ఆక్రమింపబడెను. అక్కడ శత్రువు లేకుండ తుడిచివేయుచున్నారు. మిత్రమండలి స్థితి ఇప్పుడు భద్రముగానున్నది. జుడేడీ ఉత్తరమున 15 మైళ్లదూరమున జెజ్జీని దగ్గర బదులు దాడి తిరుగగొట్టబడెను.

డీగాల్ సేనాని విరాళము

లండన్, జూన్ 27:—

డమాస్కుపై జర్మను విమానదాడివల్ల నష్టపడినవారికి సహాయంగా డీగాల్ సేనాని వేయిపౌనులను సిరియా అధికారులకు పంపినారని స్వతంత్ర ఫ్రెంచి ఏజెన్సీ తెలుపుచున్నది.

మెర్జాయూం గురించి విచీ ఆలస్య ప్రకటన

బ్రిటిషు, ఆస్ట్రేలియనుసేనలు మెర్జాయూంను తిరిగి పట్టుకొనినవని కెయిరోలో బ్రిటిషుసైన్య ప్రధానస్థానమువారు ప్రకటించిన 36 ఘంటలతర్వాత ఫ్రెంచిసేనలు మెర్జాయూం ఖాళీచేసినవని విచీలో ప్రకటించిరి.

పాల్మయిరాపై దాడి జరుగుచున్నది

లండన్, జూన్ 26:—

మెర్జాయూంను ఆక్రమించిన తర్వాత మిత్రమండలిసైనికులు ఇప్పుడు ఆపట్టణంపై భాగమునన్న కొండమెట్టలలోనున్నారు విచీసేనలు మెర్జాయూంకు ఈశాన్యమున 7-10 మైళ్ల దూరమునన్నట్లు తెలిసినది. మిత్రమండలిసేనలు ఇంకా సురక్షితమైన పాల్మయిరాపట్టణముపైదాడిజరుపుచున్నవి. వారు డమాస్కుసు బేరూటు రస్తామీద కూడా నడుచుచూ, 10,12 మైళ్లు సాగినారు.

ప్రత్యేక విలేఖరి వార్త

సిరియాలోని రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

మిత్రమండలి సేనల ఒత్తిడి ఎక్కువయినందున విచీ సేనలు ప్రతిఘటన కూలిపోవుచున్నది. కోస్తారంగమును ఆస్ట్రేలియను యుండరిగ్ స్జీ జట్లు కొత్తస్థావరములను పట్టుకొనిరి. బ్రిటిషు ఫిరంగులు డామాస్కులోని శత్రుస్థానములపై పనిచేయుచున్నవి. మధ్య మాటల్లాభాగమున, మెర్జాయూం, ఖియం కోట తిరిగి పట్టుకొనబడినవి. శత్రువు కొండలలోకి వెళ్లిపోయెను. హాస్బయా చుట్టుమెట్టలలో శత్రువు యుక్తిస్థావరములను ఏర్పాటు చేసుకొనుచున్నాడు. మెర్జాయూంలో అనేకటాంకులు పట్టుకొనబడినవి. కాని శత్రుసేనలో ఎక్కువభాగము తప్పించుకొనెను. ఇదిగాక ఒకఫిరంగి ద్వంద్వయుద్ధము జరుగుచున్నవి. విచీవారు ఇతిమ్నిగోళములు సరిగా పేలుటలేదు. నాజీపద్ధతి ప్రకారమో, లేక ఆఖరుచర్యగానో, విచీ విమానములు మెర్జాయూంపై చాలాయెత్తున నుండి బాంబులు వేసినవి. అనేకమంది లెబనీసు సివిలియనులు హతులైనారు. భవనములు కూలినవి, పెద్దమంటలు లేచినవి. అనేకమంది కొండలకు పారిపోయిరి. బ్రిటిషువారు ఆక్రమించిన సిరియా, లెబనను ప్రాంతములలో ప్రజలు మళ్లీ యథాప్రకారముగా వ్యాపార వ్యవహారములు నడుపుకొనుచున్నారు.

డమాస్కునులో సలాదీన్ గోరీ పాడగుట

జెరూసలెం, జూన్ 26:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి ఇట్లు తెలుపుచున్నాడు:—

నిన్న వేకువన 4 గంటలప్పుడు డమాస్కులో జనం దట్టంగా నివసించె ప్రాంతమైన బాబ్టూమాలో జర్మను విమానాలు బాంబులు వేసినప్పుడు 30-40 మంది జనం హతులైనారు. అనేకమంది గాయపడిరి. ఆ చుట్టుపక్క మిలిటరీ లక్ష్యములే కూలెనని బ్రిటిషు నాజీ ఒకడు తెలిపెను. ప్రపంచప్రఖ్యాతిగాంచిన ఒమయ్యాద్ మసీదుకు సమీపమున కూడ బాంబులు పడినవి. చరిత్రప్రసిద్ధమైన సలాదీన్ గోరీ పాడయినది. ఇది పట్టి రాక్షస చర్య అని సిరియా ప్రధాన ఖాలేద్ ఖే అలాజం చెప్పెను. మిత్రమండలి ఫిరంగి గోళములు ఒమయ్యాదు మసీదును నాశనంచేసినవని జర్మనురేడియో నిన్న తెలిపినది. ఇది పట్టిఅబద్ధము. ఇప్పుడు జర్మను బాంబులవల్ల ఆరబ్బులకు ఆగ్రహంకలిగింది మిత్రమండలివారు చాలా జాగ్రత్త తీసుకొన్నందున మాస్కసులో ఇద్దరు సివియనులు మాత్రం హతులైరి. ఏడుమంది మాత్రం గాయపడిరి. మసీదుదగ్గర ఎవరు గాయపడలేదు. జర్మను బాంబులవల్ల కలిగిన నష్టవివరములు తెలియవుకాని ఒమయ్యదుదగ్గర పెద్దమంట లేచినది. కాని త్వరలోనే ఆర్పివేయబడెను.

హిట్లరు 'వ్యవస్థకు' ప్రత్యామ్నాయ

—:o:—

బ్రిటిష్‌వారిఉదారాశయములు

హోరోల్డునికిల్సన్‌గారి బ్రాడ్‌కాస్టు

లండను, జూను 27:—

హిట్లరు యేర్పరుప దలచుచున్నదానికి తన వ్యవస్థకు ప్రత్యామ్నాయగా బ్రిటెను యెట్టి వ్యవస్థ నేర్పరుపదలచుచున్నదో ప్రచురణ శాఖమంత్రి పార్లమెంటరీ సెక్రటరీ హోరోల్డు నికల్‌సన్‌గారు రేడియోద్వారా చెప్పిరి. బ్రిటెను యేర్పరుపదలచు వ్యవస్థ అత్యంత ఉదారమైనదిగా నుండగలదు. యిదికలయా అనిపించునంత ఉదారముగాను, అభివృద్ధి దాయకముగాను ఆ వ్యవస్థయుండగలదు. మూడు సంవత్సరములలో ఈ వ్యవస్థ యేర్పడగలదు. పూర్వ నిరంకుశపద్ధతికి మరలుటయే హిట్లరు ఆశయము కాని స్వతంత్రప్రజల సహకారముపై నాధారపడు శాంతి సౌఖ్యములను ప్రపంచములో నేర్పరుచుటయే బ్రిటెను ఉద్దేశ్యము అని హోరోల్డునికిల్‌సన్ గారు చెప్పిరి.

కోట తిరిగి పట్టుకొనబడినవి. శత్రువు కొండలలోకి వెళ్లిపోయెను. హస్బయా చుట్టుమెట్టలలో శత్రువు యుక్తిస్థావరములను ఏర్పాటు చేసుకొనుచున్నాడు. మెర్జాయూంలో అనేకటాంకులు పట్టుకొనబడినవి. కాని శత్రుసేనలో ఎక్కువభాగము తప్పించుకొనెను. ఇదిగాక ఒకఫిరంగి ద్వంద్వయుద్ధము జరుగుచున్నవి. విచీవారు ఇతిమ్నిగోళములు సరిగా పేలుటలేదు. నాజీపద్ధతి ప్రకారమో, లేక ఆఖరుచర్యగానో, విచీ విమానములు మెర్జాయూంపై చాలాయెత్తున నుండి బాంబులు వేసినవి. అనేకమంది లెబనీసు సివిలియనులు హతులైనారు. భవనములు కూలినవి, పెద్దమంటలు లేచినవి. అనేకమంది కొండలకు పారిపోయిరి. బ్రిటిషువారు ఆక్రమించిన సిరియా, లెబనను ప్రాంతములలో ప్రజలు మళ్లీ యథాప్రకారముగా వ్యాపార వ్యవహారములు నడుపుకొనుచున్నారు.

డమాస్కునులో సలాదీన్ గోరీ పాడగుట

జెరూసలెం, జూన్ 26:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి ఇట్లు తెలుపుచున్నాడు:—

నిన్న వేకువన 4 గంటలప్పుడు డమాస్కులో జనం దట్టంగా నివసించె ప్రాంతమైన బాబ్టూమాలో జర్మను విమానాలు బాంబులు వేసినప్పుడు 30-40 మంది జనం హతులైనారు. అనేకమంది గాయపడిరి. ఆ చుట్టుపక్క మిలిటరీ లక్ష్యములే కూలెనని బ్రిటిషు నాజీ ఒకడు తెలిపెను. ప్రపంచప్రఖ్యాతిగాంచిన ఒమయ్యాద్ మసీదుకు సమీపమున కూడ బాంబులు పడినవి. చరిత్రప్రసిద్ధమైన సలాదీన్ గోరీ పాడయినది. ఇది పట్టి రాక్షస చర్య అని సిరియా ప్రధాన ఖాలేద్ ఖే అలాజం చెప్పెను. మిత్రమండలి ఫిరంగి గోళములు ఒమయ్యాదు మసీదును నాశనంచేసినవని జర్మనురేడియో నిన్న తెలిపినది. ఇది పట్టిఅబద్ధము. ఇప్పుడు జర్మను బాంబులవల్ల ఆరబ్బులకు ఆగ్రహంకలిగింది మిత్రమండలివారు చాలా జాగ్రత్త తీసుకొన్నందున మాస్కసులో ఇద్దరు సివియనులు మాత్రం హతులైరి. ఏడుమంది మాత్రం గాయపడిరి. మసీదుదగ్గర ఎవరు గాయపడలేదు. జర్మను బాంబులవల్ల కలిగిన నష్టవివరములు తెలియవుకాని ఒమయ్యదుదగ్గర పెద్దమంట లేచినది. కాని త్వరలోనే ఆర్పివేయబడెను.



బ్రిటిషు ప్రభుత్వ ప్రచారవిధానము

(99)

ప్రభువులసభలో విమర్శ

క్రాన్బోర్న్ ప్రభువు సమర్థించుట

లండను, జూన్ 25:—

బ్రిటిషుప్రభుత్వంవారి ప్రచారం, వార్తా బట్వాడాసమస్యలు లోపము లున్నవని ఇవాళ ప్రభువులసభలో విమర్శన జరిగింది.

నర్సు ప్రారంభించిన ఎలిజాంక్షప్రభువు వారు "ఒప్పుడు మనం ఎక్కువగా తెలుపుచుంటిమి. మరొకప్పుడు చాలాతక్కువగా చెప్పుచుంటిమి. ఇతరసమయములలో సమయం మించేవరకుగాని, శత్రువు చెప్పిన తర్వాతపరకు గాని వార్తలు అవియుంచబడుచున్నవి" అని చెప్పిరి.

ప్రఖ్యాతపత్రికా యజమానులు ఇద్దరు చర్చలో పాల్గొనిరి.

సర్వేసుశాఖవారు వార్తలపై అధికారం చదలుకొన నిష్టపడుట లేదు. అందువల్ల ప్రచారమంత్రిని యుద్ధమంత్రివర్గమున చేర్చవలెనని క్రాన్బోర్న్ ప్రభువు చెప్పెను.

రెండోఆయన రాధర్మూర్ప్రభువు బ్రిటిష్ ప్రచారం ముఖ్యంగా అమెరికాలో బాగుగా లేదని చెప్పెను. ఆశాజనకము కాకపోయినను వార్తలను తెలుపుటకు భయపడవద్దని ఆయన సూచించెను. నిజం చెప్పితే అమెరికనులు కూడ దానిని భరిస్తారు. సర్వీసుఅధికారులు ప్రచారప్రాముఖ్యమును గమనిస్తే, ప్రచారమంత్రివర్గబాధ్యతలు, కృషి సులభమవుతాయి అని ఆయన చెప్పెను.

డోమినియనుమంత్రి క్రాన్బోర్న్ ప్రభువు ప్రభుత్వ పక్షమును సమర్థించెను. ప్రచారము విదేశాంగ విధానము వలెనే, ఆయుధబలము వెనుక నుంటేనే పనికి వస్తుంది. ఒక సంవత్సరముముందు యూరపులోని దేశాలవారు యుద్ధానికి దిగుదు స్టేట్సువారు మనము యుద్ధములో ఓడిపోతి మని నమ్మియుండిరి. ఇప్పుడు మనము జయించగల మనిన్నీ ఓడిపోగలమనిన్నీ తీర్మానమునకు వచ్చుచున్నారు. బ్రిటిషు ప్రచార యంత్రము నిజముగా ఉపయోగపడుచున్నది. ఏమి చేయడం లేదనడం తప్పు. మనకు జయించేశక్తి ఉన్నదని యెడతెగక చెపుల చిట్టలుపడు నట్లు చెప్పబడుచున్నది. బ్రిటిషు వైఖరిలు ఇప్పుడు 39 దేశాలకు తెలుపుచున్నది. కాని ఆయంత్రమును ఉచ్చస్థితిలో నుంచవలెను. అమెరికాలో ఇంకా ఎక్కువ ప్రచారంచేసియుంటే మనపక్షానికి హాని కలిగేదని అనేకమంది అభిప్రాయం. జర్మనులవలెనే మనం అమెరికనులను నిర్బంధిస్తే, మనస్థితి ఇప్పుడు అధ్వాన్నంగా నుండేది. నిజంచెప్పడం మనపద్ధతి. నికరంగా చెప్పడానికి కొంతకాలం పట్టును. అది ఆభరణలాభకరంగా నుంటుంది. వార్తలను ఆలస్యంగా యివ్వడము తగ్గించవలెను. ఆ విషయం ఆలోచిస్తున్నాము-అని క్రాన్బోర్న్ ప్రభువుగారు చెప్పిరి.

బ్రిటిషు ప్రభుత్వమునకు ఋణము

అమెరికా ఆలోచన

వాషింగ్టను, జూన్ 25:—

బ్రిటిషు ప్రభుత్వానికి ఋణము ఇచ్చే సంగతి ఆలోచిస్తున్నామని ఫెడరలు ఋణ వ్యవహార్త జెస్సీజోన్సు నేడు తెలిపెను. ఈ దేశంలో బ్రిటిషువారికున్న పత్రములు, పెట్టుబడులు విక్రయించ నవసరం లేకుండా యుద్ధస్టేట్సులో కొను యుద్ధసామగ్రికి డబ్బు చెల్లించడానికి డాలరు ధనము ఉండడానికిగాను ఈ ఋణము ఇవ్వబడును. ఈ ఋణమొత్తం అనేకకోట్ల డాలర్లు.

అమెరికా అరువుకవులు బిల్లు

ఇండియాకు ఉపకరించును

సిమ్లా, జూన్ 26:—

అమెరికా సంయుక్తరాష్ట్రములు అరువు కవులునట్టి ప్రకారం ఇండియాకు అరువు కవులు పద్ధతిమీద యుద్ధసామగ్రి సప్లయి చేయుటకు వీలున్నది. ఇండియా తరపున మణ్ముఖంచెట్టిగారు అమెరికా సంయుక్త రాష్ట్రములకు పోయినపు, దీనిగురించి సంప్రదింపులు జరుపుచున్నారు.

అరువుకవులు చట్టము ప్రకారము ఇండియా పొందగల సప్లయిలకు సంబంధించిన వ్యవహారములను చూచుటకు ఇండియాలో పబ్లిసిటీడిపార్టుమెంటుకు సంబంధించిన ప్రత్యేకశాఖ ఒకటి స్థాపించబడును.

చీనా విమాన రాయబారవర్గం

సింగపూరువచ్చుట

సింగపూరు, జూన్ 26:—

చీనావారి విమాన రాయబారవర్గ మొకటి ఇటలీ నొర్మాండీలు సింగపూరు వచ్చెనని యిప్పుడు జపాను చెప్పబడినది.

జర్మని-రష్యా యుద్ధం

(5 వ పేజీ తరువాయి)

రష్యాలోని పశ్చిమోత్తర భాగమంతా అనగా ఉత్తరధ్రువ సమీప ప్రాంతములలో ఈ ఋతువునందు రాత్రియంతయును ఆకాశము దీప్తిగానే ఉండును. ఇది నిత్యశ్వేత రాత్రి. అది ఒకవిధమైన వింతదీప్తి. అందువల్ల రాత్రివేళలందు జర్మను విమానాలు వచ్చినను రష్యను విమానాలు వెంటనే సర్దుకొని జర్మను విమానములతో పోరాడితరిమి వేయుచున్నవి. ఒకసారిజరిగిన పోరాటంలో 12 జర్మను విమానాలలోను 8 విమానాలు పడగొట్టబడెను. మరొకసారి 9 జర్మను బాంబు విమానాలలో రెండు పడగొట్టబడెను.

క్రోన్‌స్టాట్ పట్టణం మీదకు వచ్చిన జర్మనువిమానాలు యీ విధంగానే తరిమివేయబడెను.

యూక్రేనుప్రాంతం ప్రశాంతం

రష్యా దక్షిణభాగంలోఉన్న సారవంతమైన యూక్రేను పరగణాలో కోతలు పంటల మహాసూర్లు ప్రశాంతంగానే జరుగుచున్నవి. ఈయేడు పంట సమృద్ధిగానే ఉన్నవి.

నెబాస్టిపూలు పట్టణంమీద ఇటీవల తీవ్ర విమానదాడులు జరిగెను. అయినప్పటికిని అచటి జనులు ప్రశాంతంగా తమపనులను తాము చూచుకొనుచున్నారు.

రష్యన్ దండయాత్ర

చతుర్ముఖముగానున్నది

లండను, జూను 26:—

మాటరు ప్రత్యేక విలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—

బాల్టికురాజ్యములనుండియు, పోలండు ఉత్తరప్రాంతమునుండియు రెండు ముఖములుగా జర్మనుసేనలునడచుచున్నవి. బాల్టికు రాజ్యాలలో నుండియు ఫిన్లండులో నుండియు వచ్చెడి జర్మనుసేనలు రష్యాలోని లెనిన్‌గ్రాడునగరమీదకు పోవుచున్నవి.

పోలండులోనుండి వచ్చెడి జర్మనుసేనలు మాస్కోనగరమీదకు దండెత్తుచున్నది.

ఇక దక్షిణమున 2 జర్మనుసేనలు యూక్రేను పరగణాలోని కీవునగరమీదకును, ఒడెస్సానగరమీదకును పోవలెనని యత్నించుచున్నవి.

ఉత్తర ప్రాంతములలో వున్న రష్యను రాజ్యమంతా మైదానంవంటి సాగుచేయబడే భూమి. కనుక జర్మనుమోటారు శకటశ్రేణి సులభంగా సాగిపోగలదు. లెనినుగ్రాడుమీదకు వారుపోవుటకు ముందుగా స్కోపునగరాన్ని ఆక్రమింపవచ్చును.

పోలండు ఉత్తరప్రాంతములనుండా వచ్చెడి జర్మనుసేనలు యీవరకే రష్యాలోని బ్రిటెటు ప్రదేశమీదుగా బొరనోవిచ్ లో యనుండా స్మోలెంస్కుమీదకును అచటనుండి మాస్కోమీదకును సాగిపోవుచున్నారు. ఈ మార్గమునసే పూర్వం నెపోలియను చక్రవర్తికూడా రష్యాపై దండెత్తియుండెను, వియాలిస్టోకు పట్టుకొనువరకు వారిబాగానే ఉంది. బగ్‌నదినిదాటిన తర్వాత 100 మైళ్లవరకు రష్యనులు దుర్గమస్థానముల నేర్పాటుచేసికొనుటకు వీలైనతావులేదు. కనుక యీ ప్రాంతాన్ని రష్యనులు విడిచిపెట్టవలెను.

జర్మనులు లోనేనగరం ఆక్రమించి కీవు నగరమీదకు పోతారు.

పూటునదిని జర్మనులు దాటలేకుండా ఉన్నారు. అందువల్ల యూక్రేను పరగణాలోనికి ప్రవేశింపజాలకున్నారు. ఇనుటకు ఉత్తరంగా కార్పేతియను పర్వతాలు ఉన్నవి. కనుక యీ ప్రాంతంలో జర్మనులు యుద్ధయాత్ర సాగింపరు. వారికనుటకు సాధ్యంకాదు. బెస్సరాబియా సారవంతమైన వ్యవసాయ భూములుకలది. నీస్టరునదిని జూలైనెలలోనే దాటుటకు వీలుండును. టిరాస్పోయివద్ద ఆవని కొక వంతెన కలదు.

జర్మనీరష్యాల బలాబలములు

న్యూయార్కు, జూన్ 27:—

జర్మనులకు ఎంత విమానబలమున్నదో అందులో మూడింట రెండువంతులుమాత్రమే రష్యాకు కలదు. జర్మనీకి యుద్ధరంగములో ప్రథమశ్రేణిలో ఉండగలవి 6,000 విమానాలు కలవు. ఇంకా అంతకంటె ఎక్కువగా నిల్వలో ఉన్నవి. రష్యాకు ప్రథమశ్రేణివిమానాలు 4 వేలు కలవు.

జర్మనీకి ఒక్కొక్క డివిజనుకు 15 వేల మంది సైనికుల చొ॥ 176 డివిజనుల సేన కలదు. రష్యాకు 165 డివిజనుల సేన కలదు. రష్యాకు తూర్పుభాగంలో ఆసియాఖండంలో ఉన్న సేన ఇందులో చేర్చలేదు.

జర్మనికంటె రష్యాకు ఫిరంగిమోటార్లు రెండింతలుగా కలవు. జర్మనీకి 12 టాంకు డివిజనులు కలవు. రష్యాకు 24 టాంకు డివిజన్లు కలవు. జర్మనీయొక్క నౌకాబలము ఉత్తరమున బాల్టిక్కు సముద్రంలో ఎక్కువగా కలదు. రష్యాయొక్క నౌకాబలము దక్షిణమున నల్లసముద్రములో ఎక్కువగా కలదు.

బుఖారెస్టునుండి రుమేనియా ప్రభుత్వము వెడలిపోవుట

లండను, జూన్ 26:—

బుఖారెస్టు నగరముపై రష్యను విమానము బాంబులను వేయుటవల్ల అనతేను డిరుమేనియా ప్రభుత్వ కార్యాలయమును సురక్షిత పట్టణమునకు మార్చబడెను. నేడు సోమవారం టర్కీ రేడియోలో చెప్పబడెను.

జర్మనులు ఫిన్లెండు స్వీడెనులను లోబరచుకొన్న విధము

రాయిటరువిలేఖరి యిట్లు తెలుపుచున్నాడు:—

"జర్మనుసేనలు రష్యాతో పోరునని మొట్టమొదట జర్మనీచేసిన ప్రకటనలోనే, ఫిన్లెండు సేనలుగూడ తనపక్షమున పోరునని ప్రకటించెను. కాని ఆప్పటికి ఫిన్లెండు జర్మనుపక్షమున పోరుట కంగీకరించలేదు. తాను తటస్థముగా నుండునని ఫిన్లెండు అప్పుడు చేసిన ప్రకటనలే యింకను ఋజువు. కాని జర్మనీ బలవంతముమీద ఫిన్లెండు జర్మనీ ప్రకటించినవిధముగా తుదకు చేయవలసి వచ్చినది. జర్మనీ మాట కాదనుటకు వీలులేదను పరిస్థితి ఏర్పడినది. రష్యాతో యుద్ధము చేసేటందుకు నీడిపోయి ఫిన్లెండు ప్రభుత్వము ఫిన్లెండులో సగభాగము రష్యకు కిచ్చివేసి యుండెను. ఆ సమయమునసే జర్మనీగూడ ఫిన్లెండు ప్రభుత్వముతో ఒక ఒడంబడిక కుదుర్చుకొనెను. ఫిన్లెండుద్వారా జర్మనుసేనలను నార్వేకు పోనిచ్చుటకు ఆ ఒడంబడికలో ఫిన్లెండు ప్రభుత్వ మొప్పుకొనెను.

ఆ ఒడంబడిక నుపయోగించి జర్మనీ ఇటీవల తనసేనలను ఫిన్లెండులో చేర్చియుండెను. జర్మను సేనలకు భయపడి ఫిన్లెండు జర్మనీమాట కడ్డుచెప్పక జర్మనీతో కలసి రష్యాతో యుద్ధముచేయుట కొప్పుకొన్నది.

జర్మను లెచ్చటనున్న అచ్చటవారిని తుదముట్టించుట తమఉద్దేశ్య మని బ్రిటెను ఫిన్లెండు విషయమై తెలిపినది. ఫిన్లెండులో జర్మనులసంఖ్య హెచ్చిన వారు రష్యాలోనికి జొరబడుదురను భయముతో రష్యా ఫిన్లెండుపై దాడులు జరుపుచున్నది. రష్యా చర్యలో విపరీతమైనదేమియు లేదు.

ఫిన్లెండులో జర్మనుసైనికులు పేలకొలదిగా చేర్చబడుచున్నారని రష్యా - జర్మనీ యుద్ధము ప్రారంభమగుటకు వారముక్రితం ముందు బ్రిటిషు విదేశాంగమంత్రియను ఈడెనుగారు బ్రిటెనులోని రష్యను రాయబారికి తెలియజేసిరి.

స్వీడెనుద్వారా నార్వేకు జర్మనుసేనలను పోనిచ్చుటకు స్వీడెను వెనుక ఒప్పుకొనెను. ఈఒడంబడిక నవకాశముగా గొని జర్మనీ స్వీడెనును తన సైనికులతో నింపివేసినది. అందువల్ల ఫిన్లెండువలె స్వీడెనుగూడ జర్మనీకి లొంగిపోయినది. జర్మనీ కోరిన రీతిగా, స్వీడెనుద్వారా ఫిన్లెండుకు ఇప్పుడు జర్మను సైన్యములను పోనిచ్చుట కొప్పుకొనక తప్పినదికాదు. స్వీడెను జర్మనీతో వెనుక ఒడంబడిక చేసికొని నప్పుడే బ్రిటిషు ప్రభుత్వము అసమ్మతి తెలియజేసెను.

ఫిన్లెండు స్వీడెనులు బుద్ధిపూర్వకముగా గాక, జర్మను యొక్క బలమునకు వెరచియే జర్మనీ వైపు చేరి రష్యాకు ప్రతికూలమగు చర్యలు కైకొనుచున్నవనుట మాత్రము నిశ్చయము.

ఫిన్లెండును వెనుక ఆక్రమించిన దెందుకు? - రష్యా ప్రకటన

రష్యను రేడియో గురువార ముదయ మిచ్చింది ప్రకటనచేసినది:—

"సుమారు ఒక సంవత్సరమునకు ముందు రష్యా ఫిన్లెండులో సగభాగము నాక్రమించుకొన్నది. ఆక్రమణ కాంక్షతోకాదు. సమయము చూచుకొని ఫిన్లెండుద్వారా జర్మనీరష్యాపై దండెత్తవచ్చునని ఊహించితిమి. ఫిన్లెండు సగభాగము నాక్రమించుకొనకుండినచో జర్మనులు రష్యాలో చాలాగొప్పపట్టణమగు లెనిన్‌గ్రాడును ప్రథమ కబళముగా ఆహరించియుందురు. రష్యా ఆక్రమణమునకు ముందున్న ఫిన్లెండు సరిహద్దుకు లెనిన్‌గ్రాడు చాలా సమీపము. వెనుక ఫిన్లెండుతో మేము యుద్ధము చేయుటకు కారణము జర్మనీనుండి మా దేశమును మేము రక్షించుకొనగల సమర్థతను సంపాదించుకొనుటకే. తన రక్షణకు అవసరమగు ఇతర దేశముల స్థలములను తాను జయించి తన అదుపులోనుంచుకొనుట అవసరమను విదేశాంగ విధానమును రష్యా అప్పుడు తిరిగి అనుసరింపవలసి వచ్చెను. ఫిన్లెండుతో ఇప్పుడు రష్యా యుద్ధము పెట్టుకొనవలసివచ్చెను అట్లు చేయుట ఫిన్లెండుపై పగచేసికాదు. ఫిన్లెండులోనున్న జర్మను సైనికుల నెదిరించు టకు - అప్పుడు ఇప్పుడు గూడ రష్యా పోరుసలుపవలసినది జర్మనీతోనేగాని ఫిన్లెండుతో ఎట్టి తగాదాయులేదు. అన్యదేశములను కబళించునాలురతతో జర్మనీ పనిచేయనిచో రష్యాగూ, స్వరక్షణకు తీవ్రమైన చర్యలు గైకొనవలసి వచ్చియేదికాదు. ఫిన్లెండులో పోరుసలుపవలసిన అవసరము ఏర్పడెడిదికాదు. కాబట్టి ఫిన్లెండు ఇక్కట్లకు నిజముగా జర్మనీయే కారణము.

జర్మను సైనికులు ఫిన్లెండులోలేనిచో ఫిన్లెండులో ఇప్పుడు మేము బాంబులు వేయవలసిన అగత్యముండదు. వారుండుటవల్ల బాంబులువేయుట అవసరమైనది. ఫిన్లెండు ఇప్పుడు జర్మనీచేతిలో కీలుబొమ్మవలె మెలగుచున్నది. ఫిన్లెండు ప్రభుత్వ ప్రకటనవల్ల అర్థమగుచున్న సంగతి యిదే."

ఫిన్లెండు సేనలున్నచోటు

మానర్హీంగారి నాయకత్వమున ఫిన్లెండు సేనలు బాల్టిక్ సముద్రమునకును, లడోగా సరస్సునకును మధ్యనున్నకరేలియను భూసంధి వద్ద విడిసియున్నవి. వైపుకోట రష్యను ఆక్రమిత ఫిన్లెండుభాగములో నున్నది. లెనిన్‌గ్రాడునుండి మర్మాన్స్కు వరకు పోవు రష్యను రైలుమార్గము కండలక్షా అను చోటు ఫిన్లెండు సరిహద్దుకు చాలా దగ్గరగా నున్నది. ఈ స్థలమును మొట్టమొదట ఆక్రమించుకొనుట జర్మను సంకల్పము.

స్వీడెనులో సైనిక సంరంభము

నిలువలోనున్న సైనికాధికారులను స్వీడెను ప్రభుత్వము సైన్యములో పనికి చేరవలసినదని ఉత్తరువు చేసినది.

అమెరికా వైఖరి-రష్యాసంతసము

వాషింగ్టను, జూను 27:—

జర్మనీ రష్యాపై దండెత్తినదని చెప్పుటతి గురువారంరాత్రి రష్యను రాయబారియగు జొమన్స్కీగారు అమెరికా సంయుక్త రాష్ట్రసహాయవిదేశాంగమంత్రియగుసమ్నర్ వెల్సుగారిని సందర్శించిరి.

వెల్సుగారు జొమన్స్కీగారి కిట్లు చెప్పిరి:-

"రష్యాపై జర్మనీ దండెత్తుటవలన ఏర్పడు సమస్యల నన్నిటిని అమెరికా సంయుక్తరాష్ట్రములు వెంటనే శ్రద్ధగావిచారించి రష్యా కనుకూలమగు నిర్ణయములకు వచ్చును." రష్యా-అమెరికా సంయుక్త రాష్ట్రముల భావిసంబంధమునుగురించి గూడ చర్చజరిగెననియు ఈవిషయమై వెల్సుగారు అసందిగ్ధమగు ప్రత్యుత్తర మిచ్చిరనియు జొమన్స్కీగారు సంతోషించిరి.

బ్రిటిషు పోలెండు లక్సెంబర్గు స్వీడెను ఫిన్లెండులు రాయబారులు గూడ సమ్నర్ వెల్సుగారిని సందర్శించిరి.

రష్యా అమెరికాను సహాయము కోరలేదు

తనకు సహాయము కావలెనని అమెరికా సంయుక్తరాష్ట్రములను రష్యా యింకను కోరలేదని సమ్నర్ వెల్సుగారు పత్రికా విలేఖరుల సమావేశములో చెప్పిరి.

జపాను మంత్రివర్గములో చీలిక కలుగలేదు

టోకియో, జూన్ 26:—

రష్యా-జపాను యుద్ధము పట్ల అనుసరించవలసిన విధానమును గురించి జపాను మంత్రివర్గములో అభిప్రాయభేదము లేర్పడినవనియు, తత్ఫలితముగా విదేశాంగమంత్రియగు మట్సువోకాగారు రాజీనామా యిత్తురనియు వార్తలు వెలువడెను. రాజీనామా మాట సత్యము కాదని అధికారపూర్వకముగా తెలియుచున్నది.

అమెరికాపై జపాను అనుమానము

జపాను పత్రికలు వ్లాడివోస్టాకు అను రష్యను పట్టణమును గురించి దీర్ఘమగు చర్చలు చేయుచున్నవి. అమెరికా సంయుక్తరాష్ట్రములు వ్లాడివోస్టాకు ద్వారా రష్యాకు సప్లయిలను పంపదలచెను. ఉత్తర అమెరికా అగ్రమునున్న అలాస్కానుండి అల్యూషియన్సుద్వారా వ్లాడివోస్టాకువరకు ఒక మార్గ మేర్పరచి ఆ మార్గము అమెరికా సంయుక్త రాష్ట్రములు తన చేతిలో నుంచుకొనినచో జపానుకు ముప్పు కలుగునేమో అని జపాను పత్రికలు శంకించుచున్నవి. ఆ మార్గము దగ్గరనుండి ఉత్తర జపానుపై దండెత్తుటకు వీలుండును.

హిట్లరుపట్టను జపానుపత్రికలు సంతసము వెల్లడించుటలేదు. హిట్లరు ఒడంబడికలను పాటించువాడుగాడు గనుక జపాను జాగ్రత్తగా మెలగవలెనని హెచ్చరించుచున్నవి.

ట్రాన్సు సైబీరియను రైల్వేమార్గము ఉపయోగింప వీలులేదు గనుక జపాను తాను రష్యాతో చేసికొన్న ఒడంబడికప్రకారం రష్యాకు ఎక్కువ సహాయము చేయజాలదని ఒక జపాను పత్రిక వ్రాసెను. రష్యా జపాను సముద్రమునకు బాపునకు వచ్చుటతో జపానుకు ఉపద్రవము కలుగునని మరొకపత్రిక వ్రాసెను.

ట్రాన్సు సైబీరియను రైల్వేమార్గము ఉపయోగింప వీలులేక చాలామంది జర్మనులు జపానులో నిలిచిపోయిరి. జపానునుండి జర్మనీకి పోరేదారిలేదు. ఇట్లు నిలిచిపోయిన వారిలో జర్మను ఆర్థిక నిపుణులుగూడ గలరు. అమెరికా సంయుక్త రాష్ట్రములలోని జర్మను రాయబారియొక్క సిబ్బందితో జపాను చేరుకొనుచున్నది.

పర్షియా లొజస్థ్యము

మాస్కో, జూన్ 26:—

రష్యా- జర్మనీయుద్ధములో తాను తటస్థముగా నుండునని పర్షియా తన రాయబారి ద్వారా తెలియజేసెను.

రష్యా పట్ల స్పెయినులో ప్రాతికూల్యము

మాడ్రిడ్, జూను 26:—

జర్మనీపక్షమున రష్యాతో పోరుటకు ఫాలంజిస్టు పార్టీవారు స్పెయినులో వాలంటీర్లను చేర్చుచున్నారు.

ముస్సోలినీ ఆర్భాటము

రోమ్, జూన్ 26:—

రష్యాతో యుద్ధము చేయుటకు పోవుచున్న సైనిక డివిజను నుద్బోధించుటకు గాను ముస్సోలినీ విమానముపై రోమునుండి సరువారము వెళ్లినాకు పోయెను. సైన్యము నెదుట ఇట్లుపన్యసించెను.-

"నాగరికతకు నాశకారియైన రష్యాతో యుద్ధముచేయుటకు మీరు పోవుచున్నారు. మీరు చేయబోవునది, చిరస్మరణీయమైన ఘనకార్యము,"

ముస్సోలినీతోపాటు ఇటాలియను సర్వసేనానియగు కావెల్రోగారు గూడ వెళ్లినాకు పోయిరి.

టర్కీ ప్రదేశముల కాశించుట లేదు-రష్యా ప్రకటన

మాస్కో, జూను 26:—

టర్కీకి సంబంధించిన డార్డనెల్సును రష్యా కోరినట్లు టర్కీపత్రికలు కొన్ని ప్రకటించినవార్తలు కేవలము నిరాధారములనియు, అబద్ధములనియు రష్యాప్రభుత్వ వార్తాసంఘము ప్రకటించినది.

బ్రిటెను రష్యాలు కుట్రచేయుట లేదు

లండను, జూను 26:—

మొన్న ఈడెనుగారిని రష్యనురాయబారియగు మెయిస్కీగారు చూచినపుడు టర్కీకి సంబంధించిన డార్డనెల్సులో కొన్నిస్థలములను రష్యా కిప్పించవలెనని కోరిరనియు ఈడెనుగారొప్పుకొనిరని యు కొన్ని వార్తలు బయలుదేరినవి. ఈవార్తలు గిట్టనివారు పుట్టించిన అబద్ధములని బ్రిటిషుప్రభుత్వాధికారులు వెల్లడించిరి.

ఈడెనుగారి ఉపన్యాసముపట్ల రష్యాలో శ్రద్ధ

మాస్కో, జూన్ 26:—

బ్రిటిషు విదేశాంగమంత్రియగు ఈడెనుగారి ఉపన్యాసమును గమనించుచున్నారేడియో రెండుమాట్లు ప్రకటించినది. రష్యాపై జర్మనుదండయాత్ర బ్రిటెను సామ్రాజ్యముపై జర్మను దండయాత్రకు ముఖ్యమగు మెట్టని ఈడెనుగారు చెప్పినమాటలకు రష్యను పత్రిక లెక్కువప్రాముఖ్య మిచ్చుచున్నవి. కమ్యూనిస్టు ప్రభుత్వ పద్ధతి తన కిష్టము కాకపోయినను లెను రష్యాతో సహకారము చేయ నిశ్చయించినందుకు రష్యను పత్రికలన్నియు సంతసము ప్రకటించెను. ప్రవ్దా పత్రిక యిట్లు వ్రాసినది:—

"రష్యను ఫిరంగుల యొక్కయు టాంకుల యొక్కయు ఉపయోగము యుద్ధరంగములో వెల్లడియైనది. బలవంతమగు జర్మనీతో చాలా ఘోరముగ యుద్ధము చేయవలసివచ్చును. కాని తుదకు విజయము నిశ్చయము.

జర్మనులు భయపడుచున్నారు

న్యూయార్కు, జూన్ 26:—

జర్మనీ ముఖ్యపట్టణమగు బర్లిను లో ప్రజలు రష్యాతో యుద్ధము తటస్థించినందుకు కలవరపడుచున్నారు. మిత్రదేశములపై గూడ హిట్లరు దాడిచేయలుటవల్ల అతని సంకల్ప మేమిటో కార్యక్రమ మేమి యో వారికెవ్వరికి బోధపడుటలేదు.

రష్యా జర్మనీలు ఎప్పటికి యుద్ధమునకు దిగవని 1939, 1940 లలో హిట్లరు చేసిన ఉపన్యాసములకును, రష్యాను తిట్టిపోయుచు మొన్నచేసిన ఉపన్యాసమునకును గల భేదమును బ్రిటిషు పత్రిక యగు న్యూస్ క్రానికల్ పత్రిక యెత్తి చూపుచున్నది.

బొంబాయి ధరలు

బొంబాయి, జూన్ 27:—

మధ్యాహ్నం 2-40 గం॥కు. దూదిధరలు. 258-8-0, 278-0-0 206-8-0 215-8-0 150-0-0 158-8-0 (మందం)

బెండి రు. 63-1-0 62-15-0 62-14-0 (మందం)

బంగారు రు. 42-1-9 42-2-3 42-2-6 (మందం)

గోధుమలు రు 4-7-0 (మందం)

అవిశెగింజలు రు 5-14-6 (మందం)

కేంద్ర శాసనసభ ఎన్నికలు

(55)

వాయిదా వేయుటకు మత కలహాలు కారణము

(స్వకీయ విలేఖరి)

సిమ్లా, జూను 26:—

కేంద్ర శాసనసభ ఎన్నికలు యీ సంవత్సరము వాయిదా వేయుటకు కారణము రాష్ట్రాలలో మతకలహాలే కారణా లని తెలుపబడుచున్నది. కాని కేంద్రశాసనసభల ఎన్నికలు వాయిదా వేసి యిపుడున్న సభలకాలముసే పొడిగించుచుండుటకు ప్రభుత్వమువారు యిష్టపడుచుండురనుట కెట్టి సందేహము లేదు. కాని రాష్ట్రాలన్నింటిలో ఒకేపరిస్థితులు లేవు. నాల్గురాష్ట్రాలలో మంత్రివర్గములు పని చేయుచున్నవి. బర్మా యీ సంవత్సరం మామూలుగ ఎన్నికలు జరుపుటకే నిశ్చయించినది. మంత్రివర్గాలున్న రాష్ట్రాలలోను లేని రాష్ట్రాలలోను ఒకేవిధాన మనుసరించుట మంచిదేకానప్పు కాని యిపుడు ఎన్నికలు జరిపితే ప్రచారంసభలవలన అరాజకాలు ఎక్కువవుతాయను కారణమున ప్రభుత్వమువారు ఎన్నికలు వాయిదా వేయవలచిరి. అందుకు తగినట్లు ఇండియాచట్టము సవరించెదరు.

కేంద్ర శాసనసభ

జీవితకాలం 1 సం. పొడిగింపబడును

సిమ్లా, జూను 25:—

కేంద్రశాసనసభ జీవితకాలం మరొకసంవత్సరం పొడిగింపబడునని ప్రస్తుత సూచనలు వెలువడుచున్నవి. గత సంవత్సరం అసెంబ్లీ జీవితకాలం 1941 సెప్టెంబరు 30 వ తేదీవరకు పొడిగింపబడెను. శిశిరఋతువు అసెంబ్లీ సమావేశం రజానుతరువాత పెట్టవలె నని ముస్లిం సభ్యులు కోరినందున ఆ సమావేశం ఢిల్లీలో అక్టోబరు 28 వ తేదీని జరుపుటకు బహుశా నిర్ణయింపబడును. (అ. ప్రె.)

సంస్థాన మిత్రుల సమావేశం

మూగింపు ముచ్చటలు

బొంబాయి, జూను 26:—

కమిటీవారి యెదుట నున్న అన్ని విషయముల సందర్భమునను ఏకగ్రీవ నిర్ణయమునకు వచ్చినమీదట సంస్థాన మంత్రుల సమావేశము నేటితో ముగిసెను. ఈ నిర్ణయములకలేంద్రుల మండలికి తదనంతరము వివిధ సంస్థానములకు పంపబడును. నేడు చర్చించిన వాటిలో యుద్ధము-సంస్థానములలో అంతర్భద్రత ప్రధాన విషయమై యున్నది. ఈసందర్భమున నిన్న సర్ అక్బర్ హైదరుగారు గావించిన ఉపన్యాసము ననుసరించి సిఫార్సులు చేయబడెను. తదుపరి ఆదాయపు పన్ను సంస్థానములకు సంబంధించిన సందర్భము విపులముగ చర్చింపబడెను.

సర్ వి. టి. కృష్ణమాచారిగారు సర్ అక్బర్ హైదరీ గారికి అభివందనముల తెలుపుటతో సభముగిసెను.

రాకపోకలు

మదరాసు, జూను 27:—

సర్ జార్జిబోసుగారు నేడు ఉదయం మండలంనుండి వచ్చిరి.

సర్ అల్లాడి కృష్ణస్వామిగారు నేడు దయం వచ్చిరి.

హిందీ తరగతులు

హిందీ ప్రచారసభా మందిరమునందు (త్యాగరాయనగరు) ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష తరగతులవారికి ఉచితముగ బోధించు యేర్పాటు జులయి 2 తేదీనుండి జరుగును. చేరదలచినవారు 1 వ తేదీలోగా ప్రిన్సిపాలు ప్రజసందనశర్మగారికి దరఖాస్తులు పెట్టుకోవలెను. ఒకేసారి 50 మంది చేర్చుకోబడుదురు. అని కార్యదర్శి వ్రాయుచున్నారు.

చరఖాబ్రాండ్ టాయిలెట్ సబ్బులు:-

మద్రాసులోని సౌత్ యిండియన్ సోప్ వర్క్సువారు పంపిన చరఖాబ్రాండు మూడు టాయిలెట్ సబ్బుబిళ్లల పెట్టెను కృతజ్ఞతతో స్వీకరించితిమి.

తంతి ప్రకటన

కరాచీ, జంగుషాహీల మధ్య తంతి తీగెలు విరిగిపోయినందున 5 గంటలసేపు తంతుల ప్రసారము జరుగలేదు. తంతివార్తలు ఆలస్యమగును.

నాగపూరు మాడల్ మిల్సు

నాగపూరు, జూన్ 26:—

మాడల్ టెక్సుటైలుమిల్లు లేపు తెరవబడును. దీనితో 7 వారాలనుండి జరిగిన సమ్మె అంతమొందును. ప్రభుత్వంవారొక విచారణ కమిటీని నియమించటానికి అంగీకరించినకారణమున సమ్మె మానటానికి కార్మికులు గతవారం నిశ్చయించిరి. (అ. ప్రె)

7 గురు ఆంధ్ర సత్యాగ్రహులఅరెస్టు

చెన్నపురిలో సత్యాగ్రహము

చెన్నపురి, జూన్ 27:—

నేడు పైనాబజారుగోడ్డు ఆంధ్రభాగీ నిలయం ఎదుట సాయంత్రం 4 గంటలనుండి వెంట వెంటనే యుద్ధవ్యతిరేకవాక్యముల బలికి సత్యాగ్రహ మొనరించిన ఈక్రిందివారు అరెస్టుగావింపబడి స్టీవర్‌బజారు పోలీసు స్టేషనులోనికి గొంపోబడిరి.

వీరు రేపు ఎగ్మూరుకోర్టులో విచారింపబడుదురు. తూ॥ గో॥జిల్లా వాస్తవ్యులు:—

శ్రీ పొక్కులూరి సత్యనారాయణమూర్తి (కాంజకోట - పెద్దాపురంతాలూకా)

శ్రీ నాగదేవర వెంకట్రావు (సోమేశ్వరం-రామచంద్రపురం తాలూకా) శ్రీ బండారు వెంకటరాజు (ఓలపల్లి, రాజోలుతాలూకా)

శ్రీ నడింపల్లి సీతారామరాజు (వస్నెచింతలపూడి-అమలాపురంతాలూకా) శ్రీ అయ్యలసోమయాజుల కామేశ్వరరావు (పోణంగిపల్లి రామచంద్రపురంతాలూకా) శ్రీ నామామార్కు (తాటిపర్తి పిఠాపురం తాలూకా) శ్రీ ఈయుణ్ణి వీరరాఘవాచార్యులుగారలు. (గొల్లప్రోలు - పిఠాపురం తాలూకా.)

16 గురికి శిక్షలు

మదరాసు, జూను 26:—

నేడుదయం 16 గురు కాంగ్రెసువారు యుద్ధప్రతికూలప్రచారంచేసి వేరు వేరు పోట్ల సత్యాగ్రహంచేసిరి.

ఎ. ఆర్. పి. రాజగోపాలనుగారికి 4 నెలలు, ఎస్. రాజంఅయ్యగారికి 3 నెలలు కఠినశిక్ష విధించబడెను. 11 మందికి 2 నెలలు, మరిమిగిలినకి 10 వారాలు కఠినశిక్ష విధించిరి.

శ్రీ మంతెన వేంకట్రాజుగారు

చెన్నపురి, జూన్ 27:—

ఆం. రా. కాం. సంఘాధ్యక్షులు అసమ్మతీమంతిన వెంకటరాజుగారు 22 వ తేదీ రాజమండ్రి మున్సిపల్ పార్టీ సంఘ సమావేశమునకు హాజరైరి. వారి సమక్షమునే కాంగ్రెసు మున్సిపల్ పార్టీవారు రాజీనామా నిచ్చుటకు నిర్

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబుల్)

లండను, జూన్ 25:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం బాగా జరిగెను. గిల్టు ఎడ్జ్‌లవల అధికముగా నుండి వ్యాపారం చురుకుగా నుండెను. పారిశ్రామిక వాటాలకు మంచి గిరాకియుండి ధరలు స్థిరముగా నుండెను. జపాను బాండ్లు హెచ్చెను. చైనా బాండ్లవల స్థిరముగా నుండెను. వాల్ స్ట్రీటు వ్యాపారము నిలకడతో నుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకసర్వీసు)

లండను బెండి బంగారు

లండను, జూన్ 26:—

	కడపటి ధర	నేటిధర
ఇండి పోజిటివ్	23-7/16	23-3/8
బాయిడా	23-7/16	23-3/8
కొన్సాలిడేటెడ్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మార్కెటు

లండను, జూన్ 26 —

	కడపటిధర	నేటిధర
యుద్ధపత్రములు 2½% పా	69½	69½
కాన్‌సోల్సు 2½% పా	80⅜	80⅞
కన్వర్షనులోను 3½% 1961	105/-	105⅛
యుద్ధపత్రములు 3½ 1952 పా	104⅛	104¼
లండింగులోను 4% 1960/90	113⅛	113½
విక్టరీబాండ్లు 4% పా	111¾	112/-
బాంకర్సుబ్యాంకు ఇం. ఎ. అండ్. సి.	8 5 8	8-5/8
ఇంపీరియల్ బ్యాంకు పా	5/-	5/-
హాంగ్‌కాంగ్ స్యాంగేబ్యాంకు	75½	75½
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	32/-	31½

లండను మార్కెటు

లండను, జూన్ 26:—

తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
టు	4.03½	4.03½
లండను - బ్యూనోసుకు	—	—
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	40.50	40.50
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, అమ్స్టర్‌డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	—	—
,, బతకాకు	17.30/17.40	17.30/17.40
,, బొంబాయి(కా)	1/5-15/16	1/5-15/16
,, బొంబాయి (వి)		

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 26:—

	కడపటిధర	నేటిధర
జూలయి	14.47	14.70
అక్టోబరు	14.67	14.89
డిసంబరు	14.76	14.99
జనవరి 1942	14.79	15.00
నున్నగా ము హోజరు	15.30	15 53

July (Highest) Mutilated.

,, (Lowest) 14.47 at 10.00 A. M.

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 26:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు	లండను మీద	4.03¼ 4.03½

నేతు సినగ

లండను, జూన్ 26:—

బోరమాండల్ తీరపు	కడపటిధర	నేటిధర
నేతు సినగ టన్ను 1-కి		
జూన్	17-5-0	జూన్ 17-5-0
	Quoted	Quoted
	17-5-0	జూలై 17-5-0
	Quoted	Quoted

లండన్ ధాన్యాదులు

లండను, జూన్ 26:—

	కడపటిధర	నేటిధర
గోధుమ, టోరియా		
కడపటి ట	18-15-0	జూన్-జూలై 18-15-0
	Quoted	Quoted
ఆనుదపుగింజలు బొంబాయి టన్ను		
పా	17-15-0	.....
	Quoted	
వత్తిగింజలు		
తూర్పునల్లనివి	8-2-6	.....
	Quoted	

అవిసెనూనె

లండను, జూన్ 26:—

	కడపటిధర	నేటిధర
పొట్టుతీసినది లండన్ మాండ్రెడ్ వైటు		
అవిసెనూనె	41½	41½

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జూన్ 25:—

ధరలు యీవారం నిలకడతో నుండెను. నారమరలు, దూది, గవర్నమెంటు సెక్యూరిటీలు గిరాకివల్ల నిన్నటి వలెనే పెరిగెను. జ్యూట్లు మార్పు లేకుండెను. స్పెక్యులేటివు వాటాలు పూర్తిగా నిలకడతో నుండెను.

బొంబాయి ప్రత్యేక ధరలు

బొంబాయి, జూన్ 26 —

బొంబాయి ప్రత్తిమార్కెటులో వచ్చిన పు వేళకు ధర లీ క్రింది విధముగా ఉన్నవి:-

బ్రోచ్	(జూలై-ఆగస్టు)	249-8-0
,,	(క్రొత్త ఏప్రిల్-మే 1942)	266-8-0
ఉమ్రా	జూలై	202-12-0
,,	(డిసంబరు-జనవరి)	211 4-0
బెంగాల్	జూలై	149-12-0
,,	(డిసంబరు-జనవరి)	157-12-0
[illegible]	(జూలై - ఆగస్టు 1942)	
,,	,, అత్యధికధర	272-8-0
,,	(జూలై - ఆగస్టు 1942)	
,,	,, అత్యల్పధర	265-8-0

దూదిధర ప్రారంభమున నిలుకడతోనుండి తరువాత పెరిగి ముగింపువేళకు నిలుకడ లేకుండెను.

కొలంబో రబ్బరు

కొలంబో, జూన్ 26

నేడు రబ్బరు వెల చాప 58¼

క్రేప్ 58½ సెంట్లు.

నిన్నటి ముగింపు ధరలు

చాప 57½, క్రేప్ 58½ సెంట్లు.

సింహళపు పంటలు

కొచ్చెర (జూలై 1-కి) రూ 27/75

కొచ్చెరనూనె తెల్లది (ఆగస్టు ఓ బి బస్తా 1-కి) రూ. 237 51 (జూలై)

(అ. ప్రె.)

మదరాసు మార్కెటు రిపోర్టు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, జూన్ 27:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట) రు. అ. పై

64/2 నిప్పాన్ చలవరకం	11-4-6
84/2 నిప్పాన్ చలవరకం	13-8-0
64/2 కనుగ చలవరకం	11-6-0
84/2 ఫుజి	13-8-0
84/2 నిప్పాన్ గ్రే	13-12-0
జపాను బూడిదవర్ణం ప్రత్తినూలు (10 పౌనులకట్ట) పెనోడా	17-8-0
ఫూజి	స్టాకులేదు
60 కాస్టల్	16-8-0
జపాను రెయాన్ నూలు (సింగిల్సు) (10 పౌనులకట్ట)	150 (ఏ)
ఫూజి	15-0-0
(150 నెం. 1) జోతి	14-12-0
300 (ఏ) ఫూజి	14-12-0
120 (ఏ) ఫూజి	14-12-0
జపాను రెయాన్ నూలు (డబుల్సు) (10 పౌనులకట్ట)	2/150 స్టార్
ఎలిఫెంటు	16 8-0
2/150 సోహో	16-4-0
2/120 సెమలి	18-0-0
2/120 సోహో	17-8-0
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	8-10-6
80 నెం (5 పౌనులు)	

(కోయంబత్తూరు మిల్లునూలు)

40 నెం (10 పౌ) రంగవిలాస్	11-10-0
40 నెం (10 పౌ) కామధేను	11-11-0
40 నెం (10 పౌ) కోయంబత్తూరు ఉడుమలపేట యితర రకాలు	11-12-0
60 నెం పయనీరు (5 పౌనులు)	8-10-0
జాతారి (5 పౌనులు)	8-9-0
60 నెం యితర మిల్లులు (5 పౌనులు)	7-12-0
,, ,,	8-0-0

ఇత్తడి రాగి రేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్ ఎ. సి. సి.	20 × 40
,, ,, (జారువ)	375-0-0
రాగిరేకులు	20 × 40 (జారువ) 400-0-0
,, ,,	405-0-0

చెన్నపురి ధరలు

మద్రాసు, జూన్ 27:—

మూరకము

బి. సి. రేటు తంతి	పె 17-7/8
బి. సి. రేటు దర్శనము	17-7/8
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16
బ్యాంకులు కొనుగోలు డిటా డిటా	18-3/8
బ్యాంకులు కొనుగోలు రేటు 3 నూనము వాయిదా	18¼ పెన్నీలు

స్టెర్లింగు డాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 1/8 లు 100 డాలరులకు

హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము తేక టి. టి. రు 85¼ లు 100 డాలరులకు

షాంఘై బ్యాంకులు-అమ్మకం దర్శనము తేక టి. టి. రు 20¼ లు 100 డాలరులకు

జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం తేక టి. టి, రు 81½ లు

ఎన్నులు (నామకము) 100

జావా బ్యాంకులు అమ్మకము దర్శనం తేక టి. టి. 55½ గిల్డర్సు 100 రూపాయలకు

లండన్ న్యూయార్కు 4.02½ నుండి 4.03½ డాలర్సు స్టర్లింగుకు

ఇండియా రిజర్వుబ్యాంకి డిస్కౌంటు రేటు 3%

బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు డిస్కౌంటు 2%

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

	రు.	అ.	పై
2½% ఋణము 1948-52	97-10-0		
3% ,, 1941	100-7-0		
3% ,, 1951-54	99-15-0		
3% శిక్షణఋణం 1946	101-12-0	101-14-0	
3% ,, 1963-65	95-1-0		
3½% జి. సి.	96-0-0	96-1-0	
3½% ఋణము 1947-50	102-14-0		
4% ,, 1943	103-15-9	104-0-0	
4% ,, 1960-70	109-2-0		
4½% ,, 1955-60	112-15-0		
5% ,, 1945-55	111-5-0		

మదరాసు ప్రభుత్వ ఋణము

3% ఋణము 1952	98-8-0
3% ,, 1948	98-8-0
3% ,, 1959	96-2-0

మైసూరు ప్రభుత్వము

3½% ఋణము 1956-61	104-1-0
3½% ,, 1951-56	107-12-0
4% ,, 1953-63	115-5-0
5% ,, 1955	125-9-0
3½% ,, 1941-51	101-0-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము 1956-61	104-7-0
5% ,, 1948-53	105-8-0
3½% ,, 1956	104 8-0

వేరుసెనగలు

చెన్నపురి, జూన్ 27:—

(851 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషిన్ పప్పు ఆఫీసురకం	26-8-0	27-0-0
స్థానిక రకం	25-0-0	25-8-0

గ్రామకొనుగోలు

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల

చెక్కురకం	52.8-0
ఎక్సుపెల్లర్	54 0-0

టెంకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌనులు గలది వెల

కొలంబో	64 8 0
అముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	
1 వ రకం	65-0-0
2 వ రకం	60-0-0
3 వ రకం	

చక్కెర ధరలు

చెన్నపురి, జూన్ 27:—

ప్యారీ	28 14 9
మూడియా	బస్తా 1-కి స్టాకులేదు
ఉయ్యూరు చక్కెర 9 మణుసులది	28 4 9
కాన్పూరు	
సామర్లకోట	28-4 9

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, జూన్ 27:—

సవరను 1-కి (బోరుధర)	28.9 6
సవరను 1-కి (విల్లరధర)	28.10 0
మింటుబార్ గోల్డు తులా 1-కి (రెడి)	41-15-6
,, ,, (వా)	42 2 6
గోల్డుమూసా తులము 1-కి	41-9 6
సీసపు వెండి తులము 100-కి (రెడి)	63-12-0
జండి ,, (వాయి)	62-14 0
వెండితులము 1-కి	0-10-6

శ్రీయుత ఖరిడేహాలు

వేంకటనరసింగరావుపంతులుగారు

విజయనగరము మాధ్వ యువజన సంఘాధ్యక్షులు.

మదరాసు మేయరు

జి. జానకిరామచెట్టిగారు

కన్వెంషనుసభలో

ఎన్నుకొనబడుట

మదరాసు, జూన్ 27:—

మదరాసు కార్పొరేషను సభ్యులలో బ్రాహ్మణేతర హిందూ సభ్యులందరిన్ను సాయంకాలం మేయరుగదిలో సమావేశమయి చనిపోయిన పి. వాసుదేవుగారి స్థానే జి. జానకిరాంచెట్టిగారిని ఏకగ్రీవంగ మేయరుగ ఎంచుకొనిరి. ఆచారప్రకారం బ్రాహ్మణేతరులనే ఎన్నుకోవలసియున్నది కావున, బ్రాహ్మణేతర సభ్యులు మాత్రం ముందుగ సమావేశమయి ఒకరిని ఎంచుకొన్న తరువాత, 30 వ తేదీన కౌన్సిలు సభలో సక్రమముగ మేయరు ఎన్నుకొనబడును. నేటి సభకు రావలసిన 30 మంది సభ్యులలో 19 గురు మాత్రము వచ్చిరి. డిప్యూటి మేయరు సి. సుబ్రహ్మణ్యచెట్టిగారు అధ్యక్షతవహించిరి. ప్రారంభమునందే టి. జి. లక్ష్మణస్వామి మదల్యారుగారు, యీ సభకు క్రొత్తగ ఎన్నుకొనబడిన సభ్యులకు ఆహ్వానం పంపుట చట్టవిరుద్ధమని ఆక్షేపణ సూచించిరి. ఈ సభ క్రమమైన కార్పొరేషను సభ కాదనియు, కన్వెంషనుసభ కావున వారి నాహ్వానింపరచ్చును. క్రొత్తవారెలాగు 30 వ తేదీ సభలో ఎన్నికనాడు ప్రమాణం గైకొందురనియు తెలిపిరి. టి. జి. ల. మదల్యారుగారు సంతృప్తిచెందక సభనుండి లేచిపోయిరి.

జి. జానకిరాంచెట్టిగారు మేయరుగ నుండదలెనని యీ సభవారు కోరుచున్నట్లుగ ఎందామోదరంనాయుడుగారు ప్రతిపాదించిరి. కె. శ్రీ రాములు నాయుడుగారు బలపరచిరి. ఏకగ్రీవంగ అంగీకరించబడెను.

సభకు టి. తాడులింగంమదల్యారు, మరి కొందరు బ్రాహ్మణేతరసభ్యులుకూడ రాలేదు. 30వ తేదీన మేయరుపదవికి పోటీ యుండుననే ఎంచబడుచున్నది.

పత్రికలకు కాగితాలు

ఎంతకావాలో పత్రికలకు

రిపోర్టు పంపాలి

సిమ్లా, జూన్ 26:—

పత్రికలకు కాగితాల కంట్రోలు ఉత్తరప్రత్యుత్తరాలు, ముద్రణాలయములన్నియు ప్రభుత్వమువారికి, జూను 30 తేదీ సరికి తమ కెంత కాగితం 1940 లో ఖర్చయిందో 3 వ ఫారములో పంపవలెను. తరువాత ప్రతినెల 16 తేదీలోగా 4 వ ఫారములో వ్రాసిపంపవలసియుండును అని ప్రభుత్వ ప్రకటన దెల్పుచున్నది.

ఈఫారాల నమోనా 1941 మే 13 తేదీ ఇండియా గజెటు అసాధారణ సంచికలో గలదు. దానిమాచి స్వంతఫారాలు వ్రాసుకొని వాటిని నింపి పంపవచ్చును. (అ. ప్రె)

అభినందనసభ

మదరాసు, జూన్ 27:—

శ్రీ యం. రాధాక్రిష్ణపిళ్లగారు పెద్దనాయునిపేట ఉపఎన్నికలో జయమొందినందుకు 28-6-41 శనివారం సాయంత్రం 6 గంటలకు పెద్దనాయునిపేట అన్నాపిళ్లవీధిలో శ్రీ పళనిఆండవర్ తిరుపుగళ్ భక్తజన సభివారు సదరుపిళ్లగారికి సమ్మానపత్ర మిచ్చెదరు. శ్రీ యం. నటేశఆచారిగారు అధ్యక్షత వహింతురు.

బొంబాయిపంటలు

బొంబాయి, జూన్ 26.—

నోరుమలు	(సెప్టెం)	రూ. 4 7 0
అవిసెగింజలు	(సెప్టెం)	5-13 6

వేరుసెనగలమార్కెటు మూయబడెను.

(అ. ప్రె.)

ఫోర్టుసెంటు జార్జిగెజిటు

(24-6-41)

నియమనములు

శ్రీ యం. అనంతనారాయణన్ ఐ. సి. యస్. గారు సెలవునుండి రాగానే తూర్పు గోదావరి తాత్కాలిక జిల్లాసెషన్సు జడ్జిగా నుండ నియమింపబడిరి.

శ్రీ కె. శ్రీనివాసన్ ఐ. సి. యస్. గారు రాజంపేట సబ్‌కలెక్టరు తూర్పు తంజావూరు తాత్కాలిక జిల్లాసెషన్సు జడ్జిగా మార్చబడిరి.

శ్రీ ఆర్. శివరామకృష్ణన్ ఐ. సి. ఎస్. గారు జిల్లాజడ్జి ఉత్తర మలబారునుండి కర్నూలు జిల్లాజడ్జిగా మార్చబడిరి.

శ్రీ పి. రాజగోపాలన్ ఐ. సి. యస్. గారు కర్నూలు జిల్లాజడ్జి గుంటూరుకు మార్చబడిరి.

శ్రీ యస్. యస్. నరసింహాచార్యా గారు గుంటూరు జిల్లాజడ్జి సేలము నకు హైకోర్టు జడ్జిగా నియమింపబడిన రాల్ బల్ యస్. చంద్రశేఖరయ్యగారి స్థానే మార్చబడిరి.

హోముడిపార్టుమెంటు

శ్రీమతి చిలకూరి లక్ష్మీనరసమ్మ, శ్రీ ఎం. ఎల్. నారాయణస్వామిగార్లు అనంతపూరులో గౌరవ డెంటిమేజిస్ట్రేటులుగా నియమింపబడిరి.

స్థానిక పరిపాలనాశాఖ

శ్రీయుతులు యస్. వెంకటేశ్వరశాస్త్రి, కే. సుబ్బయ్య, పి. కే. సరస్వతి వెంకటరత్నం, ఏ. వెంకట సుబ్రహ్మణ్యంగార్లు, పడివాడ పురపాలక సంఘసభ్యులుగా ఎన్నుకోబడిరి.

జుడిషియలు

ఆలీబాజా సాహేబుగారు కర్నూలు జిల్లా మునసబు నరసాపూరు సబ్‌కోర్టులో సబార్డినేటు జడ్జిగా నియమింపబడిరి.

శ్రీ బి. యస్. మోహనరావుగారు బెజవాడలో తాత్కాలిక జిల్లా మునసబు కనిగిరికోర్టుకు మార్చబడిరి.

శ్రీ డి. గోవిందరాజులు నాయుడుగారు జిల్లా మునసబు కోయంబత్తూరు కోర్టునుండి భీమవరం కోర్టుకు మార్చబడిరి.

పోలీసు

యం. జే. హోమ్సుగారు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు సెలవునుండి రాగానే కడప సబ్‌డివిజనుకు నియమింపబడిరి.

పల్లికూడుకున్న శాఖ

శ్రీ డి. విశ్వనాథన్ గారు తాత్కాలిక అసిస్టెంటు ఇంజనీరు, బెజవాడ సర్కిలు నుండి మదరాసు సర్కిలుకు నియమింపబడిరి.

ఉద్యోగుల మార్పు

మదరాసు, జూన్ 27:—

వి. టి. సుబ్బయ్య మదల్యారుగారు, బళ్లారిజిల్లా వ్యవసాయశాఖాధికారి 6 నెలల సెలవుపొందుటకు నియమింపబడిరి.

ఎ. విశ్వనాథంగారు, గిండి ఇంజనీరింగు కాలేజి ప్రాథమికపరీక్షయందు ఉత్తీర్ణులగుటకు పనివారి శిక్షణకొఱకు ఇండియా ప్రభుత్వోద్యోగిగ నియమింపబడిరి.

గవర్నరు యుద్ధనిధి

పై యుద్ధనిధికి యీరోజువరకు అందిన చందాల నికరమొత్తం రూ 11876834-1-6 నేటి వసూళ్లు రూ 13988-1-11.

తిరువళిక్కేణి నీటి సరుపాయం

మదరాసు తిరువళిక్కేణి నీటిగొట్టములు క్రొత్తగావేయించుటకు కార్పొరేషను ఆర్థిక సంఘంవారు రూ 24000 మంజూరుచేసిరి.

రైలుఉద్యోగులకు జాగా యిప్పించే అధికారం లేదా?

వి. ఆర్. సత్యనారాయణగారు, రాజంపేట సహకారటవను బ్యాంకు కార్యదర్శి, నుకికొన్ని సంస్థల కార్యదర్శి, బర్మాషెలు ఏజంటుగారు 19 వ తేదీ బొంబాయి మెయిలులో యర్రగుంట్లనుండి రాజంపేటకు ప్రయాణం చేయుచుండగ ఒక బండిలో స్లీపరుసూట్సువేసుకొని పండుకొని యితరులకు జాగా యివ్వక నిరోధించుచుండినియు, జాగా యిమ్మని కోరిన తనను మరికొందరిని గుర్రాపు లాడిరనియు రైల్వే ఉద్యోగులను పిలచి సహాయం చేయమనగా వారు చెప్పినను వినలేదనియు చీఫ్‌గార్డుసేవను మా ప్రయత్నించినా లాభంలేకపోయెననియు, తాను తీసలాడికై లనిలుపగా చీఫ్‌గార్డువచ్చి తనకు కడపెననియు చెప్పిరి. బండిలో 28 సరుండవలసినది 38 సరున్నారు. అధికంగాఉన్న వారికి స్థలంచూపకనే గార్డు బండిని పోనిచ్చెను. ఇది సబబేనా, తావుదూరంచేబాధ్యతగల ఉద్యోగులకు లేదా యని సత్యనారాయణగారు ప్రశ్నించుచు మాకు లేఖ వ్రాసిరి.

నెలకు రు 350/- లు సంపాదించుడు

అదృష్ట దేవత మిమ్ము పిలచుచున్నది

నెలకు రు 350/- లు సంపాదింపకలెనని మీకు కోరికయున్నచో మా శుద్ధమైన అమెరికన్ న్యూగోల్డు యేజన్సీ తీసికొనుడు. ఈ బంగారము గిటురాయి మీద అసలు బంగారువలె నుండును. అసలుబంగారువలె బిళ్లలుగాను తీగెలుగాను సాగకొట్టవచ్చును. రంగుమారదు. దీనితోచేసిన ఆభరణములు మాపద్దగలవు. ఏజన్సీకి ఆభరణముల క్యాటలాగునకు వ్రాయుడు. 4 రుపీలు అమెరికన్ న్యూగోల్డు, ఒకజత గాజులు, ఒకజత చెవుల పోగులు, ఒక బొంబాయి ఫ్యాషను ఉంగరము నమోనాగా పంపబడును. చురుకుదనము పలుకుబడిగల యేజంట్లకు అన్ని సౌకర్యము లొసంగబడును. వెంటనే యేజన్సీ మరతులకు వ్రాయుడు.

AMERICAN NEW GOLD COMPANY,
Post. Box. 61 (A. P. D.) LAHORE.

మీచర్మమును యవ్వనములో ఉంచుకొనుడు

పియర్సు సౌందర్య సాధనంలో ఉండే రహస్యం చాలా సులభం. అది చర్మాన్ని శుభ్రపరచి, మార్దవాన్ని, బలాన్ని, ఆరోగ్యాన్ని, యవ్వన సౌందర్యాన్ని ఇచ్చే స్వాభావిక సాధనం. పియర్సు స్వచ్ఛంగా కనబడునట్లుచేసే దీని దీర్ఘ పరిపక్వ పద్ధతి పియర్సుకు చర్మములోనికి జొచ్చుకొనిపోవు శక్తినికూడా ఇస్తుంది. పియర్సు నుంచి సమృద్ధిగావచ్చే నురుగు చర్మ సౌందర్యానికి భంగకరమైన దుమ్ము, మరి ఇతర మలినాల్నన్నిటినీకూడా తొలగిస్తుంది. పియర్సులో చర్మము పగలకుండా నునుపుగా ఉండేలాగు చేయుటానికి గ్లిసరిన్‌కూడా ఉంది. నిజంగా పియర్సులో రసాయన గుణం ఉంది. పియర్సు మీరు రుద్దుకున్నతరువాత దీని రసాయన గుణముపల్ల దుమ్ము, ధూళి పడకుండా చర్మరంధ్రాల్ని దగ్గరగాచేర్చి, చర్మానికి క్రొత్త జీవితాన్ని, అందాన్ని చేకూరుస్తుంది. పియర్సునే మీనిత్య సౌందర్యోపాసనగా చేసుకొనుడు.

Pears Soap

A. & F. PEARS LIMITED, ISLEWORTH, ENGLAND TG. 19-169-55 TL

ప్రతి తల్లియును ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటరు యొక్కశ్రేష్టమైన గుణమునుఎరుగుదురు అది బిడ్డలను కాపాడుచున్నది

WOODWARD'S GRIPE WATER
keeps baby well

W. WOODWARD LTD. LONDON. ENGLAND

మద్రాసులో భూకంపానుభవము

ఆంధ్రపత్రిక

1941 సం. జూను 27 తేది శుక్రవారము

మలబార్ తమ్మారిసబ్బు

చెన్నపురిలో భూకంపం

1899 సం॥ తరువాత తిరిగి యిప్పుడు సంభవించెను

ఇతరపట్టణాలలో కూడా భూమి కంపించెను

జట్టూరా, జూన్ 26:—

తీవ్రముగ భూకంపము సంభవించినట్లు గోమినియను ఆజ్వేటకీలోనియంత్రం తెలిపెను. ఇయ్యది జపానులో సంభవించి యుండునని ఎంచబడెను.

భూకంపం తీవ్రత

లండను, జూన్ 26:—

ప్రపంచములో పలుస్థలములందు గోచరించిన భూకంపంయొక్క వివరాలు తెలియక పోయినను 1920 సం॥నుండి యింతటి తీవ్రమైనట్టిన్నీ బలమైనట్టియు భూకంపము రికార్డు చేయబడలేదని వెస్టబ్రాంవిచ్ భూకంపశాస్త్రజ్ఞుడు జే. జే. పాగారు అనుచున్నారు. ఎంత పెద్దభూకంపంలో కూడా కంపనం ఒకగంటకంటే ఎక్కువకాలం ఉండదనియు నిన్నమాత్రం యీ కంపనము 4 గంటలసేపు యుండెనని అతడు దెలిపెను.

మదరాసుపౌరులకు ఆశ్చర్యకరమగు అనుభవం

మదరాసు, జూన్ 26:—

నిన్నసాయంత్రం సుమారు 5-30 గంటలకు కొద్దిగా భూకంపం రెండు క్షణముల పాటు రెండుమార్లు సంభవించి, మదరాసు పౌరులకు ఆశ్చర్యమును అనుభవంకలిగింది. కంపనం బలహీనముగా నుండినప్పటికి బాగా గోచరించెను. కార్యాలయములలో పనిజేయువారు హఠాత్తుగా కంపనము అనుభవించిరి. ఈ అనుభవం కలిగినవారికి ఒకే మారు బలం తగ్గిపోయినట్లు అయినది.

ఇంజ్లలో కూడా పలుపురకు యిదే అనుభవం కలిగెను. సామానులు, గోడలు కూడా కొద్దిగా కదిలెను.

1899 సంవత్సరం తరువాత మదరాసులో భూకంపం జరుగుటకిదియే మొదటి పర్యాయము.

రిలక్త్తాలో కంపించుట

కలకత్తా, జూను 26:—

కలకత్తాలో యీదినం సాయం 5-55గం (కలకత్తాగంట) అతిత్వరితముగ వరుసగ రెండు మారులు కొద్దిగా భూకంపం జరిగెను.

కటక్‌లో భూకంపం

కటక్, జూను 27:—

సాయం 5.30 గంటలకు ఒక క్షణంసేపు భూకంపం సంభవించెను.

సిల్హెటులో కంపించుట

సిల్హెటు, జూను 26:—

ఈవారాన సాయంత్రం 6 గం. సామాన్యమగు బలముతో భూమి కంపించుట యిక్కడగోచరించెను. ఈ కంపనం 4 నిమిషము లుండెను. ఈవార్త రహస్యమైనందున యీ సమయమున రక్షణను లాంటు ఆపివేయబడెను. నష్టమేమి జరిగినట్లు తెలుపబడలేదు. (అ. ప్రె)

బొంబాయిలో

బొంబాయి, జూను 27:—

ఇచటికి 1470 మైళ్ల దూరమున (నికోబారు దీవుల ప్రాంతాన) ప్రారంభమయిన భూకంపం నిన్నసాయంకాలం 5 27 గం. యిచట యంత్రంలో తెలియవచ్చెను. ఈరిలో ఒకరికి ముందుగ తెలిసి కొలబాకు పెలిఫోను చేయగా, అచట యంత్రం చూచునప్పటికి కదలికను రికార్డు చేయుచుండుట అనుపడెను.

సూళ్ళూరుపేటలో భూకంపము

సూళ్ళూరుపేట, జూన్ 26:—

ఈదినం సాయంత్రం ఘం 5-32 నిమిషములకు భూకంప చిహ్నముగా సుమారు 4 లేక 5 సెకండ్లకాలము భూమికదలెను. రెండు అంగళ్ళలో పేర్చబడిన వస్తువులు కదలి క్రిందపడెను. (స్వ. బి.)

అమెరికావృద్ధసెనేటరు మరణం

వాషింగ్టను, జూను 27:—

యునైటెడుస్టేట్సు సెనేటులో సభ్యులుగావచ్చిన నారందరికంటె వృద్ధుడైన సెనేటరు హ్యూగ్ 87 వ ఏట నిన్నటివారాదు మరణించెను. అతడు డెమాక్రాటు పక్షం వాడు. ఏప్రెలునెలలో సెనేటరు పెపర్ మరణించినతర్వాత ఆయనిబంధులు హ్యూగ్‌ను టెక్సాసు గవర్నరు సెనేటు సభ్యుడుగా నియమించెను.

ఫ్రాంకో-జర్మను సహకారమునకు అంతరాయము

ఆక్రమణఖర్చు చెల్లించు విషయమై వివాదం

10 వేలమంది ఖైదీలను విడుదలచేయుటకు జర్మనీ అంగీకరించెను

జూరిక్, జూన్ 26:—

ఫ్రాంసు జర్మనీ కివ్వవలసిన ఆక్రమణ ఖర్చులనుబంగారురూపమున నివ్వవలెనుగాని నోట్లరూపమున నివ్వరాదని జర్మనులు కోరుటవలన ఫ్రాంకో-జర్మను సహకారవిధానము ప్రార్థియనుటకు ఆటంకముకలిగినదని డెయిలీటెలిగ్రాఫు పీచీ విలేఖరి వ్రాయుచున్నాడు. ఆక్రమణ ఖర్చులను బంగారు రూపముగానే యివ్వవలెనని జర్మనులు కోరుటచేత, బంగారముపై ఆశలేదని జర్మను లెంతచెప్పినను, ఆలోహమును సంపాదించుటే జర్మనుల ప్రథమ కర్తవ్యముగానున్నట్లు స్పష్టమగుచున్నదని విలేఖరి వ్యాఖ్యానము గావించుచున్నాడు.

ఖైదీల విడుదల

నావికులుగానుండి పట్టుబడిన ఫ్రెంచివారిని 10 వేలమందిని విడుదల చేయుటకు జర్మనీ అంగీకరించినది. వీరిలో సగము ఫ్రెంచి వ్యాపారనౌకలలో నావికుల కొరతను తీర్చుట కిదివరకే ఫ్రాంసుకు పంపబడిరి. ఫ్రాంసుదేశములో కోతలుకోసి, ధాన్యము నూర్చుపనులకై కొన్ని వేలమంది విడుదల చేయబడుదురని ఊహింపబడుచున్నది. కాని ఫ్రాంసులో 16 లక్షలమంది ఖైదీలుకలరు. కొన్ని వేలమందిని విడుదల చేయుట సముద్రములో కాకి రెట్టవలెనుండును.

టర్కీ-నౌకావిఘాతము

వార్త అంకారాలో ధృవపరుపబడుట

బ్రిటిష్ జలాంతర్గాము లా ప్రాంతమున లేవు

అల్జాంగ్రీయా, జూన్ 26:—

'ఫా'అను టర్కిష్ స్టీమరు యీదేశపు జలాంతర్గామిచేతనో నుంచబడినను వార్త నేడిచ్చుటకాకాశాఖాధికారులచే ధృవపరుపబడెను. ఈఓడ నుంచబడిన ప్రాంతమున బ్రిటిష్ జలాంతర్గాములుగాని, మిత్రమండలి జలాంతర్గాములుగాని లేవని అధికారిత్యా తెలుపబడినది. ఓడలో మునిగిపోగా మిగిలిన వారు కరడాష్ వద్ద దించబడిరని తెలియుచున్నది. కాని యెంతమంది రక్షింపబడినో యింకను తెలియలేదు.

ఈ ఓడ నుంచబడినట్లు యింతకుముందు నేమనల్ బ్రాడ్‌కాస్టింగు కంపెనీ అంకారా విలేఖరిచే ప్రకటింపబడియుండెను. 201 మంది ప్రయాణికులలో 173 గురు మునిగిపోయిరని ఆవార్తలో నుండెను.

జలాంతర్గాములను నడుపువారు చాలమంది యుండిరి

అంకారా, జూన్ 26:—

ముంచబడిన టర్కిష్ స్టీమరులో జలాంతర్గాములను నడుపువారిలో చాలమంది యుండిరి. టర్కీకై బ్రిటెనులో నిర్మింపబడుచున్న జలాంతర్గామిని వశపరచుకొని టర్కీ తెచ్చుటకు వీరు బ్రిటెను వెళ్లుచుండిరి.

ఫ్రాంసు-టర్కీ మిత్రత్వము

మార్షల్ పెటెయిను సందేశము

పీచీ, జూన్ 26:—

ఫ్రాంసుకును టర్కీకిని అనాదినుండియు వచ్చుచున్న మిత్రభావమును మరలయిప్పుడు ప్రకటించుచు మార్షల్ పెటెయిను టర్కిష్ రిపబ్లిక్ అధ్యక్షునికి ఒక సందేశమంపియున్నాడు. ఇటీవల పీచీప్రభుత్వములో మంత్రిగా నియమింపబడిన ఎమ్. బిహాయస్ పెకిన్ గారు, ఈలేఖను రాత్రి అంకారా తీసికొని వచ్చిరి.

జర్మనీ శాంతిసూచనలు

వాన్‌పాపెను అందజేసినవి బ్రిటిషు రాయబారికి తెలియజేయబడెను

హిట్లరు నాశనమువరకు బ్రిటను యుద్ధంచేయును

అంకారా, జూన్ 26:—

బ్రిటను, యునైటెడుస్టేట్సుకు సంబంధించిన కొన్ని సూచనలను అంకారాలోని జర్మనురాయబారి వాన్‌పాపెను టర్కీనిజేశాంగమంత్రి సరజోగ్లూకు అందజేసెను. అతడు వానిని బ్రిటిషు రాయబారియైన సర్ నాచ్‌బుల్‌హుగెస్సనుకు అందజేసెను.

సోమవారంనాడు బ్రిటిషురాయబారి సరజోగ్లూను చూడవచ్చినప్పుడు ఆసూచనలు అందజేయబడెను. అనగా సోవియటు యూనియనుపై హిట్లరు దండయాత్ర చేసిన మరునాడు అందజేయబడెను.

సరజోగ్లూహుగెస్సను సంభాషణలు కొన్నినిమిషాలుమాత్రమే జరిగినదానిని బట్టి బ్రిటనుజవాబు ఎంత నిమ్మళ్ళగా నుండెనో తెలియగలదు.

మిత్రమండలిలో విభేదయత్నములు

లండన్, జూన్ 26—

రష్యాపై జర్మనుదండయాత్ర సందర్భమున మిత్రమండలివారిమధ్య విభేదములు కల్పించుయత్నము భగ్నమైనసంగతి ఇప్పుడే బయటపడిన దని రాయిటరు రాజ్యతంత్రవిలేఖరికి తెలిసినది.

జర్మనులు శాంతిసూచనలు చేసినదనిన్ని, అందుగురించి టర్కీలోని జర్మనురాయబారి వాన్‌పాపెను బ్రిటిషురాయబారితో ఇటీవల ప్రస్తావింపయత్నించెననిన్ని అంకారా నుండివచ్చిన స్పష్టమైనవార్త గృహపడలేదుగాని, ఆవార్తలో స్వతహాగా అసాధ్యమైనదేమీ లేదు.

బ్రిటను దృఢనిశ్చయము

రష్యాపై జర్మనులు దండెత్తినప్పుడు బ్రిటిషువారు సోవియటుతో కలిసిపోవడానికి భయపడి, శాంతిసంభాషణ ప్రారంభిస్తారని జర్మనులు నిస్సందేహంగా అనుకొన్నారు. కాని ఆవిషయమై జర్మనులు పెట్టుకొన్న ఆశలన్నీ కూలి ఈ దివా. రంరాత్రి బ్రిటిషు ప్రధాని గట్టిగా ఘాటుగా చెప్పినమాటల వల్ల భగ్నమైయుండవలెను.

"హిట్లరును, నాజీహంతకులయొక్క ప్రతిచిహ్నమును నాశనంచేయడానికి మేము నిశ్చయం చేసుకొనియున్నాము. దీనినుండి మమ్ములను ఏదికూడ మరల్పజాలదు. మరల్పము." అని చర్చిలుగారు చెప్పియున్నారు.

తక్కిన చేశముల నిశ్చయము

బ్రిటను, డొమినియనులు మాత్రమేగాక, యునైటెడుస్టేట్సు, హాలెండు, జెకోస్లోవాకియా, పోలెండు కూడా సోవియటుతో తమకు ఇంతకుముందున్న విభేదాలను మరచిపోయి, శాంతిసంగతి మాట్లాడకుండా, హిట్లరు, నాజీజంతువు పూర్తిగా నాశనమయ్యేటంతవరకు యుద్ధం సాగింపనిశ్చయించికొనియున్నవని తెలుసుకొని జర్మనులనుండెలు తటపటాయించినవి గలవు.

మిత్రవిభేద యత్నము

అంకారా, జూను 27:—

గత ఆదివారంనాడు నాజీలు కుట్ర నొకటిని జగుపయత్నించారు కాని అది విఫలమైపోయిందని ఇప్పుడు బయటపెట్టవచ్చును. బ్రిటను-జర్మనీ కలిసి రష్యామీద దూసుదామనే సూచన స్పష్టముగా తెలియునట్లు మధ్యవర్తిద్వారా వాన్‌పాపెను సర్ నాచ్‌బుల్‌హుగెస్సనుకు మాట పంపినాడు. దానిని ఏ మాత్రం ఆలోచించ నవసరంలేకుండానే అప్పుడే సర్ నాచ్‌బుల్ నిరాకరించి, చర్చిలుగారి ఉపన్యాసం చూడవలసినదని వాన్‌పాపెనకు చెప్పండనిమధ్యవర్తితో అన్నాడు. మరి కొన్ని నోట్లనున్న జర్మను మంత్రులు కూడ అదేయెత్తు పన్నినారు కాని ప్రతిచోట నిరాకరణమే వచ్చిందని తెలిసింది.

శత్రునౌకావిఘాతములు

డచ్ జలాంతర్గామి సాహసము

లండను, జూను 26:—

ఒక డచ్చి జలాంతర్గామి 7 వేల టన్నుల శత్రు సూనౌకావను, 5 వేల టన్నుల శత్రు సప్లయి నావను ముంచెను. అని నెదర్లెండ్సు నౌకా శాఖవారు ప్రకటించుచున్నారు.

బ్రిటెనుకు స్పెయిను నష్టపరిహార మొసంగును

(*)

ముందు యిట్టి ప్రదర్శనలు జరుగనివ్వరు

స్పానిష్ ప్రభుత్వ వాగ్దానము

హోరునివేదిక విచారింపబడుచుండుట

లండను, జూను 26:—

మాడ్రిడు నందలి బ్రిటిషురాయబారవర్గం యెడుట మంగళవారమునాడు జరిగిన ప్రదర్శనముల మూలకముగా బ్రిటిషువారికి జరిగిన నష్టమునకు సంపూర్ణముగా పరిహారమొసంగ స్పానిష్ ప్రభుత్వమువారు అంగీకరించిరి. అని నేటిరాత్రి లండనులో తెలియవచ్చెను.

ముందు యిట్టి ప్రదర్శనములు జరుగనివ్వము అనిసూచ స్పానిష్ ప్రభుత్వమువారు బ్రిటెనుకు వాగ్దానము గావించిరి. మాడ్రిడు నందలి బ్రిటిషురాయబారి సర్ సామ్యుల్ హోరుగారు స్పానిష్ ప్రభుత్వమువారికి తీవ్రమగు అసంతృప్తి దెలిసినందువలన స్పెయిను ప్రభుత్వమువా రిట్లుచేసిరి.

హోరునివేదిక విచారింపబడుచుండుట

లండను, జూన్ 26: —

మాడ్రిడులో బ్రిటిషురాయబారవర్గము యెడుట జరిగిన అల్లరులవిషయమై బ్రిటిషు రాయబారి స్పెయిను విదేశాంగమంత్రి సీనర్ నూనర్ గారితో మాట్లాడి, అసమ్మతి పత్రము నొకదానినిసూచ నూనర్ గారి కందిచ్చిరి. సీనర్ నూనరు బ్రిటిషు రాయబారికి కొన్ని వాగ్దానములుగూడ నొసంగెను. సర్ సామ్యుల్ హోరుగారు పంపిన నివేదికను పూర్తిగా విచారించుటకు వ్యవధిలేకపోవుట చేత వివరములు తెలుపుటకు వీలులేదని చెప్పబడుచున్నది.

జర్మనులు బంగారం చెల్లింపగోరుట

విచీ ఆర్థికదుస్థితి

ఆక్రమణఖర్చులు తగ్గలేదు

లండను, జూన్ 26:—

ఫ్రెంచి పరిహర్తనుండి:— జర్మనుసేనల ఆక్రమణ ఖర్చులను ఫ్రాన్సు బంగారం రూపమున, విదేశనాణెములరూపమున చెల్లించవలసిన దని జర్మనీ కోరినది. ఫ్రాన్సు జర్మనీ కలిసి సహకార మొనర్చుచుండవలెనని చాలా ఉత్సాహంతోనున్న విచీవారికికూడా యిది గొప్ప ఘాతగావచ్చింది. జర్మనులు చూపిన సౌకర్య స్వల్పత్వమువల్ల ఆడ్మిరలు డార్లనస్థితి చిక్కుగానున్నది.

ఫ్రెంచిపరిశ్రమలకు విస్తారంగా కాంట్రాక్టులియిచ్చి జర్మనులదగ్గరనున్న ఫ్రెంచి బాంకు నోట్లు అయిపోయినందున ఇప్పుడు వారు బంగారం, విదేశీనాణెములు అడుగుతున్నారని తెలిసింది.

మొత్తం ఆక్రమణఖర్చులు తగ్గించడానికి జర్మను అంగీకరించినా, అది సూత్రప్రాయంగానే ఉన్నది. ఇప్పటికిని దినానికి 40 కోట్ల ఫ్రాంకులుంగా నున్నది.

ఆల్సేసు లొరెయనునుండి జనమును తరిమివేయుటవల్ల కూడ విచీ, ఆందోళన పడుచున్నది. వారు లక్షమందికి పైగా ఏర్పాటు చేయవలసివస్తున్నది. అందులో 90 వేలమంది నిరుద్యోగులు.

ఉత్తర ఐర్లెండు జాగ్రత

ఫ్రాంక్లిను నేనాని విన్యాసములను నడిపించుట

బెల్ఫాస్టు, జూన్ 26:—

బ్రిటనుపై దండయాత్రకు తర్వాత అంతకు సమానమైన ఉపద్రవమును బ్రిటిషులంకనుద్గమునకు కలిగించుటకు శత్రువు అట్లాంటిపై దండయాత్ర జరుపవచ్చుననే సంగతిని ఉత్తర ఐర్లండు అధికారులుఅతిహుషారుగానున్నారు. ఉత్తర ఐర్లండులోని బ్రిటిషు సర్వసేనాని అయిన లెఫ్టినెంటు జెనరలు ఫ్రాంక్లిన్ ఫ్రాన్సులోను, బెల్జియంలోను ఈ యుద్ధం జోలికి నాలలో చాలా ప్రశస్తంగా పనిచేసి, జర్మను యుద్ధవిధానమును బాగా తెలిసినవాడు ఆయన నేడు సహజమైన విన్యాసములు సాగిస్తున్నాడు. ఇది మరికొన్నాళ్లు జరుగును. క్రమశిక్షణ, శరీరమానసిక దార్ఢ్యము కలిగింపవలెనని ఆయన అభిప్రాయము.

"శత్రువు తుపాకి పెదుర్కొనడానికి యిష్టపడడు. ఈ తురుపుపు మనము పూర్తిగా వినియోగించడానికి మనం సిద్ధంగా ఉండవలెనని" ఫ్రాంక్లిన్ నేనాని అంటున్నాడు

టొబ్రూకువద్ద శత్రుస్థానములు

బ్రిటిషువారు మరికొంత చొరబడుట

అబిసీనియాలో, భారతీయసేనల సేవ ప్రశంసించుట

శత్రుస్థానములపై విమానదాడులు

కైరో, జూను 26:—

టొబ్రూకు ప్రాకారముల బయటి దుర్గములలో శత్రు అధీనంలోనున్న స్థావరములలో విశాలమైన భాగములోనికి బ్రిటిషు సైనికులు మరికొంత దూరం చొరబడిరి. తద్వారా, ఈ భాగమున వారిస్థితిని వాగచాలా బలపరుచుకొనిరి. అని బ్రిటిషుసైన్య ప్రధానస్థానంవారు ప్రకటించిరి.

అబిసీనియాలో జుమ్మాప్రాంతమున శత్రుసైన్యమొనర్చుపనులు పూర్తి కావచ్చుచున్నవి.

సొమాలీకు దక్షిణముగ ఆఫ్రికన్ సైనికులు ఇటలీవారి పక్షమును మొత్తంగా వదలివచ్చుచున్నందున సైన్యబలములు క్షీణించిపోవుచున్నవి.

భారతీయసేనల ప్రశంస

లండన్, జూన్ 26:—

అబిసీనియాలో శత్రువును నిశ్శేషమొనర్చే కార్యభారము బ్రిటిషు ఇండియను సైనికులపై పడినది. వారు బాగా పనిచేయుచున్నారు. అని టైమ్సు పత్రిక సంపాదకీయంలో వ్రాసినది.

గోండారు, మరి యితర ప్రాంతములలో అక్కడక్కడ ఇటాలియనుసైనికులు కూడి ప్రతిఘటించుచున్నారు కాని, దేశభక్త సైనికసహాయంతో వారిపై భారతీయసైనికులు క్రమంగా ఒత్తిడి ఎక్కువచేస్తున్నారు. ఈయుద్ధంలో ముందు తీరంగా, విషమంగానుండిన ఘట్టములలో భారతీయులు సంపాదించిన గొప్పఖ్యాతిని ఇప్పుడును వారు నిలబెట్టుకొంటున్నారు. అంబాలాగీలో ఉచ్చస్థితికి వచ్చిన విజయమును గురించి చర్చిలుగారు తెలుపుచూ, భారతీయ సేనలను చర్చిలుగారు ప్రశంసించియుండిరి. వారి సాహసము, ఉత్సాహము, కష్టసహనముతోడి బ్రిటిషుసేనల మెప్పు పొందినదని ఆయన చెప్పియుండెను. ఆ గుణములు తర్వాత యుద్ధచర్యలలో కూడ సమానంగానే ప్రకటితమగుచున్నవి అని టైమ్సు పత్రిక వ్రాసినది.

బ్రిటిషు విమానదర్యలు

లండను, జూను 26:—

నిన్న మాల్టావద్ద మూడు ఇటాలియను సూచీ 200 రకం విమానములు సముద్రంలోనికి కూల్చబడినవి. ఒకసారి 79 రకం విమానం చాలా చెడిపోయినది అని మధ్యప్రాచ్య విమానశాఖవారి ప్రకటన తెలుపుచున్నది. పోరాటంలో బ్రిటిషు విమానములేవీ నష్టంకాలేదు.

సైరినేకాలో, బ్రిటిషు బాంబర్లు గుజబాలోనికి విమానావతరణ భూములపై దాడి జరిపి, అనేక శత్రువిమానములను నష్టపరచినవి 24-25 రాత్రి బెంఘాజీలోని శత్రువావలపై బాంబులు వేయబడినవి' అనేకమంటలు లేచినవి.

సిరియాలో ఆస్ట్రేలియను విమానములు మూడు శత్రుపోరాట విమానములను కూల్చినవి. ఇంకా అనేకములను పాడుచేసినవి.

నిన్న శత్రువిమానములు డమాస్కసుపై దాడి జరిపినవి. సివిలియను జననష్టము కొంత కలిగినది. హైఫా, ఏకర్‌పై చిన్న దాడులు జరిగెను. ఒక మిత్రమండలి విమానము ఈ చర్యలలో నష్టమైనది.

ఇటాలియను ఖైదీలచే పని చేయించుట

సైగోబీ, జూన్ 26:—

కొంతమంది ఇటాలియను యుద్ధఖైదీలు ఇప్పటికే కెనియాలో రస్తావేయు పని చేయుచున్నారు. ఈ పని ఇంకా విస్తారం చేసే ఆలోచనలు జరుగుచున్నవని శాసనసభలో ప్రశ్నలకు జవాబుగా తెలుపబడెను.

ఆల్జీరియా గవర్నరు జెనరలు

విచీ, జూన్ 26:—

ఆల్జీరియా గవర్నరు జెనరలు ఆడ్మిరల్ ఏర్లియలు బుధవారంనాడు కల్నల్ లగాండితో కలిసి విమానం మీద విచీకి బయలు దేరినాడు. ఆల్జిరియా సంబంధమైన కొన్ని సమస్యలను గురించి ప్రభుత్వంతో సంప్రదించడానికి వస్తున్నాడు.

జోలాల్పేట స్యాసింజరు నేనుదయం నుడియూత్రం స్టేషనువద్దనొక గేటులో జట్కాబండిని డీకొనెను. గుర్రం చచ్చిపోయి, బండి ముక్కముక్క అయ్యెను. కాని అందున్న యిరువురు తప్పించుకొనిరి.

అనవసరముగా

చైత్యముతో ఏల బాధపడెదరు?

చైత్యము చేసినప్పుడు మన అందరము ఒకేవిధముగా నుంగుము-తుమ్ములు వచ్చుట-కళ్లనెంట నీళ్లుగారుట గొంగుమంట గానుండుట-తల బరువు మొదలైనవి కలుగును. విషసంహారిణి యగు పెప్సు బిళ్లలను అనుదినమును సేవించుచో యీ సంకటములు పోగొట్టుకొనవచ్చును.

మీ నోటిలో కరిగిన పెప్సు గొప్ప ఔషధసారమును పుట్టించును, అది మీ ఉచ్ఛ్వాస, నిశ్వాసములతో కలసి ఊపిరితిత్తులలోకి పోవును. ఈవిధముగా పెప్సు చైత్యమును పోగొట్టు క్రిములనుసంహరించి సులభముగా ఊపిరి పీల్చుకొనునట్లు జేయును. రు. 1.

ఏజంట్లు:— మెసర్సు దాదా & కో., పి. టి. మదరాసు.

ఎల్లప్పుడు పెప్సు వాడండి.

PEPS

విషనివారక ఆఘ్రాణ గుళికలు.

పయోరియావలన మీ దంతముల పోగొట్టుకొను బెందులకు?

ఫర్హాన్సు వాటి నాపగలదు!

● పయోరియాకు శోకోరు లొసంగవద్దు! చిగుళ్లు ఆరోగ్యముగ నుంచుకొనిన దంతములు గట్టిగ నుండును. మెత్తని, రక్తపూరితములగు చిగుళ్లకు రెండుపనులు చేయగలిగిన ఫర్హాన్సుతో నిత్యము రుద్ది కాపాడుకొనుడు. దంతముల శుభ్రపరచి, చిగుళ్లను భద్రపరుచుకొనుడు. ఇతర అన్ని టూత్ పేస్టులకన్న ఫర్హాన్సులో డాక్టర్ ఆర్. జె. ఫర్హాన్ గారిచే తయారుచేయబడిన ప్రత్యేక దంతవ్యాధి నివారకపదార్థ ముండినందున చిగుళ్లను గట్టిపరచి పయోరియా రాకుండ చేయగల శక్తి గలిగియున్నది. సకాలములో ఉపయోగించిన అసలు పయోరియా రాకుండ నాపగలదు.

నేటినుండి ఫర్హాన్సు వాడుడు. 40 F 3

ఫర్హాన్సు వాడిన పయోరియా రాదు తిమ్మిరిపదార్థంగలదు

Forhan's FOR THE GUMS BRUSH YOUR TEETH WITH IT FORMULA OF R.J. Forhan D.D.S. NEW YORK

"BRUSH YOUR TEETH NOW WITH FORHAN'S" R.J. Forhan D.D.S

కేవలం ఒక్కనెలవరకు మాత్రమే ఈ ప్రత్యేక సౌకర్యం

నూరుకార్డుల సెట్టు రు 5-10-0 లు ఏకాంతంలో కూర్చుండి చూసుకో తగినవి.

అసలైన రహస్య ఫోటోల కార్డులు

మీరు యౌవన సౌందర్యాన్ని, వివాహిత జీవన స్వరూపాన్ని ప్రత్యక్షంగా చూడ దలచుకొన్నట్లయితే మాదగ్గరనుంచి ఫ్రెంచి, ఇంగ్లీషు రహస్య ఫోటో కార్డులను తెప్పించుకొనండి. ఈ ఫోటో కార్డులను చూడటంతోటే వహ్వా అని గంతులేస్తారు. ఎక్కువ వ్రాయపనిలేదు. కావలసినవుంటే ఫోటోకార్డుల పూరా సెట్టునే తెప్పించుకోండి. వెల. వందఫోటోకార్డుల పూరా సెట్టు రు5-10-0 లు నమూనాకు మాత్రం కావాలంటే 25 ఫోటోకార్డులు రు 2-8-0 లు. త్వరగా తెప్పించుకోవాలి. లేకపోతే మళ్లీ ఇటువంటి సమయం దొరకదు.

సూచన:— కేవలం పెండ్లిఅయినవారే వీటిని తెప్పించుకొనండి.

FRENCH PHOTO SUPPLY CO., (A P.) JULLUNDUR CITY.

నాగపూరులో సత్యాగ్రహకార్యక్రమం

కాంగ్రెసువాదులు చర్చించుట

నాగపూరు, జూన్ 26: —

నాగపూరు రాష్ట్రీ కాంగ్రెసువాదులు నిన్న సేవాగ్రాంలో తమ రాష్ట్రంయొక్క సత్యాగ్రహంగూర్చి చర్చించుటకు సమావేశమైరి. నాగపూరు రాష్ట్రీకాంగ్రెసు సంఘానికి చెందిన శ్రీ బజ్రంగు తికేదారుగారు మరికొందరు కాంగ్రెసువాదులతో కలసి మహాత్మాగాంధి గారిని దర్శించిరి.

నాల్గవమారు సత్యాగ్రహమొనర్చిన శ్రీ దామోదరు యన్డెగారికి 4 నెలల కఠినశిక్ష విధింపబడెను

సత్యాగ్రహి విడుదల

లాహోరు, జూను 26:—

జలందరుజిల్లా సత్యాగ్రహఖైదీయగు శ్రీ చెయిసింగుగారిని ఆతనితాత జబ్బుగానున్నకారణమున విడుదల చేయుటకు పంజాబు ప్రభుత్వం ఉత్తరువుజేసెను. ఈ ఖైదీదేశరక్షణ నిబంధనలక్రింద ఒక సంవత్సరము కఠినశిక్ష రూ 200 జరిమానా విధింపబడియుండెను.

గ్రంథ నిషేధము

రంగూను, జూను 26:—

మ్యోమామాంగ్ గారిచే రచియింపబడి రంగూనులో ముద్రింపబడి "వైసీస్" అనే గ్రంథము పత్రికా చట్టము క్రింద గవర్నరుచే నిషేధింపబడెను. (అ. ప్రె)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.